Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

3-11-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 272 పేజీలు: 10+4 వెల: 6.50

ప్రధాని చేసేది 'షో' మాత్రమే: రాహుల్ 5

భార్య, వదిన, కూతురును చంపి ఆత్మహత్య చేసుకున్నాడు 7



7

## భళా! భారత్ మహిళ

ఉమెన్స్ వరల్డ్‌కప్ విజేత టీమిండియా

ఫైనల్లో సౌతాఫ్రికాపై జయభేరి

52 పరుగుల తేడాతో ఘన విజయం

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ షెఫాలి వర్మ

తొలిసారి మహిళల కప్ సాధించిన ఇండియా



# ఫేక్ సర్వేలు నమ్మొద్దు

క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం వద్దు..

ప్రచార వేగం పెంచాలని లంచ్‌మీట్‌లో మంత్రులు, నేతలకు సిఎం రేవంత్ సూచన

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై సిఎం నయాప్లాన్

కెకె సర్వేపై ఇసికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్2:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నయా ప్లాన్ రూపొందించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో ఆదివారం సమావేశం అయ్యారు. జూబ్లీహిల్స్‌లోని క్యాంప్ కార్యాలయంలో లంచ్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ప్రత్యేక ప్రణాళికని అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో ఉప ఎన్నిక ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహంపై సీఎం చర్చించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షీ నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహా, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మలనాగేశ్వరరావు, అజారుద్దీన్, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. మంత్రులు, పార్టీ నేతలతో లంచ్ మీటింగ్‌లో పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో రేపటి నుంచి కొత్త కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని సీఎం సూచించారు. పోలింగ్ బూత్ లెవెల్‌లో ఓటరును నేరుగా కలిసే కార్యక్రమాన్ని రూపొందించాలని మంత్రులని ఆదేశించారు. పోలింగ్ బూత్ లెవెల్‌లో ఇన్‌ఫ్లుయెన్సర్స్‌తో నియోజకవర్గ ఇబ్బందులను వీడియోలుగా చేయించాలని నిర్దేశించారు. బూత్ స్థాయిలో కీలకమైన వ్యక్తుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ప్రచార వేగాన్నిమరింతగా పెంచాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మెజారిటీ పెంచేఅంశంపై మంత్రులు దృష్టి పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా వస్తున్న సర్వేలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఫేక్ సర్వేలను ప్రజలు నమ్మొద్దన్నారు. క్షేత్రస్థాయిలో >>2



## ఏది సత్యం! ఏదసత్యం?

పేదరికమా! ఆదాయమా?

లక్షల్లో ఇన్‌కమ్ ఒకవైపు

పొయ్యిలో పిల్లిలేవని స్థితి ఇంకోవైపు

ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన ఇంకా అధికమే..

రేషన్ కార్డులు ప్రామాణికం కాదా?

**హైదరాబాద్,నవంబరు 2,ప్రభాతవార్త:** ఇంటిపేరు కస్తూరి.. ఇల్లంతా గబ్బిలాల వాసన అన్నట్లుగా రేషన్ కార్డుల సంఖ్యను ప్రామాణికంగా తీసుకొంటే తెలంగాణలో పేదరికం తాండవిస్తోంది. తెలంగాణ తలసరి ఆదాయం దేశ తలసరి ఆదాయంతో పోల్చితే ఒక లక్షా డెబ్బై నాలుగువేల ఒకవందా డెబ్బై రెండు రూపాయలు 1.8రెట్లు అధికంగా ఉన్నా రాష్ట్రంలో రేషన్ బియ్యం పంపిణీ చేయకపోతే 5,87,779 కుటుంబాలలో మినహా రాష్ట్రంలో మినహా కోటి పన్నెండులక్షల ఇళ్ళలో పొయ్యిలో పిల్లిలేవనిస్థితి దాపురించిందట. తెలంగాణ 2024-25 ఆర్థికసంవత్సరం బడ్జెట్‌లో చూపిన ఆర్థిక పరిస్థితి ప్రకారం ప్రస్తుతం మన రాష్ట్ర ఆర్థిక పరిమాణం 200 బిలియన్ డాలర్ల పరిమాణం. తెలంగాణ రైజింగ్2050 ప్రణాళిక ముందుకు పోతున్న మన రాష్ట్రం రానున్న పదేళ్ళలో ఐదురెట్లు వృద్ధిచేసి వెయ్యి బిలియనన డాలర్ల వ్యవస్థగా రూపొందించే కార్యచరణ మన ప్రభుత్వం ఓవైపు నడుం కడుతూనే మరో వైపు అత్యంత పేదలకు ఇచ్చే రేషన్‌కార్డులజారీని నిరంతరంగా చేసింది. తెలంగాణలో తెలంగాణలో ఒక కోటి 25లక్షల వరకు ఇళ్ళుఉన్నప్పటికి ఒక కోటి 17లక్షల,15వేల,434 కుటుంబాలు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఐదులక్షల 61 వేల రేషన్ కార్డులు జారీచేయడంతో సెప్టెంబరు మాసంలో తెలంగాణలో కార్డుల సంఖ్య ఒకకోటి ఒకలక్ష 27వేల 655కు చేరింది. తెలంగాణ >>2



## కక్ష్యలోకి జి-శాట్ 7ఆర్

ఎల్‌విఎం 03-ఎం 5 రాకెట్ ప్రయోగం సక్సెస్

మెరుగైన ఇంటర్‌నెట్ సేవలు, కమ్యూనికేషన్ రంగానికి మరింత తోడ్పాటు

4,410 కిలోల బరువైన 'బాహుబలి' శాటిలైట్

**సూళ్లూరుపేట, నవంబర్ 2 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం శ్రీహరికోట నుంచి ఆదివారం ప్రయోగించిన ఎల్‌విఎం 03-ఎం5 రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్ అయింది. శ్రీహరి కోటలోని లాంచ్ ప్యాడ్ >>2

ఎస్ఎల్‌బిసి సొరంగంపై

## హెలిబర్న్ ఎలక్ట్రోమాగ్నెటిక్ సర్వే 7

నేడు ప్రారంభించనున్న సిఎం రేవంత్

టన్నెల్ ప్రాంతంలో నేల స్వభావాన్ని కచ్చితంగా గుర్తించే ప్రయత్నం



## నేటి నుంచి ప్రైవేటు కాలేజీల నిరవధిక బంద్

మద్దతు తెలిపిన విద్యార్థి సంఘాలు, పార్టీలు

**హైదరాబాద్, ప్రభాతవార్త, నవంబరు 2:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్‌తోపాటు ఇతర వృత్తి విద్య కాలేజీలు నేటి(సోమవారం) నుంచి నిరవధిక బంద్‌ను పాటించనున్నాయి. ఆయా కాలేజీల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం నుంచి రావల్సిన ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను ఇవ్వకపోవడంతో.. కాలేజీలను నడపడం కష్టంగా మారిందని.. అందుకే నేటి(సోమవారం) నుంచి నిరవధిక బంద్‌ను కొనసాగిస్తున్నట్టు కాలేజీ యాజమాన్యాలు ప్రకటించాయి. కాలేజీ యాజమాన్యాలు ప్రకటించిన నిరవధిక బంద్‌కి రాష్ట్రంలోని అన్ని, >>2

# సన్నబియ్యం ఆపగలరా?

కిలోకు కేంద్రం రూ. 42 ఇస్తుంటే, రాష్ట్రం భరిస్తున్నది 15 మాత్రమే

మజ్లిస్ ఓట్లకోసం కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

బిజెపి 50 మహా పాదయాత్రలు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్‌లో మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ హద్దులు దాటి మితిమీరి వ్యవహరిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. సన్న బియ్యం ఇవ్వడం మానేస్తామంటూ బెదిరింపులకు దిగడం రేవంత్‌రెడ్డి సిఎం హోదాలో మాట్లాడటం ఎంత వరకు సబబు? అని ప్రశ్నించారు. ఇది ఉప ఎన్నికలో ఓడిపోతామనే ఫ్రస్టేషనా? లేదంటే కాంగ్రెస్ మార్క్ రాజకీయమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నిధులతో ఏమైనా బియ్యం ఇస్తున్నారా? దేశమంతా అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకం, ప్రతి కేజీకి రూ.42 కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. సన్న బియ్యంపై రూ.42 ఖర్చు పెడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేవలం 15 రూపాయలు మాత్రమే ఇస్తుందని, దమ్ము, ధైర్యం ఉంటే సన్న బియ్యం పథకాన్ని రద్దు చేసి చూపించాలని సిఎం రేవంత్‌రెడ్డిని సవాల్ చేశారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడుతూ మోసం చేస్తున్నారన్నారు. మజ్లిస్ అభ్యర్థిని అద్దెకు తెచ్చుకుని నిలబెట్టినా అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చినా గెలుస్తామో లేదోనన్నఅనుమానం, భయంతో బెదిరింపులకు దిగుతుందన్నారు. ఎన్నికల ప్రకటన జరిగిన రోజే మజ్లిస్ పార్టీ ఒత్తిడి మేరకు మెహిదీపట్నంలో ఖబరస్థాన్ కోసం విలువైన ఆర్మీ స్థలాన్ని కేటాయించడం, ఎర్రగడ్డ కాలనీల మధ్య, బస్తీల మధ్య మరో స్థలాన్ని ఖబరస్థాన్‌కు ఇవ్వడం, ఇతర తాయిలాలతో ముస్లింలను బుజ్జగిస్తూ ఇతర వర్గాలను మాత్రం బెదిరిస్తుందన్నారు. వేల గజాల ఆర్మీ స్థలాన్ని, ప్రభుత్వ స్థలాన్ని ఖబరస్థాన్‌కు ఇస్తారు. మరోవైపు బంజారాహిల్స్‌లో పెద్దమ్మ గుడి కూలగొట్టి అమ్మవారి విగ్రహం మాయం చేస్తారన్నారు. ఆ గుడికి స్థలం ఇవ్వడానికి ముందుకు రాని ప్రభుత్వం.. ఖబరస్థాన్ కోసం మాత్రం ఎకరాల కొద్ది భూములు ధారాదత్తం చేస్తున్నారన్నారు. బిజెపిని విమర్శించడం ద్వారా అబద్ధాలు మాట్లాడటం ద్వారా మజ్లిస్ పార్టీ మెప్పు పొంది ఓట్లు రాబట్టుకోవాలని కుట్ర పన్నుతుందన్నారు. రేవంత్ వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని, ఇలా మాట్లాడటం ఎన్నికల నియమావళికి విరుద్ధం అన్నారు. 6 గ్యారెంటీలు, 420 సబ్ గ్యారెంటీల అమలులో అట్టర్ ఫ్లాప్ అయినా సిగ్గు పడకుండా, తిరిగి బరితెగించి ఓటర్లనే బెదిరిస్తున్నారని, మహిళలకు రూ.2 వేలు, స్కూటీలు, విద్యా భరోసా కార్డులు, 2 లక్షల ఉద్యోగాలు, పొదుపు సంఘాలకు రూ.5 లక్షలు, బిసి సంక్షేమానికి లక్ష కోట్లు ఇవ్వకుండా, అమల్లో ఉన్నపథకాలను రద్దు చేస్తామంటూ బెదిరిస్తున్నారంటే కాంగ్రెస్ నిజస్వరూపం ఏంటో అర్థం అవుతుందన్నారు. ఢిల్లీలో బడేమియా రాహుల్ >>2



రాజస్థాన్‌లోని ఫలోడి జిల్లాలో ప్రమాదానికి గురైన వాహనం

భక్తుల ప్రయాణంలో విషాదం

# 18 మంది మృతి

ట్రైలర్‌లోకి దూసుకుపోయిన వాహనం

రాజస్థాన్‌లోని ఫలోడి జిల్లాలో దుర్ఘటన

**జైపూర్, నవంబరు 2:** పార్కుచేసి ఉన్న ట్రైలర్‌లోపలికి ఒక ప్రయాణీకుల వాహనం దూసుకునిపోవడంతో 18 మంది ప్రయాణీకులు స్పాట్‌లోనే చనిపోయారు. రాజస్థాన్‌లోని ఫలోడి జిల్లాలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. జోధ్‌పూర్‌లోనిసురసాగర్‌ను దర్శించుకుని వస్తున్న భక్తులు ప్రయాణిస్తున్న వాహనం బికనీర్‌లోని కోలాయత్‌నుంచి బయలుదేరి వచ్చే మార్గంలోనే ఈప్రమాదంజరిగింది. రాజస్థాన్‌లో తరచూ రోడ్డుప్రమాదాలు భారీ ఎత్తున చోటుచేసుకుంటున్నాయి. గతనెలలోనే జైసల్మేర్‌లో 26మంది ప్రయాణీకులు బస్సు దగ్ధం కావడంతో సజీవదహనం అయ్యారు. ఎసిలో షార్ట్‌సర్క్యూట్‌కారణంగా ఈప్రమాదం జరిగింది. బస్సుకు ఎగ్జిట్‌గేటు లేకపోవడంతో ఈప్రమాదం పెనుముప్పుగా మారింది. గతనెలలోనే ఒక ప్రైవేటు స్లీపర్‌బస్సు ఉత్తరప్రదేశ్‌లోని ఫిలిబిత్‌నుంచి 50 మంది కార్మికులను తీసుకువస్తూ అగ్నిప్రమాదానికి లోనయింది. మనోహరాపూర్‌ప్రాంతంలో విద్యుత్ తీగకు తాకి ప్రమాదానికి లోనయింది. ఇద్దరు మృతిచెందగా పదిమంది తీవ్రగాయాలపాలయ్యారు. కాగా ఆదివారం జరిగినప్రమాదం అనుకోని హటాత్పరిణామంగా చెపుతున్నారు. వేగంగా వస్తున్న >>2

తెలంగాణ ఉద్యమకారుల సమన్వయ

## కమిటీ చైర్మన్‌గా కోదండరాం 2





షాద్‌నగర్‌లో ఆదివారం కానిస్టేబుల్‌తో వాగ్వాదం చేస్తున్న విద్యార్థినులు

## విద్యార్థినుల భారీ నిరసన

గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వేధింపులపై ఆందోళన 2

పోలీసులతో వాగ్వాదంలో విద్యార్థినులపై చేయిచేసుకున్న మహిళా కానిస్టేబుల్

ఆమెను జుట్టుపట్టి ఈడ్చుకెళ్లిన విద్యార్థినులు.. షాద్‌నగర్‌లో ఉద్రిక్తత

## నగరంలో భారీ వాన

లోతట్టు ప్రాంతాలు జలమయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్2:** భాగ్యనగరం (హైదరాబాద్)లో భారీ వర్షం మరోసారి కురిసింది. ఆదివారం సాయంత్రం వర్షం దంచికొట్టడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిశాయి. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించిపోవడంతో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. భాగ్యనగరంలోని పంజాగుట్ట, ఫిలింనగర్, జూబ్లీహిల్స్, కెపిహెచ్‌బి, గాజులరామారం, జగద్గిరిగుట్ట, అమీన్‌పూర్, కుత్బుల్లాపూర్, లింగంపల్లి, యూసఫ్‌గూడ, బోర బండ, ఖైరతాబాద్, >>2



ఆదివారం పిపిపిలో కెటిఆర్

## 500 రోజుల్లో మళ్లీ కెసిఆర్ సర్కారే

హైడ్రాది పెద్దలకో న్యాయం, పేదలకో న్యాయమా?

పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో అన్నీ నిర్మాణాలే: పిపిపిలో కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్2:** పెద్దలకో న్యాయం పేదలకో న్యాయం అనే నినాదంతో హైడ్రా ముందుకు వెళ్తోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. అర్ధరాత్రి అపరాత్రి లేకుండా పేదల ఇళ్లను అన్యాయంగా కూల్చివేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదివారం హైడ్రా తీసుకుంటున్న చర్యలపై తెలంగాణ భవన్‌లో ఆయన బాధితులతో కలిసి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో నిర్మాణాలు మాత్రమే కనిపిస్తాయని, హైదరాబాద్‌లో లక్ష డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించిన ఘనత బీఆర్ఎస్‌దేనని కేటీఆర్ పేర్కొన్నారు. సచివాలయం, టీహబ్, వీహబ్, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మించామని, హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి ఎస్ఆర్‌డీపీ ప్రోగ్రాంలో భాగంగా 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. మంత్రి పొంగులేటి ఏకంగా చెరువును పూడ్చి ఇల్లు కడితే ఎందుకు కూల్చలేదు. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న మంత్రి వివేక్ ఇల్లు కూల్చే ధైర్యం ఉందా? అని >>2



శ్రీనగర్‌లో ఆదివారం జరిగిన కాశ్మీర్ మారథాన్-2025లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా

## సంగారెడ్డి అంబేడ్కర్ స్టేడియం అభివృద్ధికి రూ.10 కోట్ల నిధులు మంజూరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్2:** సంగారెడ్డి అంబేడ్కర్ స్టేడియం అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ,10 కోట్ల మంజూరు చేసింది. ఈ మేరకు జీవో విడుదల చేసింది. క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిధులతో ఇండోర్ స్టేడియంలో సింథటిక్ కోర్సులు, బాస్కెట్‌బాల్, వాలీబాల్, బ్మాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ, హ్యాండ్‌బాల్ కోర్టులు ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేయనున్నారు. వాకింగ్ ట్రాక్, లైటింగ్, అథ్లెటిక్స్ కోర్టు సదుపాయాలు స్టేడియంలో ఏర్పాటు చేయనున్నారు. రూ.10 కోట్ల నిధులు మంజూరు చేయడంపై తెలంగాణ మౌలిక సదుపాయాల కల్పన చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సిఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## కక్ష్యలోకి జి-శాట్ 7ఆర్

>> నుంచి శనివారం 5 గంటల 26 నిమిషా లకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ 24 గంటల అనంతరం భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5 గంటల 26 నిమిషాలకు ఈ రాకెట్ నిప్పులు చిమ్ముకుంటూ నింగికెగసింది. ఇస్రో బాహుబలి రాకెట్‌గా పేరొందిన ఈ రాకెట్ ద్వారా 4,410 కేజీల బరువు గల భారీ ఉపగ్రహం జిశాట్ 7ఆర్ (సిఎంఎస్03)ను రోదశిలోకి ప్రవే శపెట్టారు. పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో తయా రైన ఈ ఉపగ్రహం భారత భూభాగంతో సహా విస్తృతమైన సముద్ర ప్రాంతాల్లో సమాచారాన్ని సేకరించి సేవలు అందిస్తుంది. మెరుగైన ఇంటర్నెట్ సేవలను, కమ్యూనికేషన్ రంగానికి ఉపయోగపడే విధంగా ఈ ఉపగ్రహం పనిచేస్తుంది. నావికాదళంతో పాటు సైన్యానికి సాంకేతికపరంగా డేటాను అందించేందుకు ఉపయోగపడుతుంది. 43.5 మీటర్ల ఎత్తుగల ఈ రాకెట్ కౌంట్‌డౌన్ పూర్తయిన వెంటనే నింగికెగసింది. రెండు స్ట్రాపాన్ బూస్టర్ల ద్వారా తొలి దశ పూర్తయ్యేందుకు 400 టన్నుల ఘన ఇంధనం అవసరమైంది. రెండో దశకు 110 టన్నుల ద్రవ ఇంధనం, మూడో దశకు 25 టన్నుల క్రయో ఇంధనంతో శాస్త్రవేత్తలు నిర్దేశించిన గమ్యస్థానాన్ని చేరుకుంది. గతంలో నాలుగు దశల్లో ఉన్న ఈ ప్రయోగాన్ని ప్రస్తుతం మూడు దశలకు పరిమితం చేశారు. గమ్యస్థానాన్ని చేరుకునేందుకు ఈ రాకెట్ 16 నిమిషాల 29 సెకన్ల సమయం పట్టింది. అనంతరం ఈ రాకెట్ ద్వారా ప్రయోగించిన భారీ ఉపగ్రహం సిఎంఎస్03ని 29 వేల 970 కిలోమీటర్ల దూరంలో జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది.

## సన్నబియ్యం ఆపగలరా?

>> గాంధీ, గల్లీలో చోటేమియా రేవంత్ రెడ్డి దొందూ దొందే అన్నారు. ఆర్మీ అంటే వీళ్లిద్దరికీ ఎప్పుడూ చులకన భావమే.. ఎప్పుడూ కించపరిచేలా మాట్లాడటం అలవాటే అన్నారు. 2020లో గల్వాన్ లోయలో భారత్, చైనా బలగాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్నప్పుడు, చైనా బలగాలు భారత ఆర్మీని చితక్కొట్టాయి అని అవమానకరంగా రాహుల్ గాంధీ నోటికొచ్చినట్లు మాట్లాడారు. ఇలాంటి చెత్త వ్యాఖ్యలను సుప్రీం కోర్టు దుయ్యబట్టింది. నిజమైన భారతీయుడు కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేయలేరు అని కూడా పేర్కొంది. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. ఆర్మీని కించపరచడంలో బిఆర్ఎస్ కూడా తక్కువేమీ తినలేదు. చైనా సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో ఘర్షణ జరిగినప్పుడు మునుగోడు ఎన్నికలు జరిగాయి. అప్పట్లో సిఎంగా ఉన్న కెసిఆర్ కూడా చెత్త వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం కెసిఆర్, రేవంత్ రెడ్డి ఏం చేశారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. గుంతలు పడిన ఆ రోడ్లలో రెండు కిలోమీటర్లు నడిచి ప్రజలను ఓటేయాలని సవాలు విసురుతున్నాను. ఇస్తాంబుల్, సింగపూర్ చేస్తానంటూ పదేపదే చెప్పిన మాజీ ముఖ్యమంత్రి ఇవాళ ఫాం హౌజ్‌కే పరిమితమయ్యారు. హైదరాబాద్ అంటే హైటెక్ సిటీ మాత్రమే కాదు, అనేక బస్తీలు ఉన్నాయి. వాటిని అభివృద్ధి చేయకుండా గొప్పలు చెప్పుకొంటే సరిపోదు. అనేక బస్తీల్లో వీధి లైట్లు కూడా వెలగట్లేదని, డ్రైనేజీ రోడ్లపై పారుతుందని, రోడ్లపై గుంతలు పడి నడవలేకపోతున్నారు. మీ హయాంలో కెసిఆర్ మంత్రిగా పనిచేశారు. హరీశ్ రావు మంత్రిగా పని చేసిన రోజులు ఉన్నాయి. మేం ఎవరితో కలిసి పనిచేయలేదు. ఎవరితో కలవబోం. నువ్వు కొట్టినట్టు చేస్తే.. నేను ఏడ్చినట్టు చేస్తా అన్నట్టుగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయి. మా ఎంపిలను విమర్శించడం ఎంతవరకు సమంజసం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఒక వర్గానికి సంబంధించి పెద్దలతో సమావేశం అవుతారు. వారికి భూములు ఇస్తారు. మంత్రి పదవి ఇస్తారు. అంటే వేరే వర్గానికి చెందిన వారి ఓట్లు అవసరం లేదా? మెట్రోపై రాష్ట్ర ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెబుతుందనారు. ఎల్ అండ్ టి దగ్గరి నుంచి టేకోవర్ చేసుకున్నారా? డిపిఆర్ పూర్తి చేశారా? ఇవన్నీ లేకుండా నాపై ఆరోపణలు చేస్తున్నారు. బట్ట కాల్చి మీద వేయడం సిఎం రేవంత్ రెడ్డికి తగదన్నారు. బిజెపి తరఫున 50 మహాపాదయాత్రలు చేయాలని నిర్ణయించుకున్నాం. బిఆర్ఎస్ ఎలా వైఫల్యం చెందిందో, కాంగ్రెస్ మోసాలను, మోడీ ప్రభుత్వం తెలంగాణకు ఏమిచ్చిందో, అనేక విషయాలు చెప్పేందుకు ఇంటింటికీ తిరిగి చెబుతామన్నారు.

## నగరంలో భారీ వాన

>> సికింద్రాబాద్, బేగంపేట, ముషిరాబాద్, లింగంపల్లి, గచ్చిబౌలి, కూకట్‌పల్లి, మూసాపేట, ఎర్రగడ్డ, అమీర్‌పేట తదితర ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో వాన కురిసింది. భారీ వర్షం నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. భారీ వాన పడుతున్న క్రమంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు సూచించారు. ఒక్కసారిగా కురిసిన వర్షంతో రహదారులన్నీ జలమయంగా మారాయి. మోకాల్లోతున నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఆదివారం కావడం వల్ల రోడ్లపై రద్దీ తక్కువగా ఉన్నప్పటికీ వాహనాలు నెమ్మదిగా కదిలాయి. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ నెలకొంది. మూడు కిలోమీటర్ల మేర వాహనాలు క్యూ కట్టాయి. వర్షాలకు నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలో రైల్వే బ్రిడ్జి కిందకి భారీగా వర్షపు నీరు చేరింది. అగ్నిమాపక సిబ్బంది నాలుగు మోటర్ల సాయంతో నీటిని తోడేశారు. ఆదివారం వర్షానికి మరోసారి వరద నీరు చేరింది. దీంతో పెద్దకాపర్తి నుంచి చిట్యాల వరకు వాహనాలు క్యూ కట్టాయి. ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక, విపత్తు స్పందన బృందం మోటర్ల సాయంతో నీటిని తోడేస్తున్నారు. పోలీసులు ఆగిన వాహనాలను పక్కకు తీశారు.

## నేటి నుంచి ప్రైవేటు కాలేజీల నిరవధిక బంద్

>> విద్యార్థి సంఘాలు మద్దతు తెలపగా.. కొన్ని రాజకీయ పార్టీలు కూడా తమ సంఘీబావం ప్రకటించాయి. రాష్ట్రంలో 2021-22లో పెండింగ్ బకాయిలు సుమారు రూ. 300 కోట్లవరకు ఉండగా.. 2022-23లో రూ. 2500 కోట్లు, రూ. 2023-24లో రూ. 2500 కోట్లు, 2024-25లో రూ. 2500 కోట్లతోపాటు ప్రస్తుత విద్యా సంవత్సరం 2025-26కి సంబంధించి రూ. 2500 కోట్లు కలిపితే రూ. 10,300కోట్ల బకాయిలు ఉన్నాయని తెలంగాణ ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య(ఎఫ్‌ఏటిహెచ్ఐ) ప్రకటించింది. బకాయిల కోసం గత మూడు నెలలుగా కాలేజీ యాజమాన్యాలు ప్రభుత్వంతో చర్చలు జరపుతున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటి వరకు కేవలం రూ. 300 కోట్లు మాత్రమే చెల్లించింది. మిగిలిన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ కాలేజీ యాజమాన్యాలు నేటి నుంచి నిరవధిక బంద్‌కి పిలుపునిచ్చాయి. నేటి నుంచి నిరవధిక బంద్‌ను కొనసాగిస్తూనే ఆందోళనా కార్యక్రమాలను చేపట్టాలని ఫాతి నిర్ణయించింది. ఈ నెల 6న కాలేజీల్లో పనిచేస్తున్న 1.50 లక్షల మంది కాలేజీ సిబ్బందితో హైదరాబాద్‌లో సమావేశం ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఈ నెల 10 లేదా 11న 10 లక్షల మంది విద్యార్థులతో హైదరాబాద్‌లో భారీ నిరసన సభను నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీల ఇండ్ల ముట్టడి కార్యక్రమం చేపట్టాలని కాలేజీ యాజమాన్యాలు నిర్ణయించాయి. కాలేజీల నిరధిక సమ్మె నేపథ్యంలో నేటి నుంచి జరగాల్సిన డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షలను తమ కాలేజీల్లో నిర్వహించడం లేదని ప్రకటించాయి. యూనివర్సిటీలు కూడా ప్రాక్టికల్ పరీక్షలను వాయిదా వేయాలని ఫాతి విజ్ఞప్తి చేసింది.

## 18 మంది మృతి

>> భక్తులవాహనం ఆగి ఉన్న ట్రైలర్‌లోనికి దూసుకునిపోవడంవల్లనే ఈఘోరం జరిగిందని స్థానిక పోలీసులు చెపుతున్నారు. మృతదేహాలను పంచనామాకోసం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదుచేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

## వారం - వర్జ్యం

03-11-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
త్రయోదశి రా. 2.03
ఉత్తరాభాద్ర మ. 3.01, స్వాతి కార్తె
వర్జ్యం : రా. 1.46-3.12
దు.మ. 12.14-1.00, 2) మ. 2.33-3.19
శుభసమయం : ఉ. 8.10-8.50, సా. 6.30-7.30
రాహుకాలం - ఉ. 7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగస్తులు, సహోద్యోగులతో మెలకువలతో మెలగడం చెప్పదగినది. పాతబాకీలు వసూలవుతాయి.

**వృషభం:** అన్ని విషయాలు నిబంధనలకు అనుగుణంగా జరగవని గుర్తించి వ్యవహరించండి. ఆర్థికప్రగతిని సాధిస్తారు.

**మిథునం:** వ్యవహారాలలో అవాంతరాలు ఎదురవుతాయి. బంధువుల కలయిక. సన్నిహితులకు మీవంతు సహాయాన్ని అందిస్తారు.

**కర్కాటకం:** ఆర్థిక పరమైన వాయిదాలు సక్రమంగా చెల్లించడానికి కష్టపడవలసి వస్తుంది. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**సింహం:** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కన్య :** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగులకు బదిలీలు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**తుల :** ఒక ఆహ్వానం ఆశ్చర్యం కలిగిస్తుంది. సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు. ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం తగదు.

**వృశ్చికం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ధనలాభం. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** మాటల చాతుర్యంతో ఎంతటి వారినైనా ఆకట్టుకుని పనులు పూర్తి చేస్తారు. వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** దీర్ఘకాలిక ఋణాలు తీరతాయి. ఇంటర్వ్యూలకు హాజరవుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి. వస్త్రలాభం కల్గుతుంది.

**కుంభం:** సమస్యలు పరిష్కారాన్ని కాలానికి వదిలివేస్తారు. మానసిక ప్రశాంతత లోపిస్తుంది. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది.

**మీనం:** నమ్మకం ఆత్మీయతల కన్నా ధనమే గొప్ప దని నిరూపించే విధంగా సంఘటనలు జరుగుతాయి. భూవివాదాలు తీరి లబ్ధి పొందు తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 500 రోజుల్లో మళ్లీ కెసిఆర్ సర్కారే

>> ప్రశ్నించారు. సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి ఇల్లు దుర్గం చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్‌లో ఉంది. ఆయన కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునేందుకు హైడ్రా సమయం ఇచ్చిందని చెప్పారు. పేదలు ఇళ్లను కూల్చివేసిన అధికారులు పెద్దవాళ్ల ప్రముఖుల భవంతులు, ఫామ్‌హౌస్‌లు నిర్మిస్తే వాటి జోలికి వెళ్లే ధైర్యం చేయలేదన్నారు. గత రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో కొత్తగా ఒక్క నిర్మాణం చేపట్టలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. పేదలు రాజప్రసాదాలు, ప్యాలెస్‌లు కట్టక పోయినా వాటిని హైడ్రా సిబ్బంది కూల్చివేశారని కేటీఆర్ అన్నారు. పెద్దవాళ్లు భవంతులు, ఫామ్‌హౌస్‌లు నిర్మిస్తే వాటిని కూల్చే ధైర్యం లేదని ఎద్దేవా చేశారు. హైడ్రాపై భట్టి విక్రమార్క పెద్ద ప్రజంటేషన్ ఇచ్చారు..ఆయన చాలా బిల్డర్ల పేర్లు చెప్పారు కానీ.. మేం ఏ బిల్డర్‌ను ఇబ్బంది పెట్టదలుచుకోలేదు.. పేదవాడి ఇంటికి బుల్డోజర్ వచ్చింది.. ఆ బిల్డర్ల జోలికి ఎందుకు వెళ్లలేదో ప్రభుత్వం చెప్పాలి. పేదలు కోరుకునేది ఒక్కటే కూడు గూడు గుడ్డ.. అలాంటి పేదలఇళ్లను ప్రభుత్వం కూల్చేసింది. ప్రభుత్వానికి అంతా సమానమైతే పెద్ద వాళ్ల జోలికి ఎందుకు వెళ్లలేదు.. వారికి ఎందుకు నోటీసులు ఇవ్వలేదు? పేదలకు న్యాయం చేయాలనుకుంటే.. ఫైవ్ స్టార్ హోటళ్లలో సమావేశాలు ఎందుకు పెడుతున్నట్లు? రూల్స్ అతిక్రమిస్తే కాపాడాలని మనమేం చెప్పట్లేదు. పేదల ఇళ్లు కూలగొట్టలేదని హైడ్రా కమిషనర్ చెబుతున్నారు. పేపర్లు, కోర్టు తీర్పులు ఉన్నా కూడా.. టైమ్ ఇస్తే కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకుంటారని చెబుతున్నారు. ఇలా చేస్తుంటే.. ఇక ప్రజాస్వామ్యం ఎందుకు.. కోర్టులు ఎందుకు? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి చెరువు మధ్యలోనే ఇల్లు కట్టుకున్నారు. ఆయనకు నోటీసులు ఇచ్చే ధైర్యం హైడ్రాకు ఉందా? మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చెరువులోనే ఇల్లు కట్టుకున్నారు. వాళ్ల దగ్గరకు వెళ్లి.. వారికి నోటీసులు ఇచ్చే దమ్ము అధికారులకు ఉందా? పెద్ద పెద్ద ఫామ్ హౌజ్‌లు, ఇల్లులు కట్టుకున్నా అడిగేవారు లేరు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడిగాంధీ..గాజులరామారంలో 11 ఎకరాలకు ప్రభుత్వమే అండగాఉంది. పేదలను వెళ్లగొట్టి గాంధీకి మాత్రం అండగా నిలిచారు. మాకు హద్దులు చూపించడం లేదు.. హద్దులు విషయంలో ఇబ్బందులు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. కాంగ్రెస్‌లో చేరితే ఒక న్యాయం.. ఇతరులకు మరో న్యాయం ఉంటుందా? ఈ షీట్‌లు వేసింది కూడా అధికారులే అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ఈ రెండేళ్లలో ఒక్క ఇటుక పెట్టలేదు.. ఒక్క కొత్త కట్టడం లేదు. ఈ రెండేళ్లలో రేవంత్ రెడ్డి చేసింది ఏంటి అంటే.. కూలగొట్టడమే. ఈ ప్రభుత్వం వల్ల జరిగిన అన్యాయానికి ఎంతో మంది బాధితులుగా మారారు. 500 రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వం రానుంది. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం. ఎవ్వరు కూడా ఇంత అన్యాయంగా, కిరాతకంగా పనిచేయాలని కోరుకోరు. పేదవాడికి ఒక న్యాయం.. ఉన్నవాడికి ఒక న్యాయం.. ఇది ఈ ప్రభుత్వ పనితీరు. ఒక ఇంటి గృహప్రవేశం చేసి వారం రోజులు కాలేదు.. బుల్డోజర్ వచ్చి కూలగొట్టింది. ఒక గర్భిణిని పక్కకు తోస్తే ఎలా ఉంటుందో అంతా ఆలోచించాలి. మూడేళ్ల చిన్నారి భోజనం లేకండా ఏడ్చిన పరిస్థితి. హైడ్రా బాధితుల బాధ అందరికీ అర్థం కావాలి అని కేటీఆర్ అన్నారు.

## ఫేక్ సర్వేలు నమ్మొద్దు

>> మనమే బలంగా ఉన్నామని అయినా నేతలు నిర్లక్ష్యగా వ్యవహరించవద్దని సూచించారు. ఎవరి డివిజన్ పై వారు దృష్టి పెట్టాలని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రచారంలో అనుసరించాల్సిన. వ్యూహాలపై నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్‌లో కేకే సంస్థ నిర్వహించిన సర్వేపై రాజకీయ వర్గాల్లో భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. ఇదంతా బీఆర్ఎస్ కల్పిత సర్వే అని కాంగ్రెస్ కొట్టిపారేస్తుంటే ప్రజల్లో ఉన్న అభిప్రాయాలనే ఈ సర్వే సంస్థ వెల్లడించిందని బీఆర్ఎస్ వాదిస్తోంది. ఈ నేపథ్యంలో వస్తున్న సర్వేలన్నీ ఫేక్ అని వాటిని విశ్వసించకుండా ప్రజాక్షేత్రంలో పని చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపు కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రజల నాడికి అనుగుణంగా పార్టీలు ప్రచారాన్ని పరుగులు పెట్టిస్తున్నాయి. ఈ క్రమంలో కేకే సర్వే రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. జూబ్లీహిల్స్ సెగ్మెంట్ విజయావకాశాలు ఎవరివైపు ఉన్నాయంటూ తాజాగా సర్వే నిర్వహించి ఆ వివరాలను కేకే సర్వే సంస్థ బయటపెట్టింది. ఈ సర్వేలో ప్రతిపక్ష బీఆర్ఎస్ వైపు ఎడ్జ్ ఉన్నట్లు చూపించారు. అయితే ఈ సర్వే అంతా అబద్ధం అని బీఆర్ఎస్ తమకు అనుకూలంగా ఈ సర్వే చేపట్టిందంటూ కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ మేరకు ఈ సర్వేపై తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తన అనుచరులతో కలిసి ఆదివారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన బల్మూరి వెంకట్.. ఎన్నికలకు ముందే ఓటర్లను ప్రభావితం చేయడానికి బీఆర్ఎస్ ఈ రకమైన సర్వేలు చేస్తోందని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ గత పదేళ్లలో చేసిన పనులను ప్రచారం చేసుకోవాలని అంతే తప్ప ఓడిపోబోతున్నారని తెలిసి ఇలాంటి దొంగ సర్వేలు చేసి సోషల్ మీడియాలో పెట్టడం ఏంటని నిలదీశారు. ఈ సర్వే విషయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశామన్నారు. గతంలో హర్యానా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేకే సర్వేకు పూర్తిగా భిన్నమైన ఫలితాలు వచ్చాయన్నారు. ఇప్పుడు కూడా క్షేత్ర స్థాయిలో అభిప్రాయాలు తీసుకోకుండా ఇంట్లో కూర్చొని ఈ సర్వే చేశారని ఆరోపించారు.

**జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్‌కే గెలుపు అవకాశం: కేకే సర్వే**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధించేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని కేకే సర్వే అంచనా వేసింది. ఏరియాల వారీగా చేపట్టిన సర్వేలో కాంగ్రెస్ కంటే బిఆర్ఎస్‌కు 12-13శాతం మెజారిటీ వచ్చిందని తెలిపింది. బోరబండ, శ్రీనగరకాలనీ, ఎర్రగడ్డ, షేక్‌పేటలో బిఆర్ఎస్ ప్రభావం ఉండగా, రెహమత్‌నగర్, వెంగల్‌రావు నగర్‌లో కాంగ్రెస్ బలంగా ఉందని చెప్పింది. కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బిఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత బరిలో ఉన్నారు.

**కాంగ్రెస్‌కు విజయావకాశాలు: లోక్‌పోల్ సర్వే**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకే విజయావకాశాలు ఉన్నాయని లోక్‌పోల్ సర్వే తెలిపింది. 3,100 మందిపై సర్వే చేయగా 44శాతం మంది కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నారని పేర్కొంది. బిఆర్ఎస్‌కు 38శాతం, బిజెపి 15శాతం, ఇతరులు 3శాతం ప్రభావం చూపుతారని వెల్లడించింది. ఒక రోజు ముందు జరిగిన కెకె సర్వేలో బిఆర్ఎస్‌కు గెలుపు అవకాశాలు ఉన్నాయని తెలిపింది. ఉప ఎన్నిక ఈ నెల 11న జరుగనునుంది.



కార్తీక శుక్ల ఏకాదశి సందర్భంగా ముంబయిలో 'దిండి ఊరేగింపు' నిర్వహించిన భక్తబృందం

## విద్యార్థినుల భారీ నిరసన

### గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వేధింపులపై ఆందోళన

### పోలీసులతో వాగ్వాదంలో విద్యార్థినులపై చేయిచేసుకున్న మహిళా కానిస్టేబుల్

**ఆమెను జుట్టుపట్టి ఈడ్చుకెళ్లిన విద్యార్థినులు.. షాద్‌నగర్‌లో ఉద్రిక్తత**

**షాద్‌నగర్, నవంబరు 2, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ శివారులో నిర్వహిస్తున్న నాగర్ కర్నూల్ సాంఘిక సంక్షేమ ప్రభుత్వ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినిల ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. కమ్మదనం వద్ద ఓ భవనంలో కొనసాగుతున్న ఈ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ప్రిన్సిపల్ అక్రమాలు వేధింపులపై గళం ఎత్తి మెరుపు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆదివారం కావడంతో విద్యార్థులు పెద్ద ఎత్తున కళాశాల భవనం నుండి రోడ్లపైకి వచ్చారు. అయితే ఈ క్రమంలో పట్టణ చౌరస్తాకు చేరుకున్న విద్యార్థినిలు ధర్నా చేస్తున్న సమయంలో పోలీసులు ఆందోళన విరమింప చేయడానికి బలవంతంగా విద్యార్థినీలను అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో విద్యార్థినిలతో ఓ మహిళా కానిస్టేబుల్ వాగ్వివాదానికి దిగారు. ఇంతలో ఓ విద్యార్థినిపై చేయి చేసుకోవడం చూసి మిగతా విద్యార్థులు ఆగ్రహానికి గురై తమనె కొడతారా అంటూ మహిళా కానిస్టేబుల్ జుట్టు పట్టుకొని ఈడ్చుకుని చితకబాదారు. ఈ ఘటనకు అందరూ నిశ్చేస్తులై పోయారు. న్యాయం చేయమని రోడ్డుపైకి వస్తే మమ్మల్ని కొడతారా అంటూ విద్యార్థులు నిలదీశారు. ఒకరిపై చేయి చేసుకున్న ఎవరిని విడిచిపెట్టబోమని విద్యార్థినిలు తీవ్రంగా పోలీసులను హెచ్చరించారు. ఈ క్రమంలో పోలీసులు విద్యార్థినిలను బలవంతంగా కొంతమందిని పోలీసు వాహనంలోకించుకొని వెళ్లిపోయారు. మహిళా సిబ్బంది సరిగ్గా సంఖ్య లేకపోవడంతో పలు ఇబ్బందులు ఎదురయ్యాయి.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పెరిగిన పిజి సీట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్2:** రాష్ట్రానికి నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) గుడ్ న్యూస్ చెప్పింది. 2025-26 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో మరో 75 పీజీ సీట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సౌకర్యాలు మెరుగుపడడంతో 7 కాలేజీల్లో పీజీ సీట్లకు ఎన్ఎంసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్త మెడికల్ కాలేజీల్లోనూ పీజీ సీట్ల పెంపుతో వైద్య విద్యార్థులకు మరిన్ని అవకాశాలు లభించనున్నాయి. ఈ ఏడాది నుంచే అడ్మిషన్లు ప్రారంభిస్తున్నట్లుగా ఎస్ఎంసీ స్పష్టం చేసింది. నల్గొండ 19, రామగుండం 16, సూర్యాపేట 16, సిద్ధిపేట 8, మహబూబ్ నగర్ 4, నిజామాబాద్ 4, ఉస్మానియా మెడికల్ కాలేజీ 4 సీట్లు (మొత్తం 75 సీట్లు) కేటాయిస్తూ ఎస్ఎంసీ ఆదేశాలిచ్చిందని డీఎంఈ కార్యాలయ వర్గాలు తెలిపాయి. పీజీ సీట్ల పెంపుతో రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ సీట్ల సంఖ్య గణనీయంగా పెరగనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ సీట్లు 1191 ఉంటే పెరిగిన సీట్లతో కలిపి 1266 కానుంది. కాగా ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో పీజీ సీట్ల సంఖ్య 1789. మొత్తంగా 3055 పీజీ మెడికల్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ప్రస్తుతం పెంచిన 75 సీట్లతో పీజీ వైద్య విద్య మరింత బలోపేతం అవుతుంది. స్పెషాలిటీ వైద్యుల రెండో స్థాయి నగరాలు, పట్టణాలు, జిల్లా కేంద్రాలకు సైతం విస్తరిస్తుంది.

## తెలంగాణ ఉద్యమకారుల సమన్వయ కమిటీ చైర్మన్‌గా కోదండరాం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్2:** తెలంగాణ ఉద్యమకారుల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ గా తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ ఎం. కోదండరామ్ ను ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం హైదరాబాద్ నాంపల్లి టిజెఎస్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ సంఘాలు, టిజెఎసి సంఘాల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యమకారులందరూ తమ ఆకాంక్షల సాధన కోసం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు కోసం కోదండరాం నేతృత్వంలో పనిచేస్తామని ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం తక్షణమే గుర్తింపునిస్తూ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ నెలలో ఉమ్మడి పది జిల్లాలలో ఉద్యమకారుల సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించి జిల్లా స్థాయిలలో సదస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. డిసెంబర్ 3న శ్రీకాంతాచారి వర్ధంతి సభను ఎల్‌బినగర్ లో ఉద్యమకారుల సమక్షంలో నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ నెలలో హైదరాబాదులో రాష్ట్రస్థాయి ఉద్యమకారుల సదస్సు ఏర్పాటు చేయాలని ఈ సదస్సు తీర్మానించినట్లు కోదండరాం ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడానికి తెలంగాణ ఉద్యమకారులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి ఆ సమావేశానికి ప్రభుత్వ పెద్దలను ఆహ్వానించి మాట్లాడిస్తామని ఆయన పేర్కొన్నారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు, 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్, అమరవీరుల కుటుంబాలకు అండగా తదితర సమస్యలను ఈ కమిటీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని ఆయన వెల్లడించారు.

## ఏది సత్యం! ఏదసత్యం?

>> జనాభా3,84,99,000 ఉండగా కొత్తకార్డుల జారీతో 3,25,11,157 మంది ప్రజాపంపిణి వ్యవస్థ లబ్దిదారులైనట్లు గణాంకాలు వివరిస్తున్నాయి. 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు ఓవైపు తెలంగాణ నుంచి కేంద్రప్రభుత్వంకు 2,34,469.77కోట్లు సిజిఎస్‌టి ఆదాయం ఇచ్చిన ఈ రాష్ట్రంలో దారిద్రరేఖకు దిగువన నివసించేవారి సంఖ్య అత్యధికంగా ఉండటం ఆశ్చర్యకలిగిస్తుంది. జనాభాలో 86శాతం కంటే ఎక్కువ మందికి రేషన్ బియ్యం ఇప్పటికే పంపిణీ జరుగుతోంది. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ కావడంతో ఇది త్వరలోనే మరింత పెరిగే అవకాశం ఉంది. తెలంగాణ దారిద్ర్యరేఖకు దిగువ ఉన్నవారిని గుర్తించేందుకు ప్రమాణికాలు రూపొందించారు. రేషన్‌కార్డుతోపాటు ఇతర ప్రభుత్వ పథకాలకు వారు మాత్రమే అర్హులుగా ఉంటారు. గ్రామీణ ప్రాతంలో సాలుసరి లక్షా యాభైవేలలోపు ఆదాయం ఉన్నవారిని దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారుగా గుర్తిస్తారు.

పట్టణ ప్రాంతంలో సాలుసరి రెండులక్షల ఆదాయం లోపు ఉన్నవారు ప్రభుత్వ పథకాలకు రేషన్‌కార్డుల జారీకి అర్హులుగా గుర్తిస్తారు. తరి భూమి మూడున్నర ఎకరాల లోపు, ఖుష్కి భూమి ఏడున్నర ఎకరాలలోపు ఉన్నవారిని కూడా పేదలుగానే గుర్తిస్తారు. అంతేకాదు వారి సొంతగా జీబు, కారు, తదితర నాలుగు చక్రాల వాహనంసొంతంగా కలిగి ఉండనివారిని మాత్రమే పేదలుగా గుర్తించి రేషన్‌కార్డులు ఇస్తారు. తెలంగాణలో గమ్మతైన అంశం ఏంటంటే 2024-25లో 14,08774 మంది వ్యక్తులు ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేశారు. రూ. 2.5లక్షలోపు ఆదాయం ఉన్నవారు 1,13,356మందిరిటర్నుదాఖలుచేశారు. అదే విధంగా రూ. 2.5నుంచి రూ. 5లక్షలలోపు ఆదాయం ఉంటుందని 4,28,595 మంది వ్యక్తులు, రూ. 7.5లక్షల లోపు ఆదాయం కలిగిన వ్యక్తులు 3,66,672మంది, పదిలక్ష రూపాయలలోపు ఆదాయం ఉందని 1,36,748మంది, రూ. 12లలోపు ఆదాయం చూపుతు 83766మంది రూ. 15లక్షలలోపు ఆదాయం చూపుతు 88036మంది, 25లక్షరూపాయల లోపు ఆదాయం చూపుతు 1,30,771మంది, రూ. 50లక్షలలోపు ఆదాయం ఉందిన చూపుతూ 60830మంది రిటర్నుదాఖలు చేశారు. 50లక్షలకు పైగా ఆదాయం పన్ను కట్టే వారి సంఖ్య వేలల్లో లక్షల్లో తెలంగాణలో ఏ ఏటికి ఆయేడు పెరుగుతూ ఉంటే మరోవైపు రేషన్‌కార్డుల కోసం క్యూలు కట్టడం తెలంగాణలో అభివృద్దిని అపహాస్యం చేస్తోంది. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ సిర్థమైన వృద్ది సాధిస్తోంది. జిఎస్‌విఎలో సేవారంగం 66.3శాతం, పారిశ్రామిక రంగం 16.4శాతం వ్యవసాయ అనుబంధం 17.3శాతం వాటాను కలిగి ఉంది. తెలంగాణ 2024-25 లో సూల రాష్ట్ర ఉత్పత్తిలో ప్రస్తుత ధరల ప్రకారం 16,12,579కోట్లు అయినా తెలంగాణ ప్రజలు తెల్లరేషన్ కార్డువేటలోపడ్డారు.

పౌరసరఫరాలశాఖకు 59వేల కోట్లు అప్పు, 11వేల కోట్ల నష్టలతో సంక్షోభంలో కూరుకుపోయినా ప్రభుత్వ పెద్దలు మీసాలకు సంపెంగనూనే రాసుకొని తిరుగుతున్నట్లు రేషన్ బియ్యం పథకం అమలు చేస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వం సాలీనా 13వేల కోట్లు ఖర్చుపెట్టి బియ్యం పథకం అమలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తెలంగాణలో 89.73లక్షల రేషన్‌కార్డులు ఉండేవి. ఆ కార్డులకు పేదల సంఖ్యకు పొంతన లేకుండా ఎక్కువగా ఉండేవి ఇప్పుడు గొప్పలకు పోయి మరింత తిప్పల పడుతున్నారు.

# ఆందోళనకర స్థాయికి పెరిగిన తొక్కిసలాట ఘటనలు

## ఈ యేడాది ఇప్పటి వరకు 114 మంది మృత్యువాత

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** దేశంలో తొక్కిసలాట ఘటనలు ఆందోళనకర స్థాయికి పెరిగాయి. ముందస్తు ప్రణాళిక ప్రకారం నివారించే వీలున్న ఈ ఘటనల విషయంలో నిర్వాహకుల తో పాటు పోలీసులు సమిష్టిగా విఫలమవడం వల్లే అమాయకులు మరణిస్తున్నట్లు హక్కుల సంఘా ల నాయకులు చెబుతున్నారు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ప్రైవేటు సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం జ రిగిన తొక్కిసలాట ఘటనలో తొమ్మిది మంది మరణించడం, మరో పది మంది గాయపడడం దేశ వ్యాప్తంగా సంచలనం రేపడం తెలిసిందే. ఈ ఘ టనతో కలుపుకుంటే 2025లో ఇప్పటి వరకు జరిగిన తొక్కిసలాట ఘటనల్లో 114 మంది అమాయకులు మరణించడం గమనార్హం. గత ఏడాది అ ంటే 2024లో దేశంలో జరిగిన తొక్కిసలాట ఘటనల్లో 123 మంది మరణించారు. ఇందులో యుపిలోని సకార్ హరి అనే గురువు నిర్వహించిన సత్సంగ్‌లో జరిగిన తొక్కిసలాటలోనే 116 మంది మరణించారు.

ఇక ఈ ఏడాది జనవరిలో జరిగిన కుంభమేళలో జరిగిన తొక్కిసలాటలో 30 మ ంది, ఫిబ్రవరి 15వ తేదీన న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 18 మంది మరణించారు. ఈ ఏడాది జనవరిలో తిరుపతిలో వైకుంఠ ఏకాదశి టికెట్ల టోకెన్ల జారీ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు. దీని తరువాత గోవాలోని షిర్గావ్ గ్రామంలో లైరాయ్ దేవి జాతరలో జరిగిన తొక్కిసలాటలో పది మంది, బెంగళూరులో చిన్నస్వామి స్టేడియంలో జూన్ నాలుగవ తేదీన ఐపిఎల్ విజేత సంబరాల తొక్కిసలాటలో 11 మంది దుర్మరణం చెందారు.

ఇక తాజాగా తమిళనాడులోని కరూర్‌లో సినీ నటుడు విజయ్ స్థాపించిన టివికె పార్టీ ర్యాలీలో జరిగిన తొక్కిసలాట లో ఏకంగా 41 మంది ప్రాణాలు విడిచారు. ఇక తొక్కిసలాట ఘటనలు జరిగిన ప్రతీసారి పోలీసులు కేసు నమోదు చేయడం, కొందరిని అరెస్టు చేయడం తప్పితే భవిష్యత్తులో ఇటువంటివి పునరావృత్తం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

**కరువైన ముందస్తు ప్రణాళిక.. అమాయకుల పాలిట యమపాశం**

ఇదిలావుండగా తొక్కిసలాట ఘటనలు దేశ వ్యాప్తంగా వరుసగా జరుగుతున్నా కేంద్రంతోపాటు ఆయా రాష్ట్రాల పోలీసులు, పౌర విభాగాలు జన ం గుమి కూడే కార్యక్రమాలు, బహిరంగ సభలు, ఉత్సవాలు, వేడుకల వద్ద ఎలాంటి ముందస్తు ఏర్పాట్లు చేయడం లేదనే విమర్శలు ఎదుర్కొంటు న్నాయి. కాశీబుగ్గ ఉదంతం ఇందుకు ఉదాహరణగా చెప్పాలి. ఈ ఆలయం ప్రైవేటు సంస్థ ఆధ్వర్యంలో వుందని, ఇక్కడి కార్యక్రమాలపై తమకు ఎ లాంటి సమాచారం లేదని జిల్లా పోలీసు, పౌర విభాగాలు చెబుతున్నాయి. ఆలయ నిర్వాహకులు సైతం ఇంత మంది వస్తారని ఊహించలేదని చె బుతున్నారు. ప్రస్తుతం కార్తిక మాసం నడుస్తుండడం, మరో 20 రోజుల పాటు దేశ వ్యాప్తంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతుండం, వీటికి ల క్షల సంఖ్యలో భక్తులు హాజరయ్యే వీలుండడంతో పౌర, పోలీసు విభాగాలు ఇకనైనా కళ్లు తెరవాల్సిన అవసరం ఎంతైనా వుంది.




# కోపైలట్ ఆలస్యంగా రావడంతో ఇండిగో విమానం జాప్యం!

**హైదరాబాద్, నవంబరు 2:** శంషాబాద్ విమానాశ్రయంలో ఒక వింత ఘటన చోటుచేసుకుంది. కో పైలెట్ సమయానికి విధులకు హాజరుకాకపోవడంతో ప్రయాణికులతో సిద్ధంగా ఉన్న ఓ విమానం దాదాపు గంటపాటు ఎయిర్ పోర్టులోనే నిలిచిపోయింది. శనివారం ఉదయం శంషాబాద్ నుంచి ముంబై వెళ్లాల్సి న ఇండిగో విమానంలో ఈ సంఘటన జరిగింది. ఇండిగో సంస్థకు చెందిన 6ఈ 6263 విమానం ఉదయం 9:50 గంటలకు ముంబైకి బయలుదేరాల్సి ఉంది. ఇందుకోసం ప్రయాణికులంతా 9:40 గంటలకే విమానంలోకి చేరుకు న్నారు. ప్రధాన పైలెట్ కూడా విధులకు హాజరయ్యాడు. అయితే, కో పైలెట్ మాత్రం ఎంతసేపటికీ రాకపోవడంతో విమానం టేకాఫ్ కాలేదు. విమానం ఆలస్యం కావడంతో అసహనానికి గురైన ప్రయాణికులు సిబ్బందిని ప్రశ్నిం చారు. కో పైలెట్ ఇంకా రాలేదని సిబ్బంది చెప్పడంతో ప్రయాణికులకు, వారికి మధ్య కాసేపు వాగ్వాదం జరిగింది. ఇదే విమానంలో ప్రయాణిస్తున్న జనసేన నేత అజయ్ కుమార్, ప్రయాణికుల ఇబ్బందులను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఈ విషయం వైరల్‌గా మారింది. సుమారు గంట ఆలస్యంగా కో పైలెట్ రావడంతో, విమానం 10:50 గంటలకు ముంబైకి బయల్దేరి వెళ్లిందని ఎయిర్‌పోర్టు వర్గాలు తెలిపాయి. సాధారణంగా సాంకేతిక కారణాల వల్ల విమానాలు ఆలస్యమవుతుంటాయి. కానీ, కో పైలెట్ రానం దువల్ల విమానం ఆగిపోవడం ఇదే మొదటిసారి అని ప్రయాణికులు చర్చిం చుకుంటున్నారు.

# బిసి హాస్టల్ విద్యార్థుల అస్వస్థతపై సంక్షేమ అధికారి సస్పెన్షన్

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని బీసీ హాస్టల్ విద్యార్థుల అస్వస్థతకు గురైన సంఘటనలో సంబంధిత వెల్ఫేర్ ఆఫీసర్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. గద్వాల జిల్లాలోని అల్లంపూర్ తాలూకా ఎర్రవల్లి మండలం ధర్మవరం ప్రభుత్వ బీసీ హాస్టల్‌లో విద్యార్థుల అస్వస్థతపై అధికారులు సీరియస్ అయ్యారు. విధుల పట్ల నిరక్ష ్యం వహించడం, వంటశాల సిబ్బందిపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జయరాములు విధుల నుంచి సస్పెండ్ చేశారు. ఘటనపై సమగ్ర పరిశీలన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నామని అధికారులు వెల్లడించారు.

మరోపక్క జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సస్పెన్షన్ కాలంలో జయరాములు గద్వాలలోనే ఉండాలని ఆదేశించారు. ముందస్తు లిఖిత అనుమతి పొందకుండా ప్రధాన కార్యాలయాన్ని విడిచి వెళ్లకూడదని స్పష్టం చేశారు. ధర్మవరం ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహానికి తాత్కాలిక వెల్ఫేర్ ఇన్‌చార్జి ఆఫీసర్‌గా ఆలంపూర్ ఆఫీసర్ డి. శేఖర్‌ను నియమించినట్లు తెలిపారు. విద్యార్థుల భోజన నాణ్యత, విద్యా భద్రత, మౌలిక వసతులు, త్రాగునీరు, మరుగుదొడ్లు, శుభ్రత తదితర అంశాలను సమీక్షించి, తగిన నివేదికను సమర్పించాలన్నారు.

# తరచు రీషెడ్యూల్ అవుతున్న సికిందరాబాద్-విశాఖ రైలు

## విజయవాడ జంక్షన్‌లో హాల్టింగ్ ఎప్పుడో తెలియనిస్థితి

**విజయవాడ, నవంబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:** సికిందరాబాద్-విశాఖపట్నం మధ్య నడిచే వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలును ఈ మధ్య కాలంలో దక్షి ణ మధ్య రైల్వే రెగ్యులర్ గా రీషెడ్యూల్ చేస్తోంది. ఈ రైలు షేడ్యూల్‌కు బయలు దేరుతున్న దాఖలాలు లేవు. రైలు ఆలస్యంగా నడుస్తుండటం గమనార్హం, విజయవాడ జంక్షన్‌కు ఈ రైలు వచ్చే అంశాలో తరచు టైమింగ్ మారుతుంది. ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు మ్యాచింగ్ రైలు సమయాల్లో చోటు చేసుకుంటున్న మార్పుల కారణంగా దీని సమయాలను తరచుగా మారుస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు ఇలా రీషెడ్యూల్ చేసిన సికింద్రాబాద్‌విశాఖ వందే భారత్ రైలును ఇవాళ కూడా రీషెడ్యూల్ చేస్తూ దక్షి ణ మధ్య రైల్వే ప్రకటన చేసింది.

ఇవాళ మధ్యాహ్నం 3 గంటలకు సికింద్రాబాద్ లో బయలుదేరి విశాఖకు వెళ్లాల్సి న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలును రీషెడ్యూల్ చేస్తున్నట్లు దక్షి ణ మధ్య రైల్వే ఓ ప్రకటన చేసింది. ఈ రైలు మధ్యాహ్నం 3 గంటలకు బదులుగా రాత్రి 10 గంటలకు విశాఖక బయలుదేరుతుందని అధికారులు ప్రకటించారు. ఇవాళ ఒక్కరోజే ఈ మార్పు అమల్లో ఉంటుంది. ఈ రైలుకు మ్యాచింగ్ రైలు ఆలస్యంగా నడుస్తుండటం వల్ల ఈ మార్పు చేసినట్లు అధికారులు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రయాణాలు చేస్తున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్ల సకాలంలో రాకపోకలు సాగించే విషయంలో మాత్రం వెనుకబడుతున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి.

ఇప్పటికే పలు వందే భారత్ రైళ్లు నిర్ణీత సమయంలో గమ్యాలకు చేరడం లేదనే ఫిర్యాదులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా సికింద్రాబాద్‌విశాఖ వందే భారత్ రైలును కూడా పదే పదే సమయాలు మారుస్తుండటం వల్ల ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే తప్పనిసరి పరిస్థితుల్లోనే ఇలా మార్పులు చేయాల్సి వస్తోందని అధికారులు చెప్తున్నారు.

# బిజెపి వైపే బడుగు, బలహీనవర్గాల ప్రజల చూపు

## పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

## చేరిన పలువురు నేతలు

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** దేశంలోని బడుగు బలహీన వర్గాలతోపాటు యువత భార తీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పలుపార్టీలకు చెందిన పలువురు నేతలు బిజెపిలో చేరారు. వనపర్తి జిల్లా అధ్యక్షుడి సమక్షంలో బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు చెందిన వెంకట పాటి రాజన్న, నాగేశ్వర్‌రావు గొల్లపల్లు, నర్సింగ్ రావు, శివ కుమార్, కరణ్ దేవ్‌లకు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాం చందర్‌రావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతో ప్రభావి తమై భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం దేశంలో ఒక అవినీతి రహితమైన ప్రభుత్వాన్ని దేశ ప్రజలకు అందించిందన్నారు. రాబోయే రోజుల్లో కూడా భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ సారథ్యంలో దేశం మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుం దన్నారు. వికసిత భారత్‌గా, ఒక ఆత్మనిర్భర భారత్‌గా ఈరోజు భారత్ దూసుకుపోతుందంటే మోడీ కారణమన్నారు. అందుకే ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. యువకులు, మహిళలు, విద్యావం తులు బిజెపిలో చేరాలని ఆహ్వానం పలికారు. అందరి సహకారంతో తెలంగాణ భవిష్యత్తుని అద్భుతంగా తీర్చిదిద్దుదాం అంటూ పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లాలో పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మైనారిటీ సోదరులు సైతం బిజెపిలో చేరారన్నారు.



ఈ చేరికల ద్వారా తెలంగాణలో ప్రజలు బిజెపి వైపు చూస్తున్నట్టు మరోసారి స్పష్టమవుతున్నదన్నారు. నరేంద్ర మోడీ మంచి పాలన, సంక్షేమ కార్యక్ర మాలు, పథకాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయని, బడుగు, బలహీన వర్గాల ప్రజలు సైతం బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. బిజెపి నాయకత్వం గత 12 సంవత్సరాలుగా అవినీతి రహిత ప్రభుత్వాన్ని అందిస్తోందని, రాబోయే రోజుల్లో కూడా దేశం మరింత అభివృద్ధి చెందు తుందన్నారు. తెలంగాణలో గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి కారణంగా ప్రజలను అసంతృప్తి చెందారని, కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లు, కమీషన్లపై మాత్రమే ఆధారపడిందన్నారు. అవినీతి, బెదిరింపులు, మత రాజకీయాలు సమస్యలను పెంచుతున్నాయని, ప్రజలు ఇప్పుడు బిజెపికి అవకాశం ఇవ్వా లన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ డబ్బుతో ఓట్లు కొనుగోలు చేయడాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. యువకులు, మహిళలు, విద్యావంతులు బిజెపిలో చేరి తెలంగాణ భవిష్య త్తుని తీర్చిదిద్దుకోవాలంటూ పిలుపునిచ్చారు.

# మంత్రాల అనుమానంతో గొడ్డలితో దారుణహత్య



**తిర్యాని, నవంబరు 2, ప్రభాతవార్త :** మండలంలోని పీట్టగూడ గ్రామంలో శనివారం రాత్రి దారుణ హత్య సంఘటన చోటుచేసుకుంది. మంత్రాలు చేస్తున్నారనే అనుమానంతో ఓ వ్యక్తిని గొడ్డలితో దాడి చేసి హతమార్చిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. రెబ్బెన సీఐ సంజయ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగి గ్రామ పం చాయతీ పరిధిలోని పిట్టగూడకు చెందిన హన్మంత్ రావు (50) శనివారం రాత్రి అదే గ్రామానికి చెందిన సీడాం వినోద్ ఇంటి దగ్గరగా వెళ్తుం డగా, అతనిపై మంత్రాలు చేస్తున్నాడనే అనుమానంతో వినోద్ మధ్య మాటామాటా పెరిగి గొడవకు దారి తీసింది. ఈ క్రమంలో వినోద్ గొడ్డలితో హన్మంత్ రావుపై దాడిచేసి దారుణంగా హతమార్చాడు. ఈ ఘటనను గమనించిన హన్మంత్‌రావు భార్య బొజ్జ బాయి అడ్డుకునే ప్రయత్నం చేయగా, ఆమెపై కూడా దాడి చేయడానికి యత్నించాడు. ఆమె ప్రాణ భయంతో ఇంట్లోకి పరుగెత్తి తలుపు వేసుకుంది.

# 'సర్' పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం

## ఇసి చర్యను ఘాటుగా విమర్శించిన విజయ్ పార్టీ

## డిఎంకె నిర్వహించిన అఖిలపక్షానికి గైర్హాజరు

**చెన్నై, నవంబరు 2:** తమిళనాడులో అధికార డీఎంకే పార్టీకి, నటుడు, తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్‌కు మధ్య రాజకీయ వేడి రాజు కుంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)పై చర్చించేందుకు డీఎంకే ప్రభుత్వం ఆదివారం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశాన్ని విజయ్ బహిష్కరించారు. ఈసీ చేపట్టిన ఈ సవరణ ప్రక్రియ పూర్తిగా 'రాజ్యాంగ విరుద్ధం, రాజకీయ ప్రేరేపితం, ప్రజాస్వామ్యానికి పెనుముప్పు' అని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు. ఈ మేరకు విజయ్ ఒక ఘాటైన ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ వల్ల గతంలో బీహార్‌లో జరిగినట్లే తమిళనాడులో కూడా లక్షలాది మంది మైనారిటీ ఓటర్లను జాబితా నుంచి తొలగించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం 30 రోజుల వ్యవధిలో రాష్ట్రంలోని 6.36 కోట్ల మంది ఓటర్ల వివరాలను ఎలా ధ్రువీకరిస్తారని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. ఈసీ చర్యల్లో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి లోపించాయని, ఇంతటి హడావుడి ప్రక్రియ ప్రజల ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని అన్నారు. డీఎంకే ప్రభుత్వంపై కూడా విజయ్ తీవ్ర విమర్శలు చేశారు. వారిపై ఉన్న అవినీతి ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే డీఎంకే ఈ అఖిలపక్ష సమావేశ నాటకానికి తెరలేపిందని ఆరోపించారు.



పారదర్శకమైన ఓటర్ల జాబితా కోసం విజయ్ ఏడు కీలక సూచనలను కూడా ప్రతిపాదించారు. జాబితాలోని తప్పులను సరిదిద్దడం, నకిలీ ఓట్లను తొలగిం చడం, అర్హులైన ప్రతి ఒక్కరినీ చేర్చడం, వయస్సు చిరునామా ధ్రువీకరణకు ఆధార్ కార్డును అంగీకరించడం, తుది జాబితాను రాజకీయ పార్టీలకు, ప్రజ లకు డిజిటల్‌గా అందుబాటులో ఉంచడం వంటివి ఇందులో ఉన్నాయి. ఈ ప్రక్రియలో అవకతవకలు జరగ కుండా స్థానిక ప్రతినిధులు, స్వతంత్ర పరిశీల కులను భాగస్వాములను చేయాలని ఇసిని కోరా రు. ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాపాడేం దుకు తమ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేసిన విజయ్, నిజమైన ఓటర్లను తొలగించ కుండా చూసేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్య క్రమాలు చేపడతామని, ప్రత్యేక శిబిరాలను పర్యవేక్షిస్తామని ప్రకటించారు.

# మావోయిస్టులు ఆయుధాలు వీడి లొంగిపోవాలి

## సంచలన విడియో విడుదల చేసిన మల్లోజుల వేణుగోపాల్

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** మహారాష్ట్ర సిఎం దేవేంద్ర పడ్నవీస్ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ సంచలన వీడియో విడుదల చేశారు. అజ్ఞాతంలో వున్న మావోయిస్టు నాయకులు, కిందిస్థాయి కేడర్ తమ ఆయుధాలతో పోలీసులకు లొంగి పోవాలని ఆ వీడియోలో ఆయన పిలుపునిచ్చారు. మహారాష్ట్ర పోలీసు హెడ్ క్వార్టర్స్ నుంచి ఈ శనివారం రాత్రి ఈ వీడియో విడు దల చేశారు. విప్లవానికి సేవ చేయాలని వున్న మావోయిస్టులంతా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని ఆయన కోరారు. సెప్టెంబరు 16వ తేదీన తాను సాయుధ పోరాటాన్ని నిలిపి వేస్తున్నట్లు ప్రకటించినట్లుగా మల్లోజుల తెలిపారు. తాను తీసుకున్న నిర్ణయాన్ని తనతో పాటు వచ్చిన 60 మంది సహచరులు సమర్థించారని, తామంతా ఆయుధాలను విడిచి పెట్టామని, జనజీవన స్రవంతిలో కలిశామని మల్లోజుల తెలిపారు. తాము తీసుకున్న నిర్ణయాన్ని ఆదివాసి శ్రేయోభిలాషులు అర్థం చేసుకుని తమకు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. మావోయిస్టు పార్టీలో ఆయుధాల తో వున్న వారు జనజీవన స్రవంతిలో కలవాలనుకుంటే వెంటనే తనను సంప్రదించాలని ఆయన కోరారు. ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులను తమ పార్టీ కేంద్ర కమిటీ గుర్తిస్తున్నా, పోరాట పంథాను మార్చుకోవడానికి మాత్రం సిద్ధంగా లేదని మల్లోజుల ఆవేదన చెందారు. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా అనేకచోట్ల పనిచేస్తున్న మావోయిస్టులు ఆయుధాలను వదిలేసి. సాయుధ పోరాటాన్ని విడనాడాలని ఆయన కోరారు. దీంతో పాటు ప్రజల మధ్యకు రావాలని, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన తెలిపారు. సాయుధ పోరాటంతో తమ లక్ష్యాలను ఎన్నటికీ సా ధించలేమని, ఈ విషయాన్ని కామ్రేడ్లు అర్థం చేసుకోవాలని, మావోయిస్టులు మారిన పరిస్థితుల్లో ప్రజల మధ్య వుంటూ వారి సమస్యల కోసం పో రాటం చేయాల్సిన అవసరం, సమయం వచ్చిందని ఆయన వెల్లడించారు. ఇది సోషల్ మీడియా యుగమని, దీనిని మావోయిస్టులంతా అర్థం చేసుకోవాలని మల్లోజుల కోరారు.

## హారీశ్‌రావును పరామర్శించిన ఎపి జైళ్ల శాఖ డిజి అంజనీకుమార్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్ర మాజీ డిజిపి, ప్రస్తుతం ఎపిలో జైళ్ల శాఖ డిజిగా వున్న అంజనీకుమార్ మాజీమంత్రి హరీశ్‌రావును పరా మర్శించారు. ఇటీవలే హరీశ్‌రావు తండ్రి సత్యనారాయణ మరణించడం తెలి సిందే. ఈ నేపథ్యంలో ఆదివారం అంజనీకుమార్, హరీశ్‌రావు ఇంటికి వెళ్లి ఆయన తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. హరీష్ రావును ఓదార్చిన మాజీ డిజిపి కొద్దిసేపు ఆయనతో మాట్లాడారు. అంజనీ కుమార్‌తోపాటు మాజీమంత్రి, ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ కూడా హరీశ్‌రావు ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు.

# ఈజిప్టులో ప్రపంచంలోనే అతిపెద్ద మ్యూజియం

## 50 వేల కళాఖండాలతో తీర్చిదిద్దిన వైనం

## రూ.83వేల కోట్లతో దశాబ్దకాలంగా నిర్మాణం

## 4వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో సందర్శకులకు అనుమతి



**కైరో(ఈజిప్టు), నవంబరు 2:** ప్రపంచంలోనే అతిపెద్ద మ్యూజియం ఈజిప్టులోని కైరో నగరంలోప్రారంభం అయింది. మొత్తం 50వేల కళా కుడ్యాలతో కూడిన ఈ మ్యూజియం సందర్శకులను విపరీతంగా ఆకర్షిస్తోంది. ఈ మ్యూజియం నిర్మాణానికే దశాబ్దకాలం పట్టింది. సుమారు 24 వేల చదరపు మీటర్ల వైశాల్యంలో నిర్మించిన ఈ మ్యూజియంలో పురాతన కళాఖండాలన్నింటినీ నిక్షిప్తంచేసారు. బిలియన్ డాలర్లు అంటే సుమారు 83 వేలకోట్ల రూపాయలకుపైగా వ్యయంచేసి ఈ పురావస్తుశాలను నిర్మించారు. ప్రపంచ నేతలు, ప్రభుత్వాధినేతలు, రాజులు, బౌద్ధమత సన్యాసులు మొత్తం సెలబ్రిటీలందరూ గ్రాండ్ ఓపెనింగ్‌కు హాజరవుతున్నారు. మానవ సంస్కృతి, నాగరికతలకు చిహ్నంగా ఈ మ్యూజియం నిలిచిందని ఈజిప్టు నేత అహ్మద్ ఎల్‌సిసి ప్రకటించారు. గడచిన రెండేళ్లనుంచి పరిమిత సందర్శకులకే అనుమతి నిస్తున్నా ఈ మంగళవారంనుంచి స్వేఛ్ఛా ప్రవేశాలకు అనుమతి స్తున్నారు. గడచిన రెండువారాలుగా ఈ పురావస్తుశాలను మూసివేసి ఉంచారు. ఆరు అంతస్తుల్లో ఏర్పాటుచేసిన ఈ పురావస్తుశాలలో ప్రాచీన విగ్రహాలే ఎక్కువ కనిపిస్తాయి. మ్యూజియంనుంచి సమీపంలో ఉన్న పిరమిడ్లు కూడా కనిపించే దృశ్యాలు పర్యాటకులు, సందర్శకులను కట్టిపడేస్తున్నాయి. ఈ పురావస్తుశాలలో 12 ప్రధాన గ్యాలరీలున్నాయి. ప్రాచీన చరిత్రనుంచి రోమన్‌కాలం నాటివరకూ ఉన్న ప్రధాన కళాకుడ్యాలన్నింటినీ ఏర్పాటుచేసారు. ఈజిప్టు రాజు తుతాన్‌ఖమున్ కాలంనాటి ఐదువేల కళాఖండాలను ప్రత్యేకించి ఏర్పాటుచేసారు. వీటిని 1922 కాలంలో లక్సర్ దక్షిణప్రనాంతంలో బ్రిటన్ పురావస్తు పరిశోధకుడు హౌవర్డ్ కార్టర్ గుర్తించారు. ఈజిప్టులోని ప్రముఖ ఆర్కియాలిజిస్టు జహీ హావాస్ టుటన్‌ఖమెన్ కాలంనాటి కళాఖండాల సేకరణ అనితరసాధ్యమైనదని వీటిని ఏర్పాటుచేయడం ప్రభుత్వ కృషినఇ నిదర్శనం అన్నారు. గత ఏడాదిలో ఈ మ్యూజియంను 15.7 మిలియన్లమంది పర్యాటకులు సందర్శిస్తే 2032 నాటికి ఈసంఖ్య రెట్టింపు కాగలదని మ్యూజియం నిర్వాహకులు పేర్కొంటున్నారు.

# చట్టసభల్లోనూ బిసి రిజర్వేషన్లు ఉండాలి



బిసి జెఎసి రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో ఈటల రాజేందర్, వి. హన్మంతరావు, నారాయణమూర్తి, బీర్ల ఐలయ్య, జాజుల శ్రీనివాస్‌గౌడ్, సురేష్, కృష్ణ తదితరులు.

## శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ప్రైవేటు బిల్లు పెట్టాల్సిందే

## అవసరమైతే బిసి మంత్రులు రాజీనామా చేయాలి

## 6 నుంచి జనవరి 8 వరకు బిసి జెఎసి రోడ్ మ్యాప్

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), నవంబరు 2, ప్రభాతవార్త:** బీసీ రిజర్వేషన్ అమలు చేయడానికి రానున్న శీతాకాల పార్ల మెంటు సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు బిల్లు పెట్టాల్సిందేనని ఇందుకోసం అవసరమైతే బీసీ మంత్రులు రాజీనామాలకు సిద్ధపడాల్సిందేనని బీసీ జేఏసీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం అభిప్రాయ పడింది. హైదరాబాద్‌లోని కళింగ కల్చరల్ సెంటర్‌లో ఆదివారం బీసీ జేఏసీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపి వి. హన్మంతరావు, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ జాజుల శ్రీనివాస్‌గౌడ్, దాసు సురేష్, గుజ్జ కృష్ణ, మంద కృష్ణ మాదిగ, దర్శకులు ఆర్. నారాయణమూర్తి, శంకర్, బీసీ సంఘాల సమాఖ్య, ఉద్యో గుల సమాఖ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. రిజర్వేషన్లు బిక్ష కాదని, హక్కని అన్నారు. జేఏసీ అంటే ఒక్కటే జెండా ఒక్కటే అజెండా అన్నారు. మంద కృష్ణమాదిగ ఉద్యమం చూసి ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ 30 యేళ్లుగా జరుగుతున్న ప్రజాస్వామ్య ఉద్యమాన్ని అణిచివేసే అధికారం ఎవరికి లేదన్నారు. స్థానిక సంస్థల్లోనే కాదని, చట్టసభల్లోనూ రిజర్వేషన్లు కావాలన్నారు. మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల అమలులో సమైక్యంగా ముందుకు సాగాలని, అప్పుడే అనుకున్నది సాధించ గలమని అన్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యుడు బీర్ల అయిల య్య మాట్లాడుతూ.. మేమెంతో మాకంత, విద్య, ఉద్యోగ, సామాజిక రిజర్వే షన్లతోపాటు చట్టసభల్లో మా వాటా మాకు రావాలని అన్నారు. మాజీ ఎంపి వి. హన్మంతరావు మాట్లాడు తూ.. ఇప్పుడు మన ఉద్యమం ఢిల్లీ వరకు వెళ్లాలని, మంద కృష్ణ మాదిగ సాధించిన విజయం ఇందుకు ప్రధాన ఉదాహరణ అన్నారు. దర్శకుడు ఆర్. నారాయణమూర్తి మాట్లాడుతూ.. బీసీల పోరాటంతోనే ఈ బిల్లు ఇంత దూరం వచ్చిందన్నారు. 54 శాతం ఉన్న బీసీల విషయంలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఉండాల్సిందేనని, సుప్రీంకోర్టులో ఉన్న నిబంధనను కొట్టేయడానికి యుద్ధం చేయాల్సిం దేనన్నారు.

**బిసి జెఎసి రోడ్ మ్యాప్ ఇదే**

అష్టాంగ ఆందోళన కార్యక్రమాల పేరుతో రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఇందులో భాగంగా.. 6న రాష్ట్రవ్యాప్తంగా పూలే, అంబేద్కర్ విగహాల ముందు బీసీల మౌనదీక్షలు, 13న సామజిక న్యామ సాధన కోసం పల్లె నుంచి పట్నం వరకు బీసీల ధర్మ పోరాట దీక్షలు, 16న రాష్ట్ర వ్యాప్తంగా రన్ పర్ సోషల్ జస్టిస్, 20 నుండి పార్లమెంటు సమావేశాల నేపథ్యంలో నవంబర్ 18 నుండి పార్లమెంటు సభ్యులపైన వత్తికి పెంచడానికి ఎంపీలతో బిసిల ములఖత్, 23న రిజర్వేషన్లపై ఆ ఖిలపక్ష పార్టీల సమావేశం. డిసెంబర్ మొదటి వారంలో బిసిల చలో ఢిల్లీ పార్లమెంటు ముట్టడి. మూడవవారం నుండి పల్లె నుండి పట్నం వరకు బీసీల బస్సు యాత్ర జనవరి నాలుగో వారంలో లక్షలాది మందితో ఛలో హైదరబాద్ వేల వృత్తులు-కోట్ల గొంతులు పేరుతో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వార్త

మూర్ఖులు రేపటి కోసం చూస్తే, వివేకులు నేటి రాత్రినే వినియోగించుకుంటారు.

న-గోథే

# అ'భద్రత'లో ఆలయాలు!


దైవసన్నిధానంలో తొక్కిసలాటలు సర్వసామాన్యమేనని సరిపెట్టుకోలేని పరిస్థితులు తలెత్తాయి. ఇంతవరకు జరిగిన సంఘటనలు మానవ తప్పిదాలుగా నిర్ణయించినా శ్రీకాకుళం జిల్లా పలాసతో కలిసిఉన్న కాశీబుగ్గ తొక్కిసలాట సంఘటన తీరే వేరు. తొక్కిసలాటల పర్యవసానం ఒకటే అయినా ఇలా జరగకుండా ఉండాల్సింది.అలా జరగకపోతే బాగుండేది అని చెప్పుకోదగిన సందర్భం. అది ఒక ప్రయివేటు నిర్వహణలో ఉన్న దేవాలయం. ప్రభుత్వ దేవాదాయశాఖకు ఏమాత్రం సంబంధం ఉండదన్నది నిజమే. అలాంటిచోట ఏం జరిగినా,శాంతిభద్రతల సమస్య ఏ విధంగా, ఏ రీతిన ఏర్పడినా ముందు జాగ్రత్తలు తీసుకోవడం వారిదే బాధ్యత. కానీ ఇక్కడ వారు తమకేమీ బాధ్యత లేనట్లుగా వ్యవహరించారనే విమర్శలు వచ్చాయి. ఎక్కడేమి జరిగినా తామే బాధ్యులమంటే ఎలా? అని ఆ శాఖ పెద్దలు వాదించినా వారి బాధ్యతనుంచి వారు పక్కకు జరుగలేరు. తెలుగునాట భక్తిరసం ఎలాసాగుతుందో తెలియనిది కాదు. అందులో ఇటీవల కాలంలో యువతలో సైతం ఆధ్యాతిక పెల్లుబికుతోంది. కాశీబుగ్గ దేవాలయానికి భక్తులు తండోపతండాలుగా వచ్చినపుడు ఒక్క పోలీసు కూడా క్యూలో వరుసల నియంత్రణకు లేడన్న అక్కడ ఒకే ఒక్క ఆరోపణ రాష్ట్ర దేవాదాయశాఖ, పోలీసు యంత్రాంగం వీటన్నింటినీ అజమాయిషీ చేసే ప్రభుత్వంపై పెద్ద బండ పడింది. ఎవరూ బాధ్యత వహించే పరిస్థితి లేదు. జరగరానిది జరిగిపోయింది. ఎవరూఊహించినది కాదు. కోరుకున్నది కాదు. కార్తీక మాసంలో ఎనిమిది మంది భక్తురాళ్లు, ఒక పసివాడు ఈ తొక్కిసలాటలో మృతి చెందారు. మరో 20 మంది గాయపడ్డారు. గోవింద నామస్మరణతో భక్తులు తన్మయత్వంతో ముందుకు కదులుతున్నవేళ ఇలా అమాంతం మృత్యువు మీద పడ్తుందని ఎవరూ ఊహించలేదు. కార్తీకమాసంలో మహాశివుడినేకాక, కార్తీక దామోదరుడిగా శ్రీ మహావిష్ణువును కూడా కొలుస్తారు. అందుకే వేంకటేశ్వరస్వామి ఆలయానికి ఉత్తరాంధ్ర ప్రజలు అధికంగా వచ్చారు. కార్తీక ఏకాదశి మహా పర్వదినంగా భావిస్తారు. ఈ ఆలయంలో కింది ఫ్లోర్ నుంచి మెట్లు ఎక్కిన తర్వాతనే గర్భగుడి, అందులో స్వామి విగ్రహం కనపడుతుంది. కాగా రాకపోకలకు అవే మెట్లు ఉపయోగిస్తారు. సాధారణ రోజుల్లో జనం తక్కువగా ఉంటారు. కనుక ప్రస్తుతమున్న ఏర్పాట్లు సరిపోవచ్చు. కానీ ఇంత పెద్ద రద్దీ ఉన్నప్పుడు ప్రత్యేక ఏర్పాట్లు ఉండాల్సిందే. భక్తులు స్వామి సన్నిధిలో దర్శనానికి పైకి వెళ్లేందుకు, కిందకు వచ్చేందుకు ఒకే దారి ఉండడం ఎటూ క్షేమం కాదు. అయినా ఎవరూ పట్టించుకోలేదు. కేవలం బాగా ఆదాయం వచ్చే ఆలయాలను మాత్రమే స్వాధీనం చేసుకోవడానికి దేవాదయశాఖ ఉవ్విళ్లూరుతుంది. తప్ప ఆలయాల అభివృద్ధి, ఆగమ శాఖ నియమ నిబద్ధతలను కాపాడడం, భక్తులకు సౌకర్యాలు ఎలా ఉన్నాయన్న విషయంలో శ్రద్ధ చూపని ఈ శాఖ కాశీబుగ్గ సంఘటన జరిగిన వెంటనే, దానినొక ప్రయివేటు దేవాలయంగా చిత్రీకరించి చేతులు దులుపుకోవడం మంచి పద్ధతి కాదు. ఉదయం 11.45 గంటల సమయంలో భక్తుల రద్దీ పెరిగి వారి తాకిడికి కుడివైపు రెయిలింగ్ ఒరిగి పోగా ఒక్కసారిగా భక్తుల్లో అలజడి వలన తొక్కిసలాట జరిగింది. ఒకరిమీద ఒకరు పడి ఊపిరాడక ఈ ఆలయంలో సాధారణ సమయాల్లో కేవలం రెండు వేలమంది భక్తులు మాత్రమే నిలబడే వీలుంది. కానీ ఏకాదశి పుణ్యదినం పేరుతో ఎంతో మంది భక్తులు ఈ గుడిలో పిల్లాపాపలతో సంపూర్ణ భక్తిభావంతో విచ్చేసారు. ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించాక ఎపుడు దర్శనం అవుతుందా! అనే ఆతృత తప్ప మరో విషయం గోచరించదు. ఇది భక్తుని మనో సంకల్పం. కానీ గుడిలో జాగా లేదు.రద్దీ ఉందనుకున్నపుడు కొంతమంది గుడిబయటే ఉండిపోతే అనర్థం జరిగేది కాదు. నాలుగునెలల క్రితమే ప్రారంభమైన ఈ దేవాలయాన్ని హరి ముకుంద్ పాండే అనే 94 ఏళ్ల వృద్ధుడు నిర్వహిస్తున్నాడు. ఆయన ఒడిశా రాజకుటుంబానికి చెందిన వ్యక్తిగా చెప్తుంటారు. 'ఒకసారి దర్శిస్తే చాలు మీ పాపాలు పటాపంచలైపోతాయి' అనే ప్రవచనాలకు లొంగే భక్తులు పుణ్యం మూట కట్టుకోవాలని తొందరపడుంటారు. అదే వారి పాలిటి మృత్యుపాశాలవుతాయని వారు భావించి ఉండరు. ప్రాచీన ఆలయాలను వాటి దర్శనం మహిమాన్వితమని నమ్మే జనమున్న ఆంధ్రప్రదేశ్‌లో ఆధ్యాత్మిక చింతన ఏమేరకు పెరుగుతోందో అర్థం చేసుకోవచ్చు. వైకుంఠ ఏకాదశినాడు తిరుమలలో ఆరుగురు, సింహాచలం చందనోత్సవం రోజున గోడకూలి ఏడుగురు, తాజా దుర్ఘటనలో 9మంది... ఇలా వరుస తొక్కిసలాటలు జరుగుతున్నా ఏలినవారు జాతీయ విపత్తు సంస్థ ఇలాంటి విషాద దుర్ఘటనల విషయంలో ఇచ్చిన సూచనలను ఎందుకు పాటించలేకపోతోందో అర్థంకాదు. ఆ దేవాలయం ప్రయివేటుది, అది ఉన్నట్లే తమకు తెలియదని దేవాదాయ పెద్దలు చెప్తున్నారంటే వారి నేతృత్వంలోని దేవాదాయశాఖ మొద్దునిద్ర పోతున్నట్లే అనుకోవాలి. అసలింతకన్నా ముందుగా భక్తులఆలోచన విధానం మారాలి. ఎలాగైనా దైవదర్శనం చేసేసుకోవాలనే ధోరణి మారాలి.ఇంత కాలం జరిగిన తొక్కిసలాటలో 79 శాతం విషాదాలు మతపరమైన కార్యక్రమాల్లోనే జరిగాయని అధ్యయనాలలో తేలిన అంశాలు. అలాంటివి జరిగినపుడు ప్రభుత్వ ఇతర విభాగాలు సమన్వయంతో తమ కనుసన్నల్లో నిర్వహిస్తే పూర్తి జవాబుదారీగా ఎలాంటి విషాదాంత ఘటనలు జరుగకుండా గట్టెక్కవచ్చు. అపుడే భక్తులకు పుణ్యానికి పుణ్యం, ప్రాణాలకు భద్రత ఉండగలదు.

మంచి పనులు చేయాలి గాని వాటి గురించి పగటి కలలు కంటూ కాలం వెళ్లబుచ్చకూడదు.



**చార్లెస్ కింగ్‌స్లే**

మంచివాడు కావాలంటే మంచి మనసు ఉండాలి. అది తనలో ఉండాలే తప్ప మరొకరు ఇచ్చేదికాదు.



**సెయింట్ అగస్టిన్**

# రాజకీయ ఉచ్చులో బిసి రిజర్వేషన్ బిల్లు!

*వెనుకబడిన తరగతుల (బీసీ) కులాలకు నలభై రెండు శాతం విద్యా, ఉద్యోగ, చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించే విధానానికి ప్రభుత్వం నాంది పలకడం ఆహ్వానించ తగ్గ పరిణామమే అయినా, న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా ఈ అంశంపై ఎలక్షన్ల ముందే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి అన్ని రాజకీయ పార్టీలు దృఢ సంకల్పంతో నలభై రెండు శాతం బీసీ రిజర్వేషన్ పెంపు అమలుపై ప్రత్యేక దృష్టి సారించి సమన్వయంతో పరస్పర సహకారంతో అన్ని వర్గాల భాగస్వామ్యంతో బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు చట్టసభల్లో ఆమోదం చేయించేందుకు ప్రక్రియనీ సాధ్యమైనంత త్వరగా చేపట్టాల్సి ఉంటుందనే వాదనలు బీసీ వర్గాల నుండి వినిపిస్తున్నాయి. కానీ ఈ అంశాన్ని రాజకీయ పార్టీలన్నీ తమకు అనుకూలంగా మలచుకోవాలనే ప్రయత్నం చేస్తే బిల్లు ఆమోదం ప్రక్రియలో కొంత ఆలస్యం జరగవచ్చునే భిన్న వాదనలు తెరపైకి వస్తున్నాయి. ఏమైనా రానున్న రోజుల్లో వెనుకబడిన తరగతులకు నలభైరెండు శాతం రిజర్వేషన్ కల్పించాలనే అంశం అన్నిరాజకీయ పార్టీలను ఏవిధంగా ప్రభావితం చేయగలదో వేచిచూడాల్సిందే.*

**దాడిశెట్టి శ్యామ్ కుమార్**

తెలంగాణ రాష్ట్రంలో వెనుక బడిన తరగతుల కులాలకు నలభై రెండు శాతం, రిజర్వేషన్ పై చేసిన ఆర్డినెన్స్ ప్రకియ, జీవో నెంబర్ తొమ్మిదితో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం న్యాయస్థానంలో చట్టపరమైన అవరోధాలతో ఎన్నికల నిర్వహణ ఆగిపోవడం, చివరకు బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు ఉభయ సభల ఆమోదం ద్వారానే సాధ్యం అనే చర్చ అన్ని వర్గాల్లో జోరుగా సాగుతుంది. బీసీలకు రిజర్వేషన్ పెంపు విషయమై క్షేత్రస్థాయిలో ఆచరణాత్మక అమలు విధానాన్ని తీసుకురావడానికి ప్రభుత్వం అన్ని పార్టీలు ఏక అభిప్రాయంతో రాజకీయాలకు అతీతంగా అసెంబ్లీలో నలభై రెండు శాతం వెనుకబడిన తరగతుల వర్గాల (బీసీ) వారికి రిజర్వేషన్లు కల్పించాలనే తీర్మానానికి మద్దతు ఇవ్వడం జరిగింది. అయితే తెలంగాణలో జరిగిన కులగణన సర్వే ఆధారంగా రాష్ట్రంలో బీసీ కులాలకు చట్టసభలతో పాటు విద్యా,ఉద్యోగ ,ఉపాధి అవకాశాలలో నలభై రెండు శాతం రిజర్వేషన్ కల్పించాలనే న్యాయ సమ్మతమైన విధానాన్ని అధిక శాతం అన్ని పార్టీల్లోని వివిధ సామాజిక వర్గం వారితో పాటు అగ్ర కులాల వారు సైతం తప్పనిసరియై న్యాయ సమ్మతమైన బీసీ రిజర్వేషన్ బిల్లుకు వత్తాసు పలకడం జరిగింది. ఎస్సీ ఎస్టీ మైనార్టీలు కూడా బీసీల ఆకాంక్షను సమర్థించాల్సి వచ్చింది. ఈ క్రమంలో బీసీల నలభై రెండు శాతం రిజర్వేషన్ అమలు బిల్లు అసెంబ్లీలో తీర్మానం తర్వాత అనుకున్న స్థాయిలో పురోగతి లేకపోవడంతో, తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ మండల పరిషత్, ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ ఎలక్షన్ల నిర్వహణలో బీసీల రిజర్వేషన్ పై ప్రభుత్వం తొమ్మిదో తేదీ నెంబర్ జీవోజారీ చేసినప్పటికీ కొందరు జీవోను సవాలు చేస్తూ సుప్రీంకోర్టు వరకు వెళ్లడం జరిగింది. సుప్రీంకోర్టులోనూ జీవోకు చెక్కెదురు కావడంతో బీసీ బిల్లు ఆమోద ప్రక్రియకు ఎంతకాలానికి మోక్షం లభిస్తుందో చూడాల్సిందే. అయితే ఈ అంశమై పార్టీలు పరస్పర విమర్శలు చేసుకోవడం వరకే పరిమితమైనట్టు అనిపిస్తుందని ,పార్లమెంట్ చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును రాజకీయాలకతీతంగా ఆమోదింప చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు చిత్తశుద్ధితో ప్రయత్నించాలనే అభిప్రాయాలు విభిన్న వర్గాలలో లేకపోలేదు. ప్రభుత్వం సదుద్దేశంతో చేసిన బీసీలకు నలభై రెండు శాతం రిజర్వేషన్ అమలు అంశంలో కొన్ని సందర్భాలలో పార్టీలు తమకు అనుకూలంగా మార్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాయా లేక విభిన్న రీతిలో వ్యవహరిస్తున్నాయా లేక కాలయాపన చేయడానికి ఈ వ్యవహారం నడుస్తుందా అనే సందేహాలు కలగక మానవు.అయితే దశాబ్దాల తరబడి తమ హక్కుల




కోసం పోరాడుతున్న బీసీల న్యాయ మైన రిజర్వేషన్ల డిమాండ్ను కనీసం ఆ డిమాండు మంచిదా, కాదా! వారు నిజంగానే అగ్రకులాల కంటే ఎక్కువ అసమానతలకు గురవుతున్నారా అనే చర్చకూడా కోర్టులు, అగ్రకులాలు, పార్లమెంటు చేయకపోవడం అంటే బీసీల పైన కేంద్రానికి ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుంది. ఇంత జరుగుతున్నా బీసీ రిజర్వేషన్లు అడిగిన పార్టీలపైన, వ్యక్తుల పైన మాటలతో ఎదురు దాడి చేయడం, రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడం, ఆ వ్యతిరేక భావాలను మొత్తం రిజర్వేషన్ల వ్యతిరేకులను రెచ్చగొట్టడం, కోర్టుల ద్వారా అడ్డుకోవడం దాన్ని మతానికి అన్వయించి రాజకీయ లబ్ధిపొందడం, కొన్ని పార్టీలకు మొదటి నుంచి వెన్నతో పెట్టిన విద్యనే. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి కులవ్యవస్థ ప్రాధాన్యత అధికమై ఉన్నప్పటికీ బీసీ సామాజిక వర్గాల ప్రజల జీవన విధానాలలో చెప్పుకోదగ్గ స్థాయిలో మార్పులు గోచరించ లేకపోవడం, విద్యా, ఉపాధి రంగాలలో వెనుకబాటు, చట్ట సభల్లో రాజ్యాధికారం దక్కిన సందర్భాలు చాలా అరుదుగా ఉండటం, ఆర్థికస్థితిగతులు చాలావరకు మెరుగైన స్థితిలో లేకపోవడం లాంటివి ఒక ఎత్తు అయితే ,సమా జంలో అధిక శాతం ఉన్న బీసీ సామాజిక వర్గం వారు ఎక్కువగా ఆర్థికంగా అభివృద్ధి చెందిన వర్గాలవారికి ఓటు బ్యాంకుగానే మిగిలి పోతున్నారా అనే సంశయం బీసీ వర్గాల్లో లేకపోలేదు. వెనుకబడిన కులాల ఆవశ్యకత అభివృద్ధి విధానాలను ఏర్పరచుకోవడానికి చట్టసభల్లో బీసీ వర్గాల ప్రాధాన్యత తగినంతగా లేకపోవడం చట్టసభల్లో అభివృద్ధి చెందిన వర్గాలకు చెందిన కొందరు వెనుకబడిన తరగతుల వర్గాల (బీసీ)వారికి కులాల వ్యవస్థలపై నిర్ణయాలు తీసుకో వలసి రావడం, వారి అభిప్రాయాల్ని అమలు చేసే విధా నాలే చట్టసభల్లో కనిపిస్తుండడం సర్వసాధారణమైపోతుం దనే భిన్న స్వరాలు బీసీ వర్గాల నుండి వినిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ వెనుకబడిన తరగతుల (బీసీ) కులాలకు నలభై రెండు శాతం విద్యా, ఉద్యోగ, చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించే విధానానికి ప్రభుత్వం నాంది పలకడం ఆహ్వానించ తగ్గ పరిణామమే అయినా, న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా ఈ అంశంపై ఎలక్షన్ల ముందే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి అన్ని రాజకీయ పార్టీలు దృఢ సంకల్పంతో నలభై రెండు శాతం బీసీ రిజర్వేషన్ పెంపుఅమలుపై ప్రత్యేక దృష్టి సారించి సమన్వయంతో పరస్పర సహకారంతో అన్ని వర్గాల భాగస్వామ్యంతో బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు చట్టసభల్లో ఆమోదం చేయించేందుకు ప్రక్రియనీ సాధ్యమైనంత త్వరగా చేపట్టాల్సి ఉంటుందనే వాదనలు బీసీ వర్గాల నుండి వినిపిస్తున్నాయి.కానీ ఈ అంశాన్ని రాజకీయ పార్టీలన్నీ తమకు అనుకూలంగా మలచుకోవాలనే ప్రయత్నం చేస్తే బిల్లు ఆమోదం ప్రక్రియలో కొంత ఆలస్యం జరగవచ్చునే భిన్న వాదనలు తెరపైకి వస్తున్నాయి. ఏమైనా రానున్నరోజుల్లో వెనుకబడినతరగతులకు నలభైరెండుశాతం రిజర్వేషన్ కల్పించాలనే అంశం అన్నిరాజకీయ పార్టీలను ఏవిధంగా ప్రభావితం చేయగలదో వేచిచూడాల్సిందే. •

# నైతిక విలువల పతనంతో అభివృద్ధి వినాశనం



**మేకిరి దామోదర్**

మనిషి జీవితానికి ఉన్నత లక్ష్యం ఉండాలి. తినడం, బతకడం, పోటీ పడటం ఇవే జీవితం కాదు. మనిషి పెరుగుదల అంటే శారీరకంగా కాదు, మానసికంగా, నైతికంగా ఆరోగ్యంగా, శాస్త్రీయంగా, ఆధ్యాత్మికంగా ఎదగడం. ఇదే భారతీయ సంస్కృతికి హృదయం.మన సంస్కృతి మనిషిని యంత్రంగా కాకుండా సమగ్ర వ్యక్తిత్వం గల మనిషిగా తీర్చిదిద్దే మార్గం చూపింది. మహాత్మాగాంధీ చూపిన మార్గం నైతికతతో కూడిన ప్రగతిశీల సమాజాన్ని నిలబెట్టే నిజమైన శక్తి. నేటి కాలంలో ఆ నైతిక విలువలే బలహీనపడ్డాయి. ఇలాంటి సమాజంలో శాంతి లేకపోతే ప్రజాస్వామ్యానికి బలం ఉండదు. శాంతి,ప్రజాస్వామ్యం రెండూ ఒకే నాణ్యానికి రెండు పార్శ్వాలు, ఒకటి లేకుండా ఇంకొకటి ఉండదు. మనిషికి కేవలం తిండి, వస్త్రం, నివాసం మాత్రమే కాదు సాంస్కృతిక,ఆధ్యాత్మిక మానవీయ విలువలూ అత్యవసరం. ఈ విలువలతోనే భారతదేశం ప్రపంచానికి దిశానిర్దేశం చేసింది. ఆంగ్లేయులు భారతదేశాన్ని విడిచి వెళ్ళడానికి కారణం మన సైనిక బలం కాదు, మన నైతిక బలం. నైతికతే అస్త్రం" అని మహాత్మా గాంధీ నిరూపించారు. ఆయన జీవితం సత్యం, అహింస, నిబద్ధత అనే మూడు మూలస్తంభాలపై నిర్మితమైంది. ఆనందం అనేది రెడీమేడ్ వస్తువు కాదు. అది మన ఆలోచన, మాట, ఆచరణ – ఈ మూడింటి సమన్వయం ఫలితంగా జరిగే అనుభూతి. అది మనలోని శాంతికి, సమాజంలోని సుస్థిరతకు పునాదిగా ఉంటుంది. కానీ నేటి ప్రజా జీవితంలో విలువలు బలహీనపడ్డాయి. కుల–మత తత్వాలు, హింస, అవినీతి, దురాశ సమాజాన్ని కుళ్లజేస్తున్నాయి. ఇలాంటి వాతావరణంలో మన దేశం సాంకేతికంగా ముందుకెళ్తున్నా, నైతికంగా వెనక్కి వెళ్తోంది. ఆధునిక సాంకేతికత ప్రగతికి తోడ్పడాలి,నేరాలకు కాదు. (ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025 ప్రకారం) దేశవ్యాప్తంగా ఫోరెన్సిక్ విభాగాల్లో సైంటిఫిక్ సిబ్బంది ఖాళీలు సగటున 50పైగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 40.5,తెలంగాణలో 91,హర్యానాలో 73, ఉత్తరప్రదేశ్‌లో 66, పశ్చిమబెంగాల్‌లో 69పోస్టులు ఖాళీగా ఉన్నాయి.




హింసలు, నేరాలు పెరుగుతున్న దేశంలో,ఈ స్థాయి నిర్లక్ష్యం తీవ్ర ఆందోళన కలిగించే విషయం. నేరాల విచారణలో కీలకమైన ఫోరెన్సిక్ నిపుణుల కొరతవల్ల అనేక కేసులు నిలిచిపోతున్నాయి. ఇది ప్రజలలో న్యాయ నమ్మకాన్ని దెబ్బ తీస్తుంది. ప్రభుత్వాలు వెంటనే ఈ ఖాళీలను భర్తీ చేయాలి. న్యాయం వేగంగా జరిగే వ్యవస్థను బలోపేతం చేయాలి. సమాజంలో మానవీయ విలువలు పెంపొందించకపోతే హింస పెరుగుతుంది. మనిషి ఎదగాలంటే ముందు ఆలోచనలో స్వచ్ఛత ఉండాలి. మనిషి పెరిగితే చాలదు, ఎదగాలి అంటే శరీరం కాదు, మనసు పెరగాలి, ఆలోచన విస్తరించాలి. ఎదగడం గర్వకారణం.ఎదిగినవారు విభిన్నంగా ఆలోచిస్తారు, నూతన మార్గాలను వెతుకుతారు. కాని నేటి సమాజంలో నాకెందుకు?" అనే నిర్లిప్తత మానవతను నశింపజేస్తోంది. ఇలాంటి ఆలోచనల వల్ల మనిషి ఎదగక ముందే వృద్ధుడవుతాడు. ఎవరో వస్తారు, ఏదో చేస్తారు" అని ఎదురుచూస్తూ జీవితాన్ని వృథా చేసేస్తాడు. కార్యసాధకుడు భయపడడు. భయానికి విరుగుడు – ఆత్మవిశ్వాసం. మంచి ఆలోచనలు, నిబద్ధతతో ముందుకు సాగడమే విజయానికి మార్గం. కవి శ్రీశ్రీ చెప్పినట్లుగా గాయం తెలియని శిల్పం లేదు,నిప్పు ఎరుగని ఖడ్గం లేదు. అదే జీవన సత్యం. జీవితంలో ఏదీ మన దగ్గరికి తానుగారాదు. శోధించి, సాధించాల్సిందే. మన ఆలోచనలే మన దిశను నిర్ణయిస్తాయి. క్రమబద్ధమైన, లోతైన ఆలోచనలు మన జ్ఞానాన్ని, మానసిక ధైర్యాన్ని పెంచుతాయి.మంచి ఆలోచనలు మంచి ఫలితాలు తెస్తాయి. చెడు ఆలోచనలు చెడు ఫలితాలు. మనిషి ఎలా ఆలోచిస్తాడో అలాగే అవుతాడు. ఆలోచన శుద్ధి మనసుకు శాంతి, జీవితానికి స్పష్టత, విజయానికి బాట. స్వార్థం, అత్యాశలను తగ్గిస్తే మనిషి నిజమైన ఆనందాన్ని అనుభవిస్తాడు అని పాశ్చాత్య జ్ఞానులు చెప్పిన మాట శాశ్వత సత్యం. డబ్బు మనిషి చేతిలో ఉండాలి, మనిషి డబ్బు చేతిలో కాదు.మనిషి ఎదుగుదల అంటే ఉద్యోగం, పదవి,డబ్బు కాదు.అది నైతికతతో కూడిన ఆలోచన, ఆచరణ, సేవా భావం, సామాజిక బాధ్యత. ఎదిగిన వాడు తనతోపాటు సమాజాన్ని కూడా ఎదిగించాలి. ఆలోచనలో సత్ప్రవర్తన,జీవితంలో నిబద్ధత ఇవే నిజమైన వ్యక్తిత్వ సూచికలు. మనిషి పెరిగితే ముసలివాడు అవుతాడు, ఎదిగితే సమగ్ర వ్యక్తిత్వం గల మనిషి అవుతాడు. ఎదిగిన మనసు, నిబద్ధతతో కూడిన ఆలోచనలతోపాటూ నాయకత్వ స్థానాల్లో ఉన్న పాలకులు చాలా పాత్రలు పోషించాల్సి ఉంటుంది.రోజువారి బాధ్యతలతోపాటు ముఖ్యంగా చేయాల్సినవి రెండుఉన్నాయి.ఒకటి దేశ సమగ్ర అభివృద్ధికి,సమ్మిళిత ప్రగతికి వ్యూహరచన. రెండవది ఆరోగ్యవంతమైన, చైతన్యవంతమైన సమాజాన్ని ప్రోత్సహిస్తూ రెండోతరం నాయకులను తయారు చేయడం.ఇవే మన దేశానికి దిశానిర్దేశం. •

# ప్రజావాక్కు



## మాజీ క్రికెటర్‌కు మంత్రి పదవా?

రాజకీయ నాయకుడిగా అవతారమెత్తిన భారత మాజీ క్రికెట్ కెప్టెన్అజారుద్దీన్ గతంలో జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెసు తరపున పోటీచేసి బి.ఆర్.ఎస్. అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. ఇప్పుడాయన ఎమ్.ఎల్.సి. కూడా కాదు. కాని ఆయనకు ఏకంగా రాష్ట్ర కాబినెట్‌లో మంత్రి పదవిని అర్జెంటుగా కట్టబెట్టారు. ఇందుకు కారణం జూబ్లీ హిల్స్‌కు రేపు జరిగబోయే ఉపఎన్నికల్లో అధికంగా ఉన్న ముస్లిం, క్రికెట్ అభిమానుల ఓట్లను ఆకర్షించి అధికార పార్టీ ప్రతినిధిని ఏలాగైనా గెలిపించాలనే తాపత్రయంతో అజహరుద్దీన్‌కు మంత్రి పదవిని ఇచ్చారనే విషయం అర్థంకానిది కాదు. ఏ పార్టీ ఎత్తుగడలు వారివి. చూద్దాం ఓటర్లు ఏం నిర్ణయిస్తారో!

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## 12వ పీఆర్సీ కమిషన్ ప్రకటించాలి

కేంద్ర ప్రభుత్వం ఒకటి జనవరి 2026వ సంవత్సరం నుంచి అమలు కాబోయే కేంద్రప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల 8వ పే రివిజన్ కమిషన్‌కు చైర్మన్‌గా సుప్రీంకోర్టు మాజీ జడ్జిఅయిన రంజనా ప్రకాష్ దేశాయ్ గారిని నియమించడం జరిగింది. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒకటి జూలై 2023నుండి అమలుకావలసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల 12వ పేరివిజన్ కమిషన్‌కు చైర్మన్‌ను ఇప్పటివరకు నియమించలేదు. అయితే 12 జూలై2023న గతప్రభుత్వం డాక్టర్ మన్మోహన్ సింగ్‌ను 12వ పేరివిజన్ కమిషన్కు చైర్మన్‌గా నియమించినారు.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## పర్యవేక్షణ తప్పనిసరి

ఇప్పటి కాలంలో చిన్న పిల్లల చేతుల్లో కూడా మొబైల్ ఫోన్లు కనిపిస్తున్నాయి. చదువుకోడానికి, ఆటల కోసం అనిమొదలైన ఈఅలవాటు క్రమంగా హానికరంగా మారుతోంది. ఎక్కువసేపు మొబైల్ వాడడం వల్ల కంటి చూపు తగ్గిపోవడం, నిద్ర సరిగా లేకపోవడం, శారీరక చలనం తగ్గిపోవడం జరుగుతోంది. మొబైల్ గేమ్స్, వీడియోలతో సమయం వృథా అవ్వడంతో చదువుపై దృష్టి తగ్గిపోతోంది. స్నేహితులతో ఆడుకోవడం, మాట్లాడడం తగ్గి పిల్లలు ఒంటరిగా మారుతున్నారు. కొన్ని సార్లు అనుచితమైన కంటెంట్ చూసే ప్రమాదం కూడా ఉంది.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## ఎన్నికల ప్రక్రియ అంతా మోసమేనా?

బీహార్ ఓటరు జాబితా సమగ్ర సవరణలో భారీగా ఓట్లను తొలగించి వాటి స్థానంలో తమకు అనుకూలంగా ఓటు వేసే వారి పేర్లు చేర్చారని బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తీరాలనే ఉద్దేశ్యంతో పద్ధతి పాడు లేకుండా సర్ కార్యక్రమాన్ని చేపట్టారని ఈ ఓటరు జాబితా సవరణ పచ్చి మోసమని విపక్ష పార్టీలు పెద్దఎత్తున ఆందోళనలు చేస్తున్నాయి. ఇదిలా ఉంటే కర్ణాటకలోని మహాదేవ్‌పురం లోక్‌సభ స్థానంలో కూడా ఏదో గోల్‌మాల్ చేసి బిజెపి తన అభ్యర్థిని గెలిపించుకుందని నిరూపించడానికి తన వద్ద బలమైన సాక్ష్యం ఉందని రాహుల్‌గాంధీ ఎంతగా చెబుతున్నా పట్టించుకోవడం లేదు.

- ఎం. శ్రీనివాస్, హైదరాబాద్

## పట్టణీకరణతో వేగంగా ఎదుగుతున్న రాష్ట్రం

సేవల రంగంలో తెలంగాణ కర్ణాటకను అధిగమించడం రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలిచింది. హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుని రాష్ట్రంవేగంగా పట్టణీకరణ దిశగా పయనించడంతో సేవల రంగం విస్తృతంగా అభివృద్ధి చెందుతోంది. నిపుణులఅభిప్రాయం ప్రకారం,ఐటీ,ఫైనాన్స్, విద్య, ఆరోగ్యం, రియల్ ఎస్టేట్ వంటి విభాగాల్లో తెలంగాణ సాధించిన పురోగతి దేశంలోనే ఆదర్శప్రాయమని చెప్పవచ్చు. ప్రభుత్వం చేపట్టిన మౌలిక సదుపాయాల విస్తరణ, పరిశ్రమల ప్రోత్సాహక విధానాలు, డిజిటల్ ఇన్నోవేషన్‌కు ఇచ్చిన ప్రాధాన్యం ఈ అభివృద్ధికి ప్రధాన బలాలుగా నిలిచాయి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## గ్రామీణ వ్యవస్థలోనే భారతదేశ ఆత్మ


ఎన్ని శాస్త్ర సాంకేతిక పద్ధతులు వచ్చినా భారత దేశం ఆత్మ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలలోనే ఉంది. తెలంగాణను సీడ్ హబ్‌గా తయారు చేయొచ్చు. అందుకే ఇప్పుడు గ్రామాలలో వివిధ పంటల విత్తనాలను పండించి కంపెనీలకు అమ్ముతున్నారు. ఇది ఒక రకంగా తెలంగాణ రైతులలో వచ్చిన అవగాహన ఫలితం. అయితే ఒక్క తెలంగాణకు మాత్రమే ఎందుకు పరిమితం కావాలి.భూ పరివేష్టిత రాష్ట్రాలకు ఉండే సౌలభ్యం మూలంగా కూడా ఈ ప్రణాళిక అమలు అవసరం. ఎర్ర చెక్క భూములు కూరగాయల సాగుకి పండ్ల తోటల సాగుకు ఇథోధికంగా అవకాశం ఉంటుంది కాబట్టి దానిని ఉపయోగించుకొని ఆ దిశగా కేంద్రం ప్రణాళికలు వేయాలి.

-భారత అవినాష్,జనగామ

# సముద్ర గర్భానికి సాంకేతిక పురోగతి

**డి. మోహన రావు**

భారతదేశ వైజ్ఞానిక ఆకాంక్షలు అంతరిక్షానికే పరిమితం కాకుండా ఇప్పుడు మహాసముద్రాల అట్టడుగున ఉన్న అగాధాలను కూడా ఛేదిస్తున్నాయి. ఇటీవల ఇండోఫ్రెంచ్ సహకారంలో భాగంగా ఇద్దరు భారతీయ శాస్త్రవేత్తలు అట్లాంటిక్ మహాసముద్రంలో 5,000 మీటర్ల లోతుకు విజయవంతంగా ప్రయాణించారు. ఈ చారిత్రక విజయం దేశ వ్యూహాత్మక, శాస్త్రీయ, ఆర్థిక భవిష్యత్తుకు కొత్త ద్వారాలు తెరిచింది. గతంలో ఇస్రో చంద్రయాన్, గగన్‌యాన్ వంటి మిషన్లతో అంతర్జాతీయ వేదికపై తన సత్తాను నిరూపించుకోగా ఇప్పుడు మన దేశం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ వంటి సంస్థల ద్వారా సముద్ర పరిశోధనలో తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది. దశాబ్దాలుగా లోతైన సముద్ర అన్వేషణ అనేది అమెరికా,రష్యా, ఫ్రాన్స్, చైనా, జపాన్ వంటి కొన్ని అగ్రశ్రేణి దేశాల ఆధిపత్యంలో ఉంది. ఈ దేశాలు మాత్రమే సముద్రాల క్లిష్టమైన వాతావరణాన్ని తట్టుకోగల అధునాతన సాంకేతికతను కలిగి ఉన్నాయి. లోతైన సముద్రంలో ఉండే అధిక పీడనం, శీతల ఉష్ణోగ్రతలు, పూర్తి చీకటి వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి అత్యాధునిక డిజైన్, బలమైన మెటీరియల్స్ అవసరం. ఈ నేపథ్యంలో, భారత శాస్త్రవేత్తలు సాధించిన విజయం ఒక ముఖ్యమైన మైలురాయి. ఈ ఘనత మనదేశం ఈ అగ్రశ్రేణి దేశాల సరసన నిలవగలదని నిరూపించింది. ఇది కేవలం సాంకేతిక విజయం మాత్రమే కాకుండా, దేశ దీర్ఘకాలిక వ్యూహాత్మక దార్శనికతకు ఒక సంకేతం. భూమి ఉపరితలంలో ఉన్న దాదాపు 70శాతం సముద్రమే అయినా అందులో 5 శాతం కంటే తక్కువ భాగాన్ని మాత్రమేమనం పూర్తిగా అన్వేషించాం. ఈలోతైన సముద్రాలు అపారమైన ఖనిజ వనరులకు నిలయాలు. వీటిలో ముఖ్యమైనవి చూస్తే మొదటివి ఈ బంగాళాదుంప ఆకారపు ఖనిజాలు నికెల్, కోబాల్ట్, రాగి మాంగనీస్‌లను కలిగి ఉంటాయి. ఇవి ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీకి, పునరుత్పాదక ఇంధన సాంకేతికతకు అత్యంత అవసరం. రెండోది హైడ్రో థర్మల్ సల్ఫైడ్‌లు. ఇవి బంగారం, వెండి, రాగి, ఇతర లోహాలతో కూడిన ఖనిజాలు. ఇవి సముద్ర అడుగున ఉన్న అగ్నిపర్వతాల వద్ద ఏర్పడతాయి. చివరవి రేర్ ఎర్త్ మెటల్స్. ఇవి స్మార్ట్‌ఫోన్‌లు, కంప్యూటర్లు, రక్షణ రంగ పరికరాల తయారీలో కీలకమైనవి. భవిష్యత్తులో ఈ ఖనిజాల కోసం దేశాల మధ్య పోటీ తీవ్రం కానుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఈ వనరుల ప్రాముఖ్యత పెరుగుతున్నదృష్ట్యా,వాటిపై స్వయం ప్రతిపత్తిని సాధించడం మనదేశ జాతీయ భద్రతకు, ఆర్థికాభివృద్ధికి అత్యంత కీలకం. ఈ లక్ష్యాలను సాధించడానికి ఈ అన్వేషణలు ఒక పునాది వేస్తాయి. భారతదేశం ఇప్పటికే ఇంటర్నేషనల్ సీబెడ్ అథారిటీ ద్వారా మధ్య హిందూ మహాసముద్రంలో 75,000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఒక మైనింగ్ సైట్‌ను కేటాయించుకుంది. ఈ సైట్‌ను



సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి, లోతైన సముద్ర అన్వేషణ, మైనింగ్ సాంకేతికతలను అభివృద్ధి చేయడం తప్పనిసరి. ఈ చారిత్రక ఘనత సాధించడంలో ఫ్రాన్స్‌తో ఉన్న భాగస్వామ్యం చాలా ముఖ్యమైనది. ఫ్రెంచ్ సబ్‌మెర్సిబుల్ సహకారంతో లోతుకు వెళ్లడం, భారతీయ శాస్త్రవేత్తలకు క్లిష్టమైన డీప్‌సీ ఆపరేషన్లలో విలువైన అనుభవాన్ని అందించింది. ఈ సహకారం మన శాస్త్రవేత్తలకు నైపుణ్యాన్ని అందించడమే కాకుండా మన స్వదేశీ ప్రాజెక్టు అయిన మత్స్య6000 సబ్‌మెర్సిబుల్ అభివృద్ధికి కూడా ఉపయోగపడింది. మత్స్య6000 అనేది ఆరు వేల మీటర్ల లోతుకు ప్రయాణించి ముగ్గురు వ్యక్తులను తీసుకెళ్లగల ఒక మానవసహిత సబ్‌మెర్సిబుల్. ఇది భారతదేశ 'సముద్రయాన్' ప్రాజెక్ట్‌లో ఒక కీలకమైన భాగం. దాని తయారీలో కీలకమైన భాగాలు, అంటే టైటానియం అలాయ్ హ్యూమన్ స్పియర్ (అత్యంత పీడనాన్ని తట్టుకునే గట్టి గోళం) అధునాతన నేవిగేషన్ వ్యవస్థలు ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్నాయి. భారత ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను వేగవంతం చేయడానికి, దానిని 2026 నాటికి పూర్తి చేయడానికి ప్రయత్నిస్తోంది. ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే, అమెరికా, రష్యా, చైనా, జపాన్, ఫ్రాన్స్‌వంటి దేశాల సరసన భారతదేశం నిలుస్తుంది. ఇది కేవలం ఒక సాంకేతిక విజయం మాత్రమే కాకుండా దేశ ఇంజనీరింగ్, పరిశోధనా సామర్థ్యాలకు ఒక గొప్ప నిదర్శనం. సముద్ర భద్రత, లోతైన సముద్ర పరిశోధన కేవలం ఆర్థిక ప్రయోజనాలకు మాత్రమే పరిమితం కాదు. ఇది మనదేశానికి వ్యూహాత్మక భద్రత పరంగా కూడా చాలా ముఖ్యం. భవిష్యత్తులో దేశాల మధ్య లోతైన సముద్రంలో గెరిల్లా యుద్ధాలు జరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సముద్ర గర్భంలో దేశాలు కమ్యూనికేషన్ కేబుళ్లను, పైప్‌లైన్‌లను ఇతర నిర్మాణాలను దెబ్బతీసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో,లోతైన సముద్ర పరిశోధనలో మనదేశ సామర్థ్యం పెంపొందించడం దేశ భద్రతకు అత్యంత అవసరం. ఈ చారిత్రక ఘనత కేవలం ఒక ఆరంభం మాత్రమే. ఇది భవిష్యత్తు కోసం ఒక వ్యూహాత్మక పెట్టుబడి. ఈ విజయాన్ని ఒక ఉత్ప్రేరకంగా ఉపయోగించుకుని, భారతదేశం కొన్ని చర్యలను తీసుకోవాలి. అవి మత్స్య6000 ప్రాజెక్ట్‌కు పూర్తి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా దీనిని ఒక జాతీయ ప్రాధాన్యత కలిగిన మిషన్‌గా పరిగణించి, నిధులు,సాంకేతిక మానవ వనరులను కేటాయించాలి. ఈ ప్రాజెక్టును వేగవంతం చేయడం ద్వారా ప్రపంచ దేశాలకు మనం ఈ రంగంలో ఎంత సీరియస్‌గా ఉన్నామో నిరూపించుకోవచ్చు. కేవలం ప్రభుత్వ సంస్థలపైనే ఆధారపడకుండా, లోతైన సముద్ర పరిశోధనలో ప్రైవేట్ కంపెనీల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలి. లోతైన సముద్ర మైనింగ్ కార్యకలాపాలు ప్రారంభించే ముందు పర్యావరణానికి ఎటువంటి హాని కలగకుండా చూడాలి. పర్యావరణ పరిరక్షణలో ఒక ప్రపంచ ఆదర్శంగా నిలవాలి. ఈ చారిత్రక ఘనత భారతదేశం సంకల్పానికి, దూరదృష్టికి నిదర్శనం. చంద్రునిపై కాలు మోపిన తర్వాత, మనం ఇప్పుడు సముద్ర గర్భంలో ఉన్న నిధులను అన్వేషించడానికి సిద్ధం గా ఉన్నాం. ఈ విజయం భారతదేశాన్ని ఒక సాంకేతిక శక్తిగా మాత్రమే కాకుండా, భవిష్యత్తులో ప్రపంచ ఆర్థ పర్యావరణ విధానాలను రూపొందించే ఒక నాయకత్వ స్థానంలో నిలబెడుతుంది. •

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# కోలుకోలేని కాంగ్రెస్, పాక్



## ఆర్జేడి జంగిల్‌రాజ్, కాంగ్రెస్ సిక్కుల ఊచకోత

### బీహార్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

### పాట్నాలో ప్రధాని మెగా రోడ్‌షో

**నవడ, నవంబరు 2:** భారత్‌ను దొంగదెబ్బ తీయడానికి యత్నించిన పాకిస్తాన్‌కు ఆపరేషన్ సిందూర్‌తో గట్టి గుణపాఠం చెప్పామని, ఆ రోజు భారత సైన్యం చూపిన షాక్ నుంచి అటు పాకిస్తాన్, ఇటు కాంగ్రెస్ ఇప్పటిదాకా కోలుకోలేక పోయాయని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ధ్వజమెత్తారు. పాకిస్థాన్‌లో ఆపరేషన్ సిందూర్ జరుగుతున్న వేళ, భారత్‌లో కాంగ్రెస్‌ను నడిపే కుటుంబీకులు నిద్రలేని రాత్రులను గడిపారని ఆయన ఆరోపించారు. పాక్ గడ్డపై ఉన్న ఉగ్రవాదులను అంతం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారమే ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించామన్నారు. ఆ సైనిక చర్యను చూసి యావత్ భారతావని గర్వించిందని పేర్కొన్నారు.

ఆదివారం నవడ జిల్లాలో నిర్వహించిన ఎన్నికల సభలో ప్రధాని మోడీ మాట్లాడుతూ, జంగిల్ రాజ్ అన గానే బీహార్‌లో సాగిన ఆర్‌జెడి పాలన గుర్తుకొ స్తుందన్నారు. అలాగే సిక్కుల నరమేధం అనగానే కాంగ్రెస్ పార్టీ గుర్తుకొస్తుందన్నారు. ఆర్‌జెడి, కాంగ్రెస్‌పార్టీలు కుటుంబపార్టీలని, వాళ్ల స్వలా భంకోసమే పనిచేస్తుంటాయని మోడీ దుయ్య బట్టారు. కాంగ్రెస్ తలకు నాటు తుపాకీని గురి పెట్టి మహాకూటమి సిఎం అభ్యర్థిత్వాన్ని ఆర్‌జెడి దక్కించుకుందని తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రతిపక్ష కూటమి సిఎం అభ్యర్థిగా తేజస్వి యాదవ్‌ను గుర్తించేందుకు కాంగ్రెస్‌కు అస్సలు ఇష్టంలేదని, ఈ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, ఆర్‌జెడి పార్టీలు పరస్పరం కీచులాడుకుంటాయన్నారు. ఇండియా కూటమి పార్టీలు బీహార్‌కు మేలు చేయలేవు. ఎన్‌డిఏ కూటమి మళ్లీ రికార్డు విజయాన్ని నమోదు చేసుకుని అధికారంలోకి వస్తున్నారు. వికసిత బీహార్ కోసం పనిచేస్తామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. బీహార్‌లో దాక్కున్న చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ రాష్ట్రంలో యాత్ర నిర్వహించారని విమర్శలు గుప్పించారు. చొరబాటుదారులను బీహార్ నుంచి తరిమికొట్టాల్సిందే. లేదంటే బీహారీల వనరులను వాళ్లు కబళిస్తారని అన్నారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం సాయంత్రం పాట్నాలో మెగా రోడ్‌షో నిర్వహించారు. ఈ రోడ్‌షోలో ప్రధాని మోడీతోపాటు బీహార్ బిజెపి అధ్యక్షుడు దిలీప్ జైశ్వాల్, పాట్నా సాహిబ్ ఎంపీ రవిశంకర్ ప్రసాద్, కేంద్ర మంత్రి, జెడియు నేత రాజీవ్ రంజన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## నిరంతర అనిశ్చితి సృష్టించాలనే భారత్ మాపై కుట్రలు

### పాక్ రక్షణమంత్రి క్వాజా ఆసిఫ్ ఆరోపణలు

**లాహోర్, నవంబరు 2:** నిరంతరం ఘర్షణలు సృష్టిస్తూ తమను తమ దేశాన్ని ఎప్పుడూ నిరంతరం ఆందోళనకు గురిచేసే కుట్ర వ్యూహాలను భారత్ అనుసరిస్తోందని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఆరోపించారు. అఫ్ఘానిస్థాన్‌తో పాకిస్థాన్ ఘర్షణలు, సరిహద్దుల్లో పరస్పర దాడుల నేపథ్యంలో భారత్‌పై ఆసిఫ్ ఈ నిందలు వేసారు. అదేవిధంగా అఫ్ఘాన్‌తో తాజా ఘర్షణలు ఆపేందుకు ఖతార్, టర్కీ చేస్తున్న మధ్యవర్తిత్వ ప్రయత్నాలు ఆశాజనకంగా ఉన్నాయని ఖవాజా అన్నారు. అయితే తూర్పు, పశ్చిమ సరిహద్దుల ఘర్షణల్లో తాము నిమగ్నమయ్యేలా భారత్ ప్రణాళికలు రచిస్తోందని ఆరోపించారు. అఫ్ఘాన్ ఘర్షణలు, ఆపరేషన్ సింధూర్‌ను ప్రస్తావిస్తూ ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అఫ్ఘానిస్థాన్ మాజీ అధ్యక్షుడు అష్రఫ్ ఘనీ కాలం నుంచి భారత్ తమపై పరోక్ష యుద్ధం చేస్తోందని ఆరోపించారు. దీనికి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. అవసరమైతే వాటిని బయట పెడతామన్నారు. ఇంతకుముందు కూడా భారత్ తరఫున అఫ్ఘాన్ పరోక్ష యుద్ధం చేస్తోందంటూ ఆసిఫ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. తమ దేశంలో అఫ్ఘాన్ వాసులు అక్రమంగా ఉండటాన్ని పాక్ అంతర్జాతీయ స్థాయిలో లేవనెత్తిందని ఆసిఫ్ పేర్కొన్నారు. అఫ్ఘాన్ నుంచి ఏదైనా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు జరిగితే దానికి ఆ దేశమే జవాబుదారీగా ఉంచే నిబంధనలు చర్చల్లో ఉన్నాయన్నారు. తమవైపు నుంచి ఎలాంటి శత్రు కార్యకలాపాలు జరగడం లేదన్నారు. అఫ్ఘానిస్థానే కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇటీవల పాక్‌అఫ్ఘాన్ సరిహద్దుల్లో నెలకొన్న ఘర్షణల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత క్షీణించాయి. ఈ క్రమంలో కాల్పుల విరమణ కొనసాగింపునకు రెండు దేశాలు ఇటీవల అంగీకరించాయి. సయోధ్య కుదిర్చేందుకు టర్కీ, ఖతార్‌లు ప్రయత్నిస్తున్నాయి.

### మొకామా హత్య కేసు

## జెడియు అభ్యర్థి అరెస్టు అనంత్ సింగ్‌కు 14 రోజుల రిమాండ్

### ఎన్నికల అధికారులపై ఇసి వేటు



**పాట్నా, నవంబరు 2:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ మొకామాలో జరిగిన జన్ సురాజ్ పార్టీ మద్దతుదారు దులార్‌చంద్ యాదవ్ హత్య కేసులో జెడియు అభ్యర్థి అనంత్ సింగ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అనంత్ సింగ్‌తో మరో ఇద్దరిని పాట్నా పోలీసులు ఆయన నివాసంలో ఆదివారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. హత్యకు గురైన దులార్‌చంద్ యాదవ్‌తో ఘర్షణ పడింది జేడీయూ అభ్యర్థి అనంత్ సింగ్ మద్దతుదారులని పోలీసులు నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే అనంత్ సింగ్‌తో పాటు అతని సహచరులు మాణికాంత్ ఠాకూర్, రంజీత్ రామ్ కూడా అరెస్టు చేసినట్లు పట్నా ఎస్ఎస్‌పీ కార్తికేయ కె.శర్మ తెలిపారు. ముగ్గురిని స్థానిక కోర్టులో హాజరుపరచగా, 14రోజుల రిమాండ్ విధించింది. మరోవైపు దులార్‌చంద్ యాదవ్ హత్యకు తనకు ఎలాంటి సంబంధం లేదని జెడియు అభ్యర్థి అనంత్ సింగ్ తెలిపారు. ఆర్‌జెడి అభ్యర్థి వీణా దేవి భర్త, మాజీ ఎంపీ సూరజ్ భాన్ సింగ్‌పై తనకు అనుమానాలున్నాయని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా జన సూరాజ్ పార్టీ మద్దతుదారుడు హత్యపై కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది.

## భారతీయుల కోసమే ట్రంప్ కఠిన వీసా నిబంధనలు



**వాషింగ్టన్, నవంబరు 2:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక వలస విధానాలపై తన కఠిన వైఖరిని మరింత పెంచుతున్నారు. అమెరికన్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ పేరుతో ఆయన తీసుకుంటున్న వరుస నిర్ణయాలు అమెరికాలోని భారతీయ విద్యార్థులు, వృత్తి నిపుణులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. గత రెండు నెలల్లో ట్రంప్ సర్కార్ ప్రవేశపెట్టిన మూడు కీలక మార్పులు భారతీయ సమాజంలో ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ఎంప్లాయ్‌మెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ (ఈఏడీ) ఆటోమేటిక్ రెన్యువల్‌ను రద్దు చేయడం, హెచ్1బీ వీసా ఫీజును భారీగా పెంచడం, గ్రీన్ కార్డుదారులకు పౌరసత్వ పరీక్షను కఠినతరం చేయడం వంటివి ఇప్పటికే ప్రకటించారు. ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) గతనెల 30 నుంచి ఈఏడీల ఆటోమేటిక్ రెన్యువల్ విధానాన్ని ఆకస్మికంగా నిలిపివేసింది. గతంలో ఈఏడీ రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకుంటే, ఆ ప్రక్రియ పూర్తయ్యే వరకు పాత పర్మిట్‌పైనే ఉద్యోగం చేసుకునే వెసులుబాటు ఉండేది. కానీ కొత్త నిబంధన ప్రకారం ప్రతి రెన్యువల్‌కు మళ్లీ కొత్తగా క్షుణ్ణంగా పరిశీలన జరిపాకే అనుమతి ఇస్తారు. సాధారణంగా ఈఏడీ రెన్యువల్ ప్రక్రియకు 7 నుంచి 10 నెలల సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో ఆటోమేటిక్ రెన్యువల్ లేకపోవడంతో హెచ్1బీ వీసాదారుల జీవిత భాగస్వాములు, ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ)పై ఉన్న ఎఫ్1 విద్యార్థులు వంటి వేలాది మంది భారతీయులు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఇమ్మిగ్రేషన్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. సెప్టెంబరు 19న ట్రంప్ సర్కార్ హెచ్1బి వీసాలపై కొత్త వార్షిక ఫీజును ప్రకటించింది. కొత్తగా హెచ్1బీ వీసా కోసం దరఖాస్తు చేసుకునే సంస్థలు ప్రతి ఉద్యోగికి ఏటా లక్ష డాలర్లు (సుమారు రూ. 88 లక్షలు) చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఫీజును ఉద్యోగికాకుండా, ఉద్యోగం ఇచ్చే సంస్థే చెల్లించాలి. అయితే ఈ ఏడాది సెప్టెంబరు21, 2025 నాటికి ఇప్పటికే అమెరికాలో ఉన్నవారికి, దేశంలోనే ఉండి వీసా స్టేటస్ మార్చుకునేవారికి (ఉదాహరణకు, ఎఫ్1నుంచి హెచ్1బీ) ఈ నిబంధన వర్తించదని యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) స్పష్టం చేసింది. హెచ్1బీ వీసాల్లో 70 శాతం పొందుతున్న భారతీయులపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఫీజుల పెంపుతో వాల్‌మార్ట్ వంటి దిగ్గజ సంస్థలు హెచ్1బీవీసా అవసరమైన అభ్యర్థుల నియామకాలను తాత్కాలికంగా నిలిపివేశాయి. గ్రీన్ కార్డు హోల్డర్లు అమెరికా పౌరసత్వం పొందాలంటే ఎదుర్కోవాల్సిన పౌరశాస్త్ర పరీక్షను కూడా ట్రంప్ ప్రభుత్వం మరింత కఠినతరం చేసింది. గతనెల 20 నుంచి అమల్లోకి వచ్చిన ఈ కొత్త విధానంలో, దరఖాస్తుదారులు 128 ప్రశ్నల నుంచి ఎంపిక చేసిన 20 ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలి. ఇందులో కనీసం 12 ప్రశ్నలకు సరైన సమాధానం ఇస్తేనే ఉత్తీర్ణులవుతారు. గతంలో ఈ పరీక్షలో 10ప్రశ్నలకు 6 సరైన సమాధానాలు చెబితేసరిపోయేది. దీంతో పాటు, దరఖాస్తుదారుల 'నైతిక ప్రవర్తన'పై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తారని తెలుస్తోంది. ఈ పరిణామాలు అమెరికాలోని భారతీయ సమాజంలో భవిష్యత్తుపై తీవ్ర అనిశ్చితిని, ఆందోళనను సృష్టిస్తున్నాయి. వలసలను నియంత్రించాలనే లక్ష్యంతో ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు భారతీయ వృత్తి నిపుణులకు కొత్త సవాళ్లను విసురుతున్నాయి.

## పాక్ సాయంతో నాపై అమెరికా కుట్ర

### బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా



**న్యూఢిల్లీ, నవంబరు 2:** బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా దేశం విడిచి వెళ్ళిన తర్వాత తొలిసారిగా తన మౌనం వీడారు. దేశంలో తనకు వ్యతిరేకంగా జరిగిన విద్యార్థుల నిరసనలు అమెరికా కుట్రపన్ని పాకిస్తాన్ నిర్వహించిన ఉగ్రవాద దాడి అని షేక్ హసీనా అన్నారు. గత సంవత్సరం జూలై,ఆగస్టులో జరిగిన సంఘటనలు తనను అధికారం నుండి తొలగించే లక్ష్యంతో జరిగిన విదేశీ కుట్రలో భాగమని హసీనా అన్నారు. దీనిని విప్లవం అని పిలవకండి, ఇది బంగ్లాదేశ్‌పై జరిగిన ఉగ్రవాద దాడి, అమెరికా ప్లాన్ చేసి పాకిస్తాన్ చేతులమీదుగా అమలు చేసింది. విద్యార్థుల తిరుగుబాటుగా చిత్రీకరించారు. ఇది అధికారం నుండి తొలగించడానికి జరిగింది. ప్రభుత్వంపై నిందలు వేసిన హత్యలను పోలీసులు చేయలేదు, ఉగ్రవాదులు చేశారు, ప్రజలను రెచ్చగొట్టారని షేక్ హసీనా సంచలన ఆరోపణలు చేశారు. బంగాళాఖాతంలోని వ్యూహాత్మక సెయింట్ మార్టిన్ ద్వీపాన్ని తమ ఆధీనంలోకి తీసుకోవాలని కోరుకునే అమెరికన్ల ఆదేశం మేరకు నోబెల్ గ్రహీత ముహమ్మద్ యూనస్ తనను అధికారం నుండి తొలగించడానికి కుట్ర పన్నారని హసీనా నేరుగా ఆరోపించింది. దీని వెనుక ఉన్న అసలు వ్యక్తి ఎవరో తెలుసా? అది యూనస్. అమెరికన్లు సెయింట్ మార్టిన్ ద్వీపాన్ని అమెరికా కోరుకున్నారు. అందుకు అంగీకరించి ఉంటే, వారు అధికారం నుండి తొలగించేవారు కాదు. కానీ దేశాన్ని అమ్మడానికి నిరాకరించానని హసీనా అన్నారు. అమెరికన్ల ఆదేశం మేరకు యూనస్ గత ఏడాది జూలై ,ఆగస్టులో బంగ్లాదేశ్‌పై ఉగ్రవాద దాడులకు ప్రణాళిక రూపొందించాడు. నిధులు సమకూర్చాడు. అమలు చేశాడు. అతను తన సొంత ఆశయాల కోసం తన సొంత దేశాన్ని నాశనం చేసుకున్న దేశద్రోహి అని ఆరోపించారు. పాకిస్తాన్‌లోని అతివాద శక్తులు బంగ్లాదేశ్‌లోని ఉగ్రవాద నెట్‌వర్క్‌లకు చాలా కాలంగా మద్దతు ఇస్తున్నాయని 1971 నుండి కొనసాగుతున్న జోక్యం ఇదేనని హసీనా ఆరోపించారు. ఇదిలావుంటే, హసీనా దేశం విడిచి వెళ్ళిన తర్వాత, మొహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం అవామీ లీగ్ కార్యకలాపాలను నిలిపివేసింది. మే నెలలో ఎన్నికల కమిషన్ పార్టీ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది. బంగ్లాదేశ్‌లోని పురాతన రాజకీయ పార్టీలలో ఒకటైన అవామీ లీగ్, కుటుంబ సంప్రదాయంలో ప్రజాదరణ పొందిన పార్టీ, ఇప్పుడు నిరసనకారుల మరణాలకు సంబంధించిన హత్య కేసులలో హసీనాపై అభియోగాలు మోపడంతో సహా అనేక చట్టపరమైన పోరాటాలను ఎదుర్కొంటోంది. మరోవైపు, బంగ్లాదేశ్ ఎన్నికల కమిషన్ డిసెంబర్ ప్రారంభంలో సార్వత్రిక ఎన్నికల తేదీని ప్రకటించే అవకాశం ఉంది. సైన్యం, ప్రతిపక్ష బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) ఒత్తిడితో యూనస్ వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. గత ఏడాది ఆగస్టు 5న హసీనా బంగ్లాదేశ్‌ను విడిచి వెళ్ళవలసి వచ్చింది. అక్కడ జరిగిన నిరసనల్లో 1,400 మందికి పైగా మరణించారు. ఈ ఉద్యమం మొదట్లో ఉద్యోగ కోటా విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థుల నిరసనలుగా ప్రారంభమై రానురాను ఆమె రాజీనామాను డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త ఉద్యమంగా మారింది. బంగ్లాదేశ్‌ను 15 సంవత్సరాలకు పైగా పాలించిన హసీనా, నిరసనకారులు ఢాకాలోని తన నివాసం వైపుకు వస్తున్నప్పుడు ఆర్మీ చీఫ్ వకార్‌ఉజ్‌జమాన్ సలహా మేరకు దేశం విడిచి వెళ్లిపోయారు. అప్పటి నుండి, ఆమె ఢిల్లీలోని ప్రభుత్వ రక్షిత వసతి గృహంలో ఉంటున్నారు.

## సరిహద్దుల్లో త్రిశూల్ విన్యాసాలు

### పోటీగా పాక్ సైనిక కసరత్తులు

**న్యూఢిల్లీ, నవంబరు 2:** భారత సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భారత్ త్రివిధ దళాలతో కలిసి నిర్వహిస్తున్న త్రిశూల్ సైనిక విన్యాసాలకు పోటీగా పాకిస్థాన్ కూడా అదే ప్రాంతంలో ఫైరింగ్ ఎక్సర్‌సైజ్ కోసం నావికాదళ హెచ్చరిక జారీ చేసింది. సర్ క్రీక్ సమీపంలో భారత్ ఎంచుకున్న సముద్ర ప్రాంతంలోనే పాక్ ఈ హెచ్చరికలు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ పరిణామాలను ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్ విశ్లేషకుడు డామియన్ సైమన్ మొదట వెలుగులోకి తెచ్చారు. భారత్ అక్టోబర్ 30 నుంచి నవంబర్ 10 వరకు పాకిస్థాన్ సరిహద్దు సమీపంలోని సర్ క్రీక్ ప్రాంతంలో త్రిశూల్ పేరుతో భారీ సైనిక విన్యాసాలు చేపట్టింది. ఇటీవలి కాలంలో దేశంలో జరిగిన అతిపెద్ద సైనిక ఆపరేషన్లలో ఇది ఒకటని రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. త్రివిధ దళాల సమష్టి సామర్థ్యాలు, ఆత్మనిర్భరత, సాంకేతిక ఆవిష్కరణలను ప్రదర్శించడమే ఈ విన్యాసాల లక్ష్యమని తెలిపింది. ఇందుకోసం 28వేల అడుగుల ఎత్తు వరకు గగనతలాన్ని రిజర్వ్ చేసినట్లు ఉపగ్రహ చిత్రాలు సూచిస్తున్నాయి. సౌరాష్ట్ర తీరంలో ఉభయచర ఆపరేషన్లు, క్రీక్, ఎడారి ప్రాంతాల్లో సైనిక విన్యాసాలు దీనిలో భాగంగా ఉన్నాయి. దీనికి కౌంటర్‌గా పాకిస్థాన్ వ్యూహాత్మక చర్యలు చేపట్టింది. గతనెల 28,29 తేదీల్లో తన గగనతలంలో కొన్ని మార్గాలను మూసివేస్తూ పాకిస్థాన్ నోటీస్ టు ఎయిర్‌మెన్ (నోటమ్) జారీ చేసింది. తాజాగా భారత విన్యాసాలు జరుగుతున్న ప్రాంతంలోనే ఫైరింగ్ కోసం నావికాదళ హెచ్చరికలు జారీ చేసింది. భారత్ సరిహద్దు విన్యాసాలను తాము నిశితంగా గమనిస్తున్నామనే సంకేతాలను పాక్ పంపుతున్నట్లు తెలుస్తోంది. పహల్గామ్ దాడికి ప్రతిస్పందనగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టినప్పటి నుంచి ఇరు దేశాల మధ్య ఇలాంటి పోటీ విన్యా సాలు, హెచ్చరికలు సాధారణమైపోయాయి. ఇవి ప్రత్యక్ష ఘర్షణకు దారితీయకపోయినా, పరస్పరం తమ సన్నద్ధతను ప్రదర్శించుకునే వ్యూహాత్మక సంకేతాలని రక్షణరంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## టారిఫ్ టెర్రరిజం అమలు చేస్తున్న డొనాల్డ్‌ట్రంప్

### పతంజలి సహ వ్యవస్థాపకుడు బాబా రామ్‌దేవ్



**న్యూఢిల్లీ, నవంబరు 2:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరి స్తున్న ఆర్థిక విధానాలు ట్యారిఫ్ టెర్రరిజం కిందకు వస్తాయని పతంజలి సహ వ్యవస్థాపకుడు బాబా రామ్‌దేవ్ తీవ్రంగా విమర్శించారు. మూడో ప్రపంచ యుద్ధ పరిస్థితుల్లో దానిని ఆర్థిక యుద్ధంగా పేర్కొన్నారు. స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలన్న విధానం ఆర్థిక యుద్ధానికి సరైన సమాధానం అవుతుందా అన్న మీడియా ప్రశ్నపై రామ్‌దేవ్ స్పందించారు. ట్రంప్ అనుసరించే సామ్రాజ్యవాద, విస్తారవాద పోకడలతో పోలిస్తే స్వదేశీ ఉద్యమం మెరుగైందని చెప్పారు. సమష్టిగా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు అది అవసరమైనదని తెలిపారు.

## పుష్కర్‌ప్రదర్శనలో రూ.21కోట్ల విలువైన గేదె అనారోగ్యంతో మృతి



**జైపూర్,నవంబరు2:** పశుప్రదర్శనలో ఆకట్టుకున్న రూ.21 కోట్ల విలువైన గేదె ఆరోగ్యం క్షీణించింది. దానిని కాపాడేందుకు పశువైద్యులు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. రాజస్థాన్‌లోని అజ్మీర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పుష్కర్‌లో ప్రతి ఏటా నిర్వహించే పశు మేళా గతనెల 30న గొప్పగా ప్రారంభమైంది. రూ.21 కోట్ల విలువైన భారీ గేదెతో పాటు ఇతర జంతువులు ఎంతో ఆకట్టుకున్నాయి. కాగా, అక్టోబరు 31న పుష్కర్ పశు ప్రదర్శనలో ఉంచిన రూ.21 కోట్ల విలువైన భారీ గేదె ఆరోగ్యం క్షీణించింది. దీంతో పశువైద్యులు వెంటనే అక్కడకు చేరుకుని, చికిత్స అందించి కాపాడేందుకు ప్రయత్నించారు. అయితే దాని భారీ శరీర బరువు, ఆరోగ్యం వేగంగా క్షీణించడంతో ఫలితం లేకపోయింది. ఆ భారీ గేదె మరణించింది.



## ప్రధాని చేసేది 'షో'మాత్రమే..

### ఎన్నికల తర్వాత ఇటు కన్నెత్తి చూడరు..

### బీహార్ ఎన్నికల సభలో రాహుల్‌గాంధీ

### చెరువులో దిగి యువకులతో కలిసి చేపలు పట్టిన కాంగ్రెస్ నేత

**బెగుసరాయ్, నవంబరు 2:** ఎక్కడ ఎన్నికలు జరిగినా అక్కడి వచ్చి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంతా షో చేస్తారు, ఆ తర్వాత అటు వైపు కన్నెత్తి కూడా చూడరని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ ప్రధానిపై విమర్శలు గుప్పించారు. ఆదివారం బెగుసరాయ్ జిల్లాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్ ఓట్ల కోసం ప్రధాని మోడీ ఏం చేయడానికైనా వెనకాడబోరని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రధాని మోడీ బీహార్‌కు వచ్చి అనేక ప్రసంగాలు, వాగ్దానాలు చేస్తారని, ఎన్నికల తర్వాత రాష్ట్రం వైపు కన్నెత్తి కూడా చూడరని అన్నారు. భారరత్ - పాకిస్థాన్ సైనిక ఘర్షణను ఆపానని ట్రంప్ పదేపదే చెబుతున్నప్పటికీ ఆయనను నిలదీసి ప్రశ్నించే ధైర్యం మోడీకి లేదని విమర్శించారు. మోడీ ప్రభుత్వం తీసుకున్న నోట్లరద్దు, జీఎస్టీ సంస్కరణలు వంటి నిర్ణయాలన్నీ దేశంలోని కొందరు వ్యాపారవేత్తలకు ప్రయోజనం చేకూర్చేవేనన్నారు. కానీ తాము అధికారంలోకి వస్తే చిన్న వ్యాపారాలను బలోపేతం చేస్తామని, కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సమాజంలోని అన్నివర్గాలకు ఉపయోగకరంగా ఉండే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. బీహార్‌లో ప్రధాన సమస్యగా ఉన్న నిరుద్యోగం గురించి ప్రశ్నలు లేవనెత్తకుండా యువత దృష్టిని మళ్లించడానికి వారిని రీల్స్ చూడాలని మోడీ కోరుతున్నారని రాహుల్ ఆరోపించారు. బీహార్‌లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఇండియా కూటమిని గెలిపిస్తే రాష్ట్రంలో రైతులు, కార్మికులు, దళితులు, బలహీనవర్గాలకు అనుకూలమైన ప్రభుత్వం ఏర్పడుతుందని చెప్పారు. ప్రజలకు ఉత్తమ విద్య, ఉద్యోగ అవకాశాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రాహుల్ గాంధీ మత్స్యకారులతో సమావేశమై వారి సమస్యల గురించి ఆరా తీశారు. స్వయంగా నీటిలోకి దిగి, వారితో కలిసి చేపల వల లాగి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఆయన మత్స్యకారులతో పూర్తిగా మమేకమై వారి జీవన విధానం, ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకున్నారు. బీహార్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో నదులు, కాలువలు, చెరువులు, వాటిపై ఆధారపడిన మత్స్యకారులు ఒక ముఖ్యమైన భాగమని ఆయన అభిప్రాయపడ్డారు. వారిహక్కులు, గౌరవం కోసం తాను ప్రతి అడుగులోనూ అండగా నిలుస్తానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

## స్కూలు నాలుగో అంతస్తునుంచి దూకి చనిపోయిన విద్యార్థిని

**జైపూర్, నవంబరు 2:** రాజస్థాన్‌లోని జైపూర్‌లో విషాదం చోటుచేసుకున్నది. జైపూర్‌లోని ఓ ప్రైవేటు స్కూల్‌లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని పాఠశాల నాలుగో అంతస్తు పైనుంచి దూకి చనిపోయింది. 9 ఏండ్ల బాలిక నాలుగో అంతస్తు గ్రిల్ ఎక్కి దూకినట్లు అక్కడ ఉన్న కెమెరాలో రికార్డు అయింది. అయితే కింద మాత్రం ఎలాంటి రక్తపు మరకలు లేకపోవడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. జైపూర్‌లోని నీరజా మోదీ స్కూల్‌లో 9 ఏండ్ల బాలిక 4 వ తరగతి చదువుతున్నది. శనివారం మధ్యాహ్నం ఆ బాలిక స్కూలు బిల్డింగ్ 4వ అంతస్తు పైనుంచి దూకింది.

దీంతో తీవ్రంగా గాయపడిన ఆమెను పాఠశాల సిబ్బంది సమీపంలోని దవాఖానకు తరలించారు. అయితే అప్పటికే ఆమె చనిపోయినట్లు వైద్యులు వెల్లడించారు.

# సంక్షిప్తంగా..

## మెక్సికోలోని సూపర్‌మార్కెట్‌లో భారీ పేలుడు: 23 మంది మృతి



**మెక్సికో సిటీ, నవంబరు 2:** మెక్సికోలోని ఓ సూపర్‌మార్కెట్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 23 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 12 మంది గాయపడ్డారు. శనివారం హెర్మోసిల్లోలోని వాల్డో సూపర్ మార్కెట్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర గవర్నర్ అల్ఫోన్సో దురాజో ఈ పేలుడు ఘటనను ధ్రువీకరించారు. పేలుడు సంభవించిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. పేలుడుకు గల స్పష్టమైన కారణం ఇంకా తెలియరాలేదు. ప్రమాద ఘటనపై అల్ఫోన్సో ఓ విడియోలో మాట్లాడారు. ఇది చాలా బాధాకరమైన ఘటన అని ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు తాము అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ ఎక్స్‌ద్వారా దీనిపై స్పందించారు. ఈ ప్రమాద ఘటన తనను కలిచివేసిందన్నారు.

## అమెరికాకు తొలిసారి సిరియా అధ్యక్షుడు అహ్మద్ అల్‌షరా



**వాషింగ్టన్, నవంబరు 2:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్-సిరియా తాత్కాలిక అధ్యక్షుడు అహ్మద్ అల్ షరా మధ్య భేటీ ముహూర్తం ఖరారైంది. ఈ నెల 10న డొనాల్డ్ ట్రంప్‌ను సిరియా తాత్కాలిక అధ్యక్షుడు అల్ షరా వాషింగ్టన్‌లో కలవనున్నట్లు అమెరికా రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. సిరియా అధ్యక్షుడు అధికారికంగా అమెరికా రాజధాని వాషింగ్టన్‌కు రావడం ఇదే తొలిసారి. అంతకుముందు ఎప్పుడూ సిరియా అధ్యక్షుడికి అమెరికా నుంచి అధికారిక ఆహ్వానం అందలేదు. దీనికి కారణం వారి మధ్య ఉన్న శత్రుత్వమే. ఇరుదేశాల మధ్య గతంలో అగ్గిపుల్ల వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉండేది. అయితే డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత పలు దేశాల మధ్య శాంతి ఒప్పందాలు చేస్తూ వార్తల్లో నిలిస్తున్నారు. దీనిలో భాగంగానే తమ శత్రు దేశమైన సిరియాకు ఆహ్వానం పంపినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఢిల్లీలో ప్రమాదకర స్థాయికి కాలుష్యం: ప్రియాంక గాంధీ

**న్యూఢిల్లీ, నవంబరు 2:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుతోంది. కొన్ని రోజులుగా అనేక ప్రాంతాల్లో వాయు నాణ్యత పడిపోతోంది. దీనిపై తాజాగా కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకగాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ, ఢిల్లీ సిఎం రేఖాగుప్తాను ట్యాగ్ చేస్తూ పోస్టు పెట్టారు. బీహార్‌లో ఎన్నికల ప్రచారం తర్వాత ఢిల్లీకి తిరిగి వచ్చిన ప్రియాంక దేశ రాజధానిలో కాలుష్య పరిస్థితి చూసి దిగ్భ్రాంతికి గురైనట్లు చెప్పారు. రాజకీయాలతో సంబంధం లేకుండా నాయకులందరూ కలిసి దీనిపై చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ భయంకర పరిస్థితిని తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకునే ఏ చర్యలకైనా మద్దతు ఇవ్వాలని రాజకీయ నేతలను కోరారు. ప్రతియేటా ఢిల్లీ పౌరులపై ఈ విషవాయువులు తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయని పేర్కొన్నారు.

## రూ.11కోట్ల లాటరీ వచ్చినా పత్తాలేని విజేత




**అమృత్‌సర్, నవంబరు 2:** పంజాబ్‌లో దీపావళి బంపర్ లాటరీ వరించినా తీసుకునేందుకు విజేత పత్తాలేకుండా పోవడం అంతుబట్టకుండా ఉంది. ఏకంగా రూ.11కోట్ల జాక్‌పాట్ తగలడంతో ఆ వ్యక్తి రాత్రికి రాత్రే కోటీశ్వరుడు అయ్యాడు. అయితే, ఆ విజేత ఎవరనేది మాత్రం ఇంకా రహస్యంగానే ఉంది. పంజాబ్ ప్రభుత్వం లాటరీ ఫలితాలు ప్రకటించినా, విజేత ఇంకా బయటకు రాకపోవడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. భఠిండాలోని రతన్ లాటరీ కేంద్రంలో ఈ టికెట్‌ను విక్రయించారు. ఈ సందర్భంగా లాటరీ కేంద్రం నిర్వాహకుడు ఉమేశ్ మాట్లాడుతూ తన వద్ద టికెట్లు కొనేవారిలో దాదాపు 40 శాతం మంది తమ వివరాలు వెల్లడించరని, ఫలితాలను ఆన్‌లైన్‌లో చూసుకుంటారని తెలిపారు. తాను గత 35నుంచి 40 ఏళ్లుగా లాటరీలు అమ్ముతున్నానని, తన దుకాణంలో టికెట్లు కొని 40 మందికి పైగా కోటీశ్వరులయ్యారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.



# తెలంగాణ భవన్ 'హస్త'గతం

## ఆకస్మికదాడితో బిఆర్ఎస్ ఆఫీస్‌లోకి దూసుకెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

## ఫర్నీచర్‌కు నిప్పపెట్టిన విధ్వంసకారులు.. పోలీసులను లెక్కచేయని కాంగ్రెస్ కార్యకర్తలు

**పినపాక నియోజకవర్గ ప్రతినిధి, నవంబరు 2,ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులోని పినపాక నియోజకవర్గ తెలంగాణభవన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆదివారం హస్తగతమైంది. ఆకస్మీకంగా వందలాది మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బీఆర్ఎస్ కార్యాలయంపై దాడికి తెగబడ్డారు. దాడిని ఊహించని బీఆర్ఎస్ నాయకులు పార్టీ ఆఫీసులో లేకపోవడంతో ఒక్క సారిగా విరుచుకుపడ్డ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ కార్యాలయంలోని ఫ్లెక్సీలు చింపివేసి కుర్చీలు, టేబుళ్లు పార్టీ అవసరాలకోసం వినియోగించే కంప్యూటర్లు, లాప్‌టాప్‌లను రోడ్డుపూకి విసిరేసి పెట్రోల్ పోసి నిప్పుపెట్టి తగలపెట్టారు. కార్యాలయానికి వేసిన రంగులు మార్చేసి బీఆర్ఎస్ జెండా దిమ్మెను ధ్వంసం చేసి గత ఆనావాళ్లు లేకుండా కాంగ్రెస్ కార్యాలయంగా మార్చేశారు. కార్యాలయంపై భాగంలో పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా పోలీస్‌లకు కాంగ్రెస్ ఆందోళన కారులకు మధ్య తీవ్ర వాగ్వివాదం తోపులాట చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ నాయకులు ఇంటువంటి విధ్వంసకర సంఘటనకు పాల్పడుతారని ఊహించని పోలీస్ యంత్రాంగం కేవలం స్టేషన్ సిబ్బందితోనే దాడిని నిలువరించే ప్రయత్నం చేశారు. గడిచిన ఆరేళ్లగా తమ పార్టీ కార్యాలయంగా, ఇందిరమన భవన్‌గా చెలామణిలో ఉన్న భవనం కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన రేగా కాంతారావు గెలిచిన కొన్నాళ్లకే తాను పార్టీ మారడంతో పాటు ఏకంగా పార్టీ కార్యాలయాన్ని కూడా తెలంగాణ భవన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంగా మార్చి మూడు రంగుల గోడను గులాభీమయం చేయడంతో కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహావేశాలకు గురయ్యారు. 2023 ఎన్నికల తర్వాత అధికారం మారటంతో పాటు తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో పాటు స్థానికంగా కూడా కాంగ్రెస్ అభ్యర్థిగా పాయం వెంకటేశ్వర్లు బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన రేగా కాంతారావుపై ఘన విజయం సాధించడంతో రెండేళ్లగా మాటల యుద్ధం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు సోషల్ మీడియా వేదికగా మా పార్టీ కార్యాలయం మాకు ఇచ్చేయాలంటూ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు హెచ్చరికలు జారీచేస్తూ వస్తున్నారు. సున్నితమైన ఈ అంశంపై స్పందించి ప్రశాంతమైన ఏజెన్సీ వాతావరణాన్ని ఉద్రిక్తతంగా మార్చడం ఇష్టంలేని కాంగ్రెస్ అధినాయకత్వం ఈ అంశంపై అచితూచి వ్యవహారిస్తూ వస్తుంది. ఈ నేపథ్యంలో ఆదివారం జరిగిన ఈ ఆకస్మీక దాడిపై కూడా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుగాని, జిల్లా, రాష్ట్ర స్థాయిలోని కాంగ్రెస్ పెద్దలు ఏ స్పందన వెలువరించక పోవడం గమనార్హం. మణుగూరు తెలంగాణ భవన్‌పై జరిగిన దాడి బీఆర్ఎస్ శ్రేణులకు మింగుడు పడకపోగా తిరిగి దాడిచేసే ఆలోచన తమకు లేదని చట్టపరంగా, న్యాయబద్ధంగా మాత్రమే వ్యవహారిస్తామని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మీడియాకు చెప్పడం ఆసక్తిరేపుతుంది. తెలంగాణ భవన్ మాదే అనటానికి తమ దగ్గర స్పష్టమైన, చట్టబద్ధమైన ఆధారాలు ఉన్నాయని మీడియాకు తెలిపిన రేగా కాంగ్రెస్ వద్ద ఇందుకు సంబంధించిన హక్కు పత్రాలు తెచ్చుకోగలిగితే స్వచ్ఛందంగా భవనాన్ని కాంగ్రెస్‌కు ఇచ్చేసి పక్కకు తప్పకుంటానని ధీమా వ్యక్తం చేయడం జిల్లా వ్యాప్తంగా పెద్ద చర్చకు తెరలేపింది. అధికార,ప్రతిపక్ష పార్టీల మధ్య గొడవకు కారణమైన తెలంగాణ భవన్‌ను ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్‌కు కీలక బాధ్యతలు వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులుగా ఉన్న రేగా కాంతారావుకు, కాంగ్రెస్ పార్టీకి మధ్య వివాదంగా కొనసాగుతుండగా అధికారంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఉన్నత శ్రేణీ నాయకత్వం ఏది కూడా ప్రత్యక్ష యుద్ధం రంగంలో లేకపోవడం పోలీస్‌లను అయోమయానికి గురిచేస్తుంది. ఎట్టి సరిస్థితుల్లో పూర్తి స్థాయిలో తెలంగాణ భవన్‌ను హస్తగతం చేసి తీరుతామని తీవ్రమై పదజాలంతో తెలంగాణ భవన్ వద్ద విధ్వంసానికి పాల్పడిన కరుడు గట్టిన కాంగ్రెస్‌వాదులు హెచ్చరికలు చేసిన కారణంగా పోలీస్ శాఖ మరింత అప్రమత్తతకు సిద్దమైంది. ఓఎస్డీ ,డీఎస్పీ, మణుగూరు, కొత్తగూడెం సబ్ డివిజన్‌లోని సీఐలు,ఎస్సైలు, స్పెషల్ పార్టీ పోలీసులు భారీ ఎత్తున మణుగూరులో మోహారించారు. ఆందోలన కారులను సంఘటన స్థలం నుంచి చెదరగొట్టి వివాదానికి దారి తీసిన కార్యాలయాన్ని పోలీసులు తమ అధీనంలోకి తీసుకున్నారు. ఈ ఘటన మూలంగా తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో శాంతి భద్రతల దృష్ట్యా మణుగూరులో 144 సెక్షన్ విధిస్తున్నట్లు మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్ ప్రకటించారు.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు

### 46 శాతం పూర్తి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 2:** అమృత్ భారత్ రైల్వే స్టేషన్ పథకంలో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను రూ.714.73 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనుల్లో ఇప్పటివరకు 46 శాతం పనులు పూర్తయ్యాయని కిషన్ రెడ్డి ఆదివారం ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. మొత్తం పనులు పూర్తయితే ప్రపంచస్థాయి సౌకర్యాలు ప్రయాణికులకు అందుబాటులోకి వస్తాయని కిషన్‌రెడ్డి ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల ప్రాజెక్టు మొత్తం పూర్తయితే రైల్వే నెట్‌వర్క్ మరింత బలపడటంతో పాటు, ప్రయాణికులకు ప్రపంచస్థాయి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని కిషన్‌రెడ్డి ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో తెలంగాణలో రైల్వే మౌలిక సదుపాయాలను ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. దేశంలోనే అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్రముఖ రైల్వే కేంద్రాల్లో ఒకటిగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నిలవనుందని ట్వీట్ చేశారు.

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్, అతని సోదరుడిపై కేసు నమోదు

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), నవంబరు 2, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్‌తోపాటు అతని సోదరుడు వెంకట్ యాదవ్ పై బోరబండ పోలీస్ స్టేషన్లో వేర్వేరుగా కేసులు నమోదు అయ్యాయి. బోరబండ పోలీసుల కథనం ప్రకారం.. గత నెల 29న వారం రోజుల్లో బీఆర్ఎస్ క్యాడర్ లేకుండా చేస్తానంటూ నవీన్‌యాదవ్ ఓ సమావేశంలో మాట్లాడారు. దీనిపై ఎన్నికల రిట ర్నింగ్ అధికారి సాయిరాం బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు నవీన్‌యాదవ్‌పై కేసు నమోదు చేశారు, అలాగే అదే ప్రాంతంలో మరో సమా వేశంలో నవీన్‌యాదవ్ బీఆర్ఎస్ నేతలను కార్యకర్తలను బెదరించే ధోరణిలో మాట్లాడారు. దీనిపై సహాయ రిటర్నింగ్ అధికారి మహమ్మద్ అజారుద్దీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నవీన్ యాదవ్‌పై బోరబండ పోలీసులు మరో కేసు నమోదు చేశారు. మరో సంఘటనలో వెంగళరావునగర్ డివిజన్ వికాస్‌పురి కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలను నవీన్‌యాదవ్ సోదరుడు వెంకట్‌యాదవ్ మరో 15 మందితో కలిసి వచ్చి బెదరింపులకు పాల్పడ్డారు. ఈ ఘటనపై బిఆర్ఎస్ నాయకుడు తరుణ్‌యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బోరబండ పోలీసులు వెంకట్‌యాదవ్‌పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బిఆర్ఎస్ నేత పోచంపల్లిపై కేసు నమోదు

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), నవంబరు 2, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ నేత పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న నవీన్‌యాదవ్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తప్పుడు ఆరోపణలతో ఒక ఇన్‌స్టాగ్రామ్ రీల్ పోస్ట్ చేశారు. నవీన్ యా దవ్‌ను రేపిస్ట్, రౌడీషీటర్ అని, గెలిస్తే డబ్బులు వసూలు చేస్తాడని అందులో తప్పుడు ప్రచారం చేశారని ఆరోపించారు. తద్వారా తన ప్రతిష్టకు తీవ్రనష్టం కలిగించడమే కాకుండా ఎన్నికలలో మహిళా ఓటర్లపై ప్రభావం చూపే ఉద్దేశంతో చేశారని నవీన్‌యాదవ్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

తక్షణమే ఆ విడియోను తొలగించాలని, దాని మెటాడేటాను భద్రపరచాలని, సైబర్ పోలీసుల ద్వారా విచారణ జరపాలని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనపై చర్యలు తీసుకో వాలని ఆయన కోరారు. ఫిర్యాదుతోపాటు ఆ విడియోకు సంబంధించిన స్క్రీన్‌షాట్లు, రీల్ లింక్ కూడా జత చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డిసెంబరు 9లోపు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

### లేకుంటే ఉద్యమం తప్పదు..

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను డిసెంబర్ 9లోపు పరిష్కరించాలని నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆలోపుగా సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమం తప్పదన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన పిఆర్‌టియు టిఎస్ 36వ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుల్గం దామోదర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్ .. ప్రధాన కార్యదర్శి నివేదికను సమర్పించారు. ఈ సమావే శానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ.. డిసెంబర్ 9లోగా డిఎ బకాయిలు, పెండింగ్ బిల్లులు చెల్లించనట్లయితే పిఆర్‌టియు టిఎస్ ఉద్యమకార్యాచరణ చేపడుతుందన్నారు. ఉద్యోగ జేఏసీతో జరిగిన ఒప్పందం ప్రకారం ఈహెచ్ఎస్‌పై నెలలోపు ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. గురుకుల పాఠశాలల సమయసారిణిని మార్పు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. కెజిబివి, ఎస్ఎస్ఏ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా సిపిఎస్ రద్దు చేయాలని, 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పాత పెన్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బి. మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి, గుండు లక్ష్మణ్, వంగ మహేందర్ రెడ్డితోపాటు 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, 1500 మందికి పైగా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిజామాబాద్‌లో మహిళ హత్యపై వీడని మిస్టరీ

### హతురాలి తల, చేతి కోసం డ్రోన్ల సహాయంతో గాలింపు

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం మిట్టాపూర్ శివార్లలో శనివారం వెలుగుచూసిన గుర్తుతెలియని మహిళ హత్యపై మిస్టరీ వీడలేదు. తల, కుడి చేయి, మరో చేయి వేళ్ల లేకుండా, నగ్నంగా పడివున్న మహిళ మృతదేహాన్ని మొదట ఒక రైతు గమ నించి పోలీసులకు సమాచారం ఇవ్వడం తెలిసిందే. ఆ మహిళపై అత్యాచారం జరిగి వుంటుందని పోలీసులు అనుమానించి ఆ కోణంలో విచారణ చేబట్టారు. హతురాలి వయస్సు 35 ఏళ్ల వరకు వుంటుందని పోలీసులు చెబుతున్నారు. హతురాలి తల ఘటనాస్థలంతో పాటు సమీప ప్రాంతంలోనూ కనపించక పోవడంతో పోలీసులు డ్రోన్ల సహాయంతో గాలింపు చేబట్టినా ఎలాంటి ఆచూకీ లభించలేదు. ఆమె కుడి చేతి కోసం గాలించినా ఆచూకీ దొరకలేదు. హతురాలి ఆచూకీ కోసం, నిందితుల వివరాల కోసం పది బృందాలను రంగంలో దించారు. నిజామాబాద్‌తో పాటు సమీప ప్రాంతాలలో మహిళల మిస్సింగ్ కేసులపై దృష్టి సారించిన పోలీసులు హతురాలు వారిలో ఒకరు వుండి వుంటారేమోనని అను మానిస్తున్నారు.

కాగా గత నెల 24న నిజామాబాద్ జిల్లాలో బాసర రహదారిపై ఓ మహిళను గుర్తు తెలియని దుండగులు అత్యాచారం చేసి, ఆ తరు వాత ఆమెపై పెట్రోల్ పోసి కాల్చి వేసిన ఘటన మరువక ముందే మరో మహిళను హత్య చేసి ఆమె తలను, కుడిచేతిని వేరుచేసి మరోచోట పడవేసిన ఉదంతం సంచలనం రేపింది. బాసర రహదారిపై హత్యకు గురైన మహిళ శవాన్ని మద్దేపల్లి గ్రామానికి చెందిన 30 యేళ్ల శ్యామలగా గుర్తించారు. ఆ మెను హత్య చేసిన వారు ఇంకా పట్టుబడలేదు.

కాగా నిజామాబాద్‌కు సమీపంలోనే గల కామారెడ్డిలో పది రోజుల క్రితం ఓ యువతిపై అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన ఘటన కూడా స్థానికంగా కలకలం రేపింది. ఈ దారుణానికి పాల్పడ్డ నిందితుడు బిహార్‌కు చెందిన వాడుగా పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. సదరు నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. నిజామాబాద్ జిల్లా మహారాష్ట్రకు సమీపంలో వుండడంతో రహదారి పక్కన మహిళల హత్యలు దోపిడీ దొంగల పని అయివుండవచ్చని పోలీసులు అను మానిస్తూ ఆ కోణంలో విచారణ చేస్తున్నారు.

## ఎస్సీ సంక్షేమ పదోన్నతుల్లో ప్రతిష్టంభన

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమ శాఖలో పదోన్నతుల్లో ప్రతిష్టంభన కొనసాగుతోంది. హాస్టల్ సంక్షేమ అధికారి గ్రేడ్1 కేటగిరి అధికారుల పదోన్నతులకై అన్ని అర్హతలు ఉన్నప్పటికీ వారిని అసిస్టెంట్ ఎస్సీ వెల్ఫేర్ అఫీసర్‌గా ప్రమోట్ చేయడంలో ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. ఈ పదోన్నతుల రాక అర్హులున్న పలువురు హాస్టల్ వెల్ఫేర్ అధికారులు దాదాపు ఏడాదిన్నరా పదవీ విరమణ పొందినట్లు చెబుతున్నారు. ఇదే కేటగిరి అధికారులు ఇతర వెనుకబడిన, గిరిజన సంక్షేమ శాఖల్లో పనిచేస్తున్న వారికి ఇప్పటికే సహాయ వెల్ఫేర్ అధికారులుగా పదోన్నతులు ఇచ్చారు. కానీ సాంఘిక సంక్షేమ శాఖలో మాత్రం పదోన్నతులు కల్పించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారనే వాపోతున్నారు.

ముఖ్యంగా సీనియార్టీ జాబితాలను రూపొందించకుండా కాలయాపన చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. అయితే ప్రభుత్వం దీనిపై జోక్యం చేసుకోవడంతో అభ్యంతరాలను స్వీకరించినా సీనియార్టీ జాబితాలకు సంబంధింది జోనల్, జిల్లా విషయంలో ఉన్నతాధికారులు ఎటువంటి నిర్ణయం తీసుకోవడం లేదని వాపోతున్నారు.

## ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో వక్తృత్వ పోటీలు

### టి-శాట్‌తో కలిసి పాఠశాల విద్య శాఖ నిర్వహణ

### 13 వరకు నిర్వహించాలని డిఇఒలకు ఆదేశం

### పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో తెలంగాణ రాష్ట్ర సమాచార సాంకేతిక పరిజ్ఞానం, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల విభాగం(సాఫ్ట్‌నెట్), టి-శాట్‌ల సహకారంతో పాఠశాల విద్య శాఖ వ్యాస రచన, వక్తృత్వం, క్విజ్ పోటీలను నిర్వహించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన పోటీలను ఈ నెల 1 నుంచి 13 వరకు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ పాఠశాల విద్య డైరక్టర్ నవీన్ నికోలస్ జిల్లా విద్యా శాఖాధికారులను ఆదేశించారు. విద్యార్థుల్లో విద్యా నైపుణ్యం, సృజనాత్మకత, ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహించడానికి, అన్ని పరిపాలనా స్థాయిలలో పాల్గొనడానికి సమాన అవకాశాన్ని కల్పించడానికి ఈ కార్యక్రమం ఉద్దేశించబడిందని డైరక్టర్ పేర్కొన్నారు.వార్షిక వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలకు అర్హత ప్రమాణాలు, ఎంపిక ప్రక్రియతోపాటు పోటీల వివరాలను రాష్ట్రంలోని అన్ని జిల్లా విద్యాశాఖ అధికారులు వారి పరిధిలోని అన్ని ప్రభుత్వ, స్థానిక సంస్థల ఉన్నత పాఠశాలల మండల విద్యాశాఖాధికారులు (ఎంఈవో), ప్రధానోపాధ్యాయు(హెచ్‌ఎం)లకు తెలియజేయడం ద్వారా ఎక్కువ మంది విద్యార్థులు పోటీలలో పాల్గొనేలా చూడాలని ఆదేశిం చారు. పోటీలలను మండల, జిల్లా, జోనల్ (క్విజ్ కోసం), రాష్ట్ర స్థాయిలో నిర్వహించ బడతాయని తెలిపారు. పోటీలను ప్రభుత్వ, స్థానిక సంస్థల ఉన్నత పాఠశాలల విద్యార్థులు మాత్రమేనని సూచించారు. మండల స్థాయిలో ఈ నెల 1 నుంచి 4 వరకు, జిల్లా స్థాయిలో ఈ నెల 5 నుంచి 8 వరకు, జోనల్ స్థాయి క్విజ్‌ను ఈ నెల 9, 10 తేదిల్లో (ఆన్‌లైన్‌లో) నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర స్థాయి ఫైనల్స్‌ను ఈ నెల 12, 13 తేదీల్లో హైదరాబాద్‌లోని టి-సాట్ ప్రాంగణంలో నిర్వహించనున్నట్టు పాఠశాల విద్య డైరక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు.

## నగర శివారులోని ఫార్మ్‌హౌస్‌లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

### అనుమతులు తీసుకోకుండా ఈవెంట్స్ నిర్వహిస్తే చర్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 2:** నగర శివారులోని ఫార్మ్‌హౌస్‌లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని ఫార్మ్ హౌస్‌లతోపాటు చేవెళ్ల మండలం మూడింయల్ గ్రామంలో.. మొయినాబాద్ మండలంలోని టోల్ కట్టా గ్రామ పరిధిలోని మొత్తం 39 ఫార్మ్ హౌస్‌ల్లో ఆదివారం పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. టోల్ కట్ట గ్రామ పరిధిలో అజీముద్దీన్ ఫార్మ్ హౌస్‌లో పలువురు హుక్కా సేవిస్తున్నట్లు గుర్తించారు. అలాగే అదే ప్రాంతంలోని ప్రాణవా విల్లా హిల్స్‌లో ఎక్సైజ్ నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించారు. ఈ సందర్భంగా 18 బీర్ బాటిల్స్, విస్కీ బాటిల్ స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఇదే ప్రాంతంలో 12 ఫార్మ్ హౌస్‌ల్లో అనుమతులు లేకుండా ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు కనుగొన్నారు. అందుకు సంబంధించి 29 మంది యువతి, యువకుల అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారందరికి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించారు. కానీ వారెవరూ డ్రగ్స్ తీసుకోలేదని పరీక్షల్లో స్పష్టమైంది. అలాగే సౌండ్ పొల్యూషన్, ఫైర్ క్రాకర్స్, విస్కీ, రమ్, వోడ్కా, వైన్ వివిధ బ్రాండ్లకు చెందిన బాటిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే మూడింయల్ విలేజ్‌లో వాహనంలో హుక్కా స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు మూడింయల్ విలేజ్‌లోని రితిక ఫార్మ్ హౌస్‌లో 150 మంది స్కూల్ పిల్లలతో భారీ శబ్దాలలతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో కొందరు మద్యం సేవిస్తున్నట్లు గుర్తించారు. ఇక ఫార్మ్ హౌస్ చెకింగ్ అనంతరం టోల్ కట్ట విలేజ్ వద్ద డ్రంక్ ఎండ్ డ్రైవ్ తనిఖీలను పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా 3 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. అయితే ఫార్మ్ హౌస్‌లలో ఈవెంట్స్‌కు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలంటూ పోలీసులు హెచ్చరించారు. పోలీసులు, ఎక్సైజ్ శాఖ అనుమతులు తీసుకోకుండా ఈవెంట్స్ నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చిన్నశంకరంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం కొర్విపల్లి వద్ద ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నేపాల్‌కు చెందిన లాలు మండల్ (42) కొర్విపల్లి గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రంలో హమాలి కార్మికుడిగా ఎనిమిది రోజుల క్రితం వచ్చి పని చేస్తున్నాడు. రాత్రి కిరాణా దుకాణంకు వెళ్లి సరుకులు తీసుకొని నడుచుకుంటూ రోడ్డ దాటుతున్నాడు. ఇదే సమయంలో మెదక్ మండలం తిమ్మనగర్‌కు చెందిన వ్యక్తి చేగుంట నుండి మెదక్ వైపునకు వెళ్తున్న క్రమంలో నడుచుకుంటూ వెళ్తున్న లాలును వెనుక వైపు నుండి ద్విచక్రవాహానంతో బలంగా ఢీ కొట్టగా లాలుమండల్‌కు తీవ్ర గాయాలై మృతిచెందాడు. ఎస్సై నారాయణగౌడ్ ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## రూ.రెండు కోట్లతో మయూరి పార్క్ సుందరీకరణ

### ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సి. సువర్ణ

### పిల్లలమర్రి సందర్శన.. మొక్కలు నాటి

### ఫొటో ఎగ్జిబిషన్ పరిశీలన

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 2 ప్రభాతవార్త :** నగర్ వన్ యోజన ద్వారా 2 కోట్ల రూ.లతో మయూరి పార్క్ అభివృద్ధి, పునరుద్ధరణ ,సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా.సి.సువర్ణ అన్నారు. ఆదివారం మయూరి పార్క్ లో బోటింగ్ ప్రదేశం వద్ద మొక్కను నాటిన అనంతరం సమావేశ మందిరం వద్ద నగర వన్ కింద సుమారు 70 లక్షల వ్యయంతో పూర్తి చేసిన రూఫ్ టాప్ సోలార్ పవర్ ప్లాంట్,15 కిలో వాట్,11 సైకిళ్లు, పిల్లల ఆటల పరికరాలు, టైగర్ ఫోటో పాయింట్ పునరుద్ధరణ, మరమ్మతు పనులు, బటర్ ఫ్లై, కరెన్సీ పార్క్ పునరుద్ధరణ, సుందరీకరణ పనులను ఆమె ప్రారంభించారు. నగర వన్ ద్వారా పూర్తి చేసిన,జరుగుతున్న పనులపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆమె తిలకించి పనుల గురించి తెలుసుకున్నారు. అనంతరం అటవీ సిబ్బంది ఆమె మాట్లాడారు. తర్వాత పిల్లల మర్రి వృక్షంను సందర్శించారు. పిల్లల మర్రి ప్రాముఖ్యత గురించి అటవీ అధికారులు వివరించారు. అనంతరం డీర్ పార్క్, మినీ జూ పార్క్‌ను ఆమె సందర్శించి అక్కడ వివిధ పక్షులు, జంతువుల గురించి ఆసక్తిగా తిలకించారు. చివరగా శ్రీ రాజ రాజేశ్వరి ఆలయం, మ్యూజియం ను సందర్శించారు. మ్యూజియంలో సేకరిం చిన పురాతన విగ్రహాలు, నాణేలు, వస్తువులు, సామాగ్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, జోగులాంబ సర్కిల్ శివాల రాంబాబు, జిల్లా అటవీ అధికారి ఎస్. సత్యనారాయణ, ఎఫ్ ఆర్ఓ ఎం.డి.అబ్దుల్ హై తదితరులు ఉన్నారు.



మొక్కను నాటుతున్న ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా.సి.సువర్ణ

## వ్యవసాయ ప్రమాణాలు లేకనే బోనస్ పెండింగ్

### సన్నాల రాయితీ చెల్లింపుపై సర్కార్ మీనమేషాలు

### ఖరీఫ్ కొనుగోళ్లు ప్రారంభమైనా జమకాని సొమ్ము

### రబీ రైతులకు రూ.1,160 కోట్ల పెండింగ్ బకాయిలు

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతులు పండించిన సన్న రకం ధాన్యం వ్యవసాయ శాఖ నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడంతోనే బోనస్ పెంగింగ్‌లో పెట్టినట్లు తెలుస్తోంది. గత రబీ సీజనుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సన్న రకం ధాన్యం బోనస్ సొమ్ము అందక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. రబీ సీజన్ ముగిసి, ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం అమ్మకాలు ప్రారంభమైనా పెండింగ్‌లో ఉన్న బోనస్ సొమ్ముల కోసం రైతులు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున ప్రకటించిన బోనస్ చెల్లింపులో ఆరు నెలలకు పైగా ఆలస్యం జరుగుతోంది. రాష్ట్రంలోని పలువురు రైతుల ఖాతాల్లో ఈ బోనస్ సొమ్ము ఇంకా జమ కాలేదు. తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 90 శాతం రైతుల ఖాతాల్లో ఈ బోనస్ డబ్బులు ఇంకా జమ కాలేదు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రూ.1,160 కోట్ల మేర సన్న రకాల ధాన్యం బోనస్ సొమ్ము పెండింగ్‌లో ఉన్నట్లు అంచనా. గత రబీ సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 74.23 లక్షల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇందులో సన్న రకానికి చెందిన ధాన్యం దాదాపు 23.20 లక్షల టన్నులు కాగా, వీటికి బోనస్‌గా రూ.1,160 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంది. అయితే సన్న వడ్లకు వ్యవసాయ శాఖ నిర్దేశించిన ప్రమాణాలు పాటించకపోవడమే అని తెలుస్తోంది. వరి గింజ పొడవు, వెడల్పుల నిష్పత్తి వంటి కొలతలు సరిగా లేకపోతే బోనస్‌కు అర్హత లభించడం లేదని వ్యవసాయ అధికారులు స్పష్టం చేస్తున్నారు. రైతులు బోనస్ పొందాలంటే ధాన్యం నాణ్యత విషయంలో వ్యవసాయ శాఖ నిర్దేశించిన నియమాలను తప్పనిసరిగా పాటించాలి. వడ్ల గింజ పొడవు, వెడల్పుల నిష్పత్తి సరిగా ఉండాలి. గింజ పొడవు 6 మిల్లీమీటర్లు, వెడల్పు 2 మిల్లీమీటర్ల కంటే ఎక్కువగా ఉండాలి. గ్రెయిన్ కాలిపర్ మెషీన్‌తో కొలిచినప్పుడు వడ్ల పొడవు, వెడల్పుల నిష్పత్తి 2.5 మిల్లీమీటర్ల కంటే ఎక్కువగా ఉండే ధాన్యానికి మాత్రమే బోనస్ కోసం ప్రాధాన్యం ఇస్తారు. ఈ కొలతల నిబంధనలు సరిగా లేకపోవడం వల్లనే వాటిని సన్న వడ్ల రకంగా గుర్తించడానికి అధికారులు నిరాకరిస్తున్నట్లు సమాచారం. దీనివల్ల బోనస్ డబ్బులు రైతులకు చేరడం లేదు. సరైన సన్నవడ్ల దిగుబడి పొందాలంటే విత్తనాల ఎంపికలో రైతులు తప్పక జాగ్రత్త వహించాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోళ్లు మొదలైన సందర్భంగా రైతులు తమ పంట నాణ్యత విషయంలో జాగ్రత్తలు తీసుకుని బోనస్‌కు అర్హత పొందేలా ప్రయత్నించాలని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# గంజాయి, డ్రగ్స్‌పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలి

### ఎంజాయ్ పేరుతో గంజాయ్ వద్దు

### 'కళాజాత బస్సుయాత్ర' ముగింపు సభలో

### సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** 'గంజాయి, డ్రగ్స్'పై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని, వాటిని పూర్తిగా అణచివేయాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి డిమాండ్ చేశారు. డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పద్ధారాలకు యువత అలవాటుపడి తమ జీవితాలను నాశనం చేసుకుంటు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 'ఎంజాయ్ పేరుతో గంజాయ్ వద్దు' అనే నినాదంతో 'తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి, తెలంగాణ ప్రజా నాట్యమండలి' సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబరు 27న హైదరాబాద్ నిజాం కళాశాల నుండి ప్రారంభమైన 'కళాజాత బస్సుయాత్ర' రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ఆదివారం హైదరాబాద్ చేరుకున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్ మఖ్దూం భవన్‌లో నిర్వ హించిన కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నరసింహా, కార్యదర్శివర్గ సభ్యులు కలవేణ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ.. గంజాయ్ లాంటి కనిపించని మహా మ్మారికి యువత, విద్యార్థులు బానిసల వుతున్నారని, చాక్లెట్లు వంటి అనేక రూపంలో యువతకు ప్రమాదకరమైన మత్తుపదార్థాలు చేరుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో పబ్బులలో ఉన్న ప్రమాదకర మైన మత్తుపదార్థాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిం చాలన్నారు. ప్రజానాట్య మండలి కళాకారులు పాటల ద్వారా డ్రగ్స్, గంజాయ్ ప్రమాదాన్ని విద్యార్థులకు వివరించారని, తద్వారా వారి మనసు మారే అవకాశాలు ఉంటాయని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ ప్రమాదం పట్ల విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించిన కళాకారులను అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర సాం స్కృతిక సలహా మండలి సభ్యులు, ప్రజా నాట్య మండలి రాష్ట్ర ప్రధానకార్యదర్శి పల్లె నర్సింహా, రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కె.లక్ష్మినారాయణ, కె.ఉప్పలయ్య, ఆర్.ఎల్.రవి, రాము, కళాకారులు రాము, సైదులు, విజయ్, భాను, అరుణ్, శ్యామ్, చింటు, అనిల్, శైలజ, మంగ, అనిత పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బిసి సొరంగంపై హెలిబర్న్ ఎలక్ట్రో మాగ్నెటిక్ సర్వే

## నేడు ప్రారంభించనున్న సిఎం రేవంత్

### టన్నెల్ ప్రాంతంలో నేల స్వభావాన్ని కచ్చితంగా గుర్తించే ప్రయత్నం

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ తవ్వకం పనులు తిరిగి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లా మన్నెవారిపల్లి సొరంగం-1 ఔట్‌లెట్ సి వద్ద హెలి బర్న్ ఎలక్ట్రో మాగ్నెటిక్ సర్వేను లాంఛంగా ప్రారంభించడంతో పాటు మధ్యాహ్నం వరకు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సర్వేతీరును వీక్షించనున్నారు. టన్నెల్ ప్రాంతంలో నేల స్వభావాన్ని ఖచ్చితంగా అంచనా వేయడానికి ప్రత్యేక హెలికాప్టర్లతో ఎలక్ట్రో మ్యాగ్నటిక్ సర్వే చేస్తున్నారు. అందుకోసం(తక్కువ ఎత్తులో ఎగిరే సామర్థం గల రక్షణ శాఖకు చెందిన రెండు హెలికాప్టర్లు వినియోగిస్తున్నారు. సర్వే పరికరాలను డెన్మార్క్ నుంచి ప్రత్యేకంగా తెప్పించారు. అలిమినేటి మాధవ రెడ్డి ప్రాజెక్ట్ కరువు పీడిత నల్గొండ జిల్లాలో 3 లక్షల ఎకరాలకు సాగునీరు, ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు త్రాగు నీరు అందించడంకోసం ప్రారంభించారు. శ్రీశైలం జలాశయం యొక్క ఎడమ ఒడ్డు నుండి 43.93 కి.మీ పొడవు సొరంగం తవ్వేందుకు 1983లో ప్రతిపాదించిన ప్రాజెక్టు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఈ ప్రాజెక్టు నిర్మాణంకు వడివడిగా అడు గులు పడ్డాయి.. ప్రస్తుతం, శ్రీశైలం (ఇన్‌లెట్) వైపు నుండి సుమారు 13.94 కి.మీ సొరంగం దేవర కొండ (అవుట్‌లెట్) వైపు నుండి 20.4 కి.మీ. తవ్వినారు ఇంకా దాదాపు 9.8 కి.మీ సొరంగం తవ్వాల్సి ఉంది. ఈ సొరంగం పనులు పూర్తైతే ఎటువంటి మధ్యంతర యాక్సెస్ లేకుండా తవ్విన ప్రపంచంలోనే అతి పొడవైనదిగా సొరంగంగా ప్రపంచ రికార్డు పొందు తుంది. సొరంగం రిజర్వ్ ఫారెస్ట్ వైల్డ్‌లైఫ్ నుంచి తవ్వుతున్నారు. ముఖ్యంగా అక్టోబర్ 2009లో సంభవించిన వరదలకు టిబిఎం మునిగిపోయింది. సొరంగం మార్గంలో బురదతో కూడి అనేక తేలిక చౌడుభూములు షీర్‌జోన్ అని వ్యవహరించే ప్రాంతాలు ఉన్నాయి అటువంటి జోన్‌లో ఫ్రిబవరి 22న తవ్వుతుండగా బురదతో కూడిన పైభాగం కూలిపోయి



భారీ ప్రమాదం సంభవించింది, సొరంగం యొక్క 2.5 కిమీ వరదలు మరియు 130 మీటర్ల పొడవైన టిబిఎం బురద నీటిలో కూరుకుపోవడంతోపాటు ఎనిమిది మంది కార్మికులు చిక్కుకుని సజీవసమాధైనారు. సొరంగం తవ్వకంలో భద్రతను మరింత పెంచుతూ భవిష్యత్‌ల ప్రమాదాలు జరగకుండా శాస్త్రీయంగా సాంకేతికంగా చేపట్టాల్సిన అంశాలను నిర్ధారణకోసం సర్వే చేపడుతున్నారు. అధునాతన టన్నెలింగ్ పద్ధతులను అనుసరించాలని సిఫార్సు చేసిన ఒక ఉన్నతస్థాయి సాంకేతిక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తెలంగాణ క్యాబినెట్ ఈ అధునాతన సాంకేతిక పద్ధతి ప్రతిపాదనను అక్టోబరు 23న క్యాబినెట్‌లోఆమోదించింది. దేశవ్యాప్తంగా ఉన్న సొరంగాల నిపుణులు కూడా హెలి బర్న్ ఎలక్ట్రోమాగ్నెటిక్ సర్వే చేపట్టాలని సిఫార్సు చేశారు. నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎన్‌జిఆర్ఐ)కి చెందిన ప్రముఖ శాస్త్రవేత్తలు హెలికాప్టర్‌తో నడిచే విటిఇఎమ్ ప్లస్ మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వేకు తెలంగాణ ప్రభుత్వంకు సహకారం అందిస్తున్నారు. ఈ సర్వేలో 200 కి.మీ.లకు పైగా హెలికాప్టర్ నుంచి ప్రత్యేక పరికరం కిందికి వేలాడదీసే ట్రాన్స్ మిటర్‌తో విద్యుదయస్కాంతం చిన్న రిసీవర్ లూప్‌లో రీడింగ్ తీస్తుంది. ఈ రీడింగ్‌లు భూమికి 800 -1000 మీటర్ల దిగువన ఉన్న భూగర్భంలో ఉండే భూభౌతిక స్థితిని అధ్యయనం చేయడానికి ఉపయోగపడుతోంది. భారతదేశంలోని ప్రముఖ టన్నెల్ రాక్ మెకానిక్స్ ఇంజనీర్లతో ఒక సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసి ఆరు సార్లు సమావేశమైనారు. ప్రభుత్వం ప్రత్యేక సలహాదారుగా భారత సైన్యం మాజీ ఇంజనీర్ ఇన్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ హర్పాల్ సింగ్‌ను నియమించి టన్నెల్ తవ్వకం ఆయన ఆధ్వర్యంలో చేస్తున్నారు. ప్రఖ్యాత టన్నెల్ నిపుణుడు కల్నల్ పరీక్షిత్ మెహ్రాను పర్యవేక్షణకు తెలంగాన ప్రభుత్వం నియమించింది.

# గోల్ఫ్ ఈవెంట్ రాష్ట్రానికి రావడం గర్వకారణం

## ఐజిఎఫ్ఆర్ వరల్డ్ గోల్ఫ్ ఛాంపియన్‌షిప్‌ను ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 2:** గోల్ఫ్ చిరునామాగా మారుతున్న హైదరాబాద్ మరో అతిపెద్ద టోర్నీకి వేదికైంది. తొలిసారి భారత్ ఆతిథ్యమిస్తున్న ప్రతిష్టాత్మక 60వ ఐజీఎఫ్ఆర్ వరల్డ్ గోల్ఫ్ ఛాంపియన్ షిప్పు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. వారం రోజుల పాటు జరిగే ఈ చాంపియన్ షిప్ లో 24 దేశాలకు చెందిన 180 మంది రోటరీ గోల్ఫ్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. పలు సేవా కార్యక్రమాలను నిర్వహించే రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ గోల్ఫింగ్ ఫెలోషిప్ ఆఫ్ రోటారియన్స్ (ఐజిఎస్ఆర్) సహకారంతో ప్రసూతి శిశు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రతీ ఏడాదీ దీనిని నిర్వహిస్తోంది. హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్, బౌల్టర్ హిల్స్ గోల్ఫ్ అండ్ కంట్రీ క్లబ్, వూటీ గోల్ఫ్ కౌంటీలలో ఈ ఛాంపియన్ షిప్ జరుగుతుంది. ఈ టోర్నీ ద్వారా కేవలం గోల్ఫ్ క్రీడ ప్రమోషన్ కోసమే కాకుండా మన దేశంలోని పర్యాటక ప్రాంతాల ప్రత్యేకతలు, అతిథ్యం వంటి వాటిని విదేశీ గోల్ఫర్లకు అందించడమే లక్ష్యంగా ఉండబోతోంది. హైదరాబాద్‌లో అద్భుతమైన ఫలఖ్‌నామా ప్యాలెస్, గోల్కొండ ఫోర్ట్ వంటి టూరిజం స్పాట్స్ నూ ఈ ఛాంపియన్‌షిప్ లో భాగం చేశారు. టోర్నీలో ఆడుతున్న గోల్ఫర్లకు ఈ పర్యాటక ప్రాంతాల ప్రత్యేకతలను వివరిస్తూ సందర్శన ఏర్పాటు చేయనున్నారు. 60వ ఐజీఎస్ఆర్ వరల్డ్ గోల్స్ ఛాంపియన్ షిప్ ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు దీనిలో పాల్గొంటున్న గోల్ఫర్లకు అభినందనలు తెలిపారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఇంత పెద్ద అంతర్జాతీయ గోల్ఫ్ ఈవెంట్ కు అతిథ్యమిచ్చే అవకాశం తెలంగాణకు రావడం గర్వంగా భావిస్తున్నట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున టూరిజం శాఖ మంత్రిగా ఎటువంటి మద్దతు కావాలన్నా అందిస్తామని తెలిపారు. ప్రపంచంలోనే అత్యుత్తమ గోల్ఫ్ కోర్సులు హైదరాబాద్ లో ఉండడం, వాటిలోనే ఈ అతిపెద్ద టోర్నీ జరుగుతుండడం సంతోషంగా ఉందని మంత్రి జూపల్లి చెప్పారు.

# తల్లి చనిపోయింది అనుకున్నారు..

## 10 యేళ్ల తర్వాత ఇంటికితిరిగి వచ్చినందుకు సంతోషించారు..

### అన్నం పౌండేషన్ సేవలు అభినందనీయం.

**పినపాక, నవంబర్ 2,ప్రభాతవార్త:** తమ తల్లి చనిపోయిందనుకొని కర్మకాండలు నిర్వహించి, తీరా బ్రతికి ఉండి తిరిగి ఇంటికి రాగ కన్నబిడ్డలు సంతోషించిన ఘటన మండలంలో ఎలిసిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది, ఘటనపై కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం 10 సంవత్సరాల క్రితం తమ తల్లి గోదావరి వరదల్లో కొట్టుకుపోయి చనిపోయిందనుకొని, కుమార్తెలు, కొడుకులు కర్మకాండ నిర్వహించడమే కాకుండా తల్లి పేరుతో సంవత్సరికలు సైతం నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో తమ తల్లి బతికే ఉందంటూ వార్త అందడంతో కుటుంబ సభ్యులు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. చనిపోయిందనుకున్నా కోటమ్మ మహారాష్ట్రలో ఇంతకాలం జీవించి ఉండగా ఆమెను అక్కడ నుండి ఆమె వివరాలు తెలుసుకొని ఖమ్మం పట్టణనికి చెందిన అన్నం ఫౌండేషన్ ఆదివారం స్వగృహానికి చేర్చింది. పదేళ్ల తర్వాత కోటమ్మ తిరిగి రావడంతో ఆ కుటుంబంలో విషాదం తొలగిపోయింది. ఫౌండేషన్ సేవలకు కుటుంబ సభ్యులు అన్నం ఫౌండేషన్ నిర్వాహకులు శ్రీనివాసరావుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. శ్రీనివాసరావు స్వయంగా కుటుంబ సభ్యులతో మహారాష్ట్రకు వెళ్లి ఖమ్మం వరకు చేర్చడమే కాకుండా తమ సంస్థ అన్నం పౌండేషన్ వ్యాన్ లో కోటమ్మ స్వగృహం ఎలిసిరెడ్డిపల్లి కుటుంబ సభ్యుల వద్దకు చేర్చారు. మానవత్వం చాటుకున్న అన్నం శ్రీనివాసరావును అభినందిస్తూ గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు.
అనంతరం అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదలకు, అనాథలకు సేవ చేయడం తనకు ఎంతో తృప్తినిస్తుందని తెలిపారు. చనిపోయిందని భావించిన తమ కూతుర్ల,కొడుకుల వద్దకు కోటమ్మను తిరిగి చేర్చడం ఆనందంగా ఉందని తెలిపారు. తమతల్లి తమ వద్దకు రావడంతో కూతుర్లు, కొడుకు ఆనందం వ్యక్తం చేశారు.




ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరామ్‌కు ఫిర్యాదు చేస్తున్న బల్మూరి వెంకట్, అద్దంకి దయాకర్

# సర్వే సంస్థలపై చర్యలు తీసుకోవాలని

## ఎన్నికల అధికారులకు ఎమ్మెల్సీల ఫిర్యాదు

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), నవంబరు 2, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి సర్వేలు నిర్వహిస్తూ అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరాంకు ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, అద్దంకి దయాకర్ ఫిర్యాదు చేశారు. కేకే సర్వే, టీవీ5, యూట్యూబ్ చానెళ్లు ఎన్నికల్లో గెలుపోటములపై చేస్తున్న ప్రచారంపై చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులో కోరారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా ఈ చర్యలకు పాల్పడుతున్నారని అందులో పేర్కొన్నారు. ఈ అధ్యయనాల వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలంటూ అందులో కోరారు.

# పకడ్బందీగా విత్తన చట్టం.. నష్టపోయిన రైతులకు పరిహారం

## డ్రాఫ్ట్ కమిటీ భేటీలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త :** రాష్ట్రంలో నకిలీ, కల్తీ విత్తనాలతో రైతులు నష్ట పోకుండా పగడ్బందీగా విత్తన చట్టం తీసుకు రానున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. హైదరాబాద్‌లో ఆదివారం తెలంగాణ విత్తన ముసాయిదా చట్టం2025 పై, డ్రాఫ్ట్ కమిటీ సభ్యులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయంలో విత్తనం అనేది ప్రాథమిక అవసరం అనీ, వ్యవసాయంలో నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రావడం వల్ల తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారన్నారు. విత్తన చట్టం 1966, విత్తన నియంత్రణ ఉత్తర్వు 1983 అమలులో పలు లోపాలు ఉండటంతో విత్తన సంస్థలు చట్టంలోని బాలహీనతను దుర్వినియోగం చేస్తున్నాయని ఆరోపించారు. దాన్ని అధిగమించేందుకు వీలుగా డ్రాఫ్ట్ కమిటీ వేసినట్లు చెప్పారు. ప్రస్తుత ముసాయిదా తెలంగాణలో విత్తన ఉత్పత్తికి సంబంధించి తయారు చేయడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానంగా విత్తన రైతుల హక్కులు, సంక్షేమం కాపాడడం, రైతుకు కంపెనీకి మధ్య జరిగే ఒప్పందాల్లో న్యాయం, నాసిరకం విత్తనాల వల్ల నష్టం కలిగితే పరిహారం చెల్లించే విధంగా పారదర్శకత, భాధ్యత అలాగే నియంత్రణలను బలోపేతం చేయడం, సాంప్రదాయ విత్తనాల పరిరక్షణ, నిల్వ ప్రోత్సాహం వంటి అంశాలను మొత్తం 8 ఆద్యాయాలు, 32 సెక్షన్లలో పొందుపర్చినట్లు తెలిపారు. అలాగే విత్తనోత్పత్తికి సంబంధించి సంస్థాగత వ్యవస్థ ఏర్పాటు చేయడం, విత్తన ఉత్పత్తి నియంత్రణ, పర్యవేక్షణ మరియు వివాదపరిష్కారాలు సైతం పొందు పరచడం జరిగిందన్నారు. అంతే గాక విత్తన రైతుల సంక్షేమం కోసం విత్తన రైతులకు క్రెడిట్ పెంచి ఇవ్వడం, విత్తనోత్పత్తిపై సాంకేతిక శిక్షణ కార్యక్రమాలు రూపొందించడం, సీడ్ కో ఆపరేటివ్ లు మరియు కమ్యూటి సీడ్ బ్యాంకులకు ఆర్థిక సహాయం లాంటి విషయాలు కూడా అమలు చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందని వెల్లడించారు. విత్తన ఉత్పత్తి నియంత్రణ కోసం రాష్ట్ర లైసెన్స్ ఉన్న సంస్థలకే అనుమతి, రైతు, ఆర్గనైజర్, కంపెనీ మధ్య త్రి పక్ష ఒప్పందం, కంపెనీలు విత్తన ప్రోగ్రాం సమర్పించడం తప్పనిసరి చేయడం చెల్లింపులో 2/3 భాగం సరఫరా కాలంలో మిగతా భాగం, తరవాత 30 రోజుల్లో చెల్లించే విధంగా మరియు రిజిస్ట్రేషన్ కు నిర్దిష్ట కాల పరిమితి విధించడం లాంటివి ఉన్నాయని వివరించారు. ప్రస్తుతం చట్టంలో ఉన్న అన్నీ నిబంధనలను, విత్తన కంపెనీల నియంత్రణలో ఉన్న సాధ్య సాధ్యలను పూర్తిస్థాయిలో పరిశీలించి వాటిని అమలు చేయడం ప్రస్తుత కర్తవ్యం అనీ పేర్కొన్నారు. కేవలం విత్తనోత్పత్తికే పరిమితం కాకుండా విత్తనం కొన్న ప్రతీరైతుకు, పంట నష్టపోయిన సందర్భములో న్యాయం జరిగే విధంగా చూడడం మన తక్షణ భాద్యత అని, ఇందుకు ప్రస్తుత చట్ట పరిధిలో ఉన్న అన్నీ అవకాశాలు పరిశీలించాల్సిందిగా సూచించారు. అదే విధంగా చట్ట బద్ధంగా వ్యవహరిస్తూ, నాణ్యమైన విత్తనోత్పత్తి చేసి రైతులకు నాణ్యమైన విత్తనాలను అందిస్తూన్న కంపెనీలకు ప్రోత్సాహం అందించడంతో పాటు, రాత్రికి రాత్రే, పుట్టుకొస్తు అనధికారికంగా ఉత్పత్తి చేస్తున్న కంపెనీల పట్ల కఠినంగా వ్యవహరించే విధంగా చూడాలని స్పష్టం చేశారు. వీటిని నియంత్రించే విధంగా ముసాయిదా రూపకల్పన జరగాలని ఆకాంక్షి ంచారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపి, సీడ్ కార్పొరేషన్ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి, సీడ్ డైరెక్టర్ నగేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భార్య, వదిన, కూతురిని చంపి ఆత్మహత్య చేసుకున్నాడు..

## కుల్కచర్లలో దారుణం



పెద్ద కూతురు అపర్ణ



నిందితుడు యాదయ్య



భార్య అలవేలు



వదిన అనుమమ్మ

**కుల్కచర్ల , నవంబరు 2, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో దారుణం చోటుచేసుకుంది. భార్య అక్రమ సంబంధం పెట్టుకుందని అనుమానంతో భార్యతో పాటు, వదిన, కూతురిని హత్య చేసి, తాను ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన వేపూరి యాదయ్య, అలవేలు దంపతులకు 14 సంవత్సరాల క్రితం పెళ్లి చేసుకున్నారు. వీరికి ఇద్దరి కూతుర్లు ఉన్నారు. గత కొన్ని రోజులుగా భార్యపై అక్రమ సంబంధం ఉందని అనుమానంతో తరచూ గొడవలు పడుతుండేవాడని శనివారం పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ జరిగింది. పెద్దమనుషులు నచ్చజెప్పి ఇంటికి పంపించడంతో నా పరువు పోయిందని ఆదివారం తెల్లవారు జామున 3.30 గంటలకు ఇంట్లో నిద్రిస్తున్న భార్య అలివేలు (32), కూతుళ్ల అపర్ణ (13), శ్రావణి (10), వదిన హనుమమ్మ (40)లపై కత్తితో కిరాతకంగా దాడి చేశాడు. అనంతరం తానూ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దాడితో గాయాలపాలై ప్రాణాలతో బయటపడ్డ యాదయ్య పెద్ద కూతురు అపర్ణ స్పృహలోకి వచ్చి పక్కింటి వారికి జరిగిన ఉదంతాన్ని తెలిపింది. స్థానికులు వచ్చి చూసేసరికి భార్య, వదిన, చిన్న కూతురుతో పాటు యాదయ్య మృతి చెందినట్లు గుర్తించారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకున్న గాయాలపాలైన అపర్ణను ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిసరాలను పరిశీలించి శవపరీక్షల నిమిత్తం మృతదేహాలను పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. మృతురాలు అలివేలు అన్న తోక నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రిన్సిపాల్ వేధింపులు తట్టుకోలేకనే గురుకుల విద్యార్థినుల ఆందోళన

## బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 2:** షాద్‌నగర్ బైపాస్ రోడ్డుపై సాంఘిక సంక్షేమ గురుకుల కాలేజీ విద్యార్థినులు చేపట్టిన ఆందోళనపై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తీవ్రంగా స్పందించారు. అసలేం జరుగుతున్నది తెలంగాణలో అని సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రిన్సిపల్ శైలజ వేధింపులు తట్టుకోలేక ఎన్‌హెచ్ 44పై గురుకుల విద్యార్థినులు ఆందోళన చేశారు. మఫ్టీలో ఉన్న మహిళా కానిస్టేబుల్ విద్యార్థినులపై దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యార్థినులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి వాహనాల్లో ఎక్కించడం దారుణమన్నారు. అసలేం జరుగుతున్నది తెలంగాణలో రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. ఇదేనా ఇందిరమ్మ పాలనలో అమ్మాయిలకు అందుతున్న న్యాయం. విద్యా శాఖ మంత్రిగా వారి సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, ఇలా అరెస్ట్ చేస్తారా? మహిళల గురించి కాంగ్రెస్ సర్కార్ చెప్పేదొకటి.. చేసేదొకటి.. జూబ్లిహిల్స్‌లో మహిళలే మిమ్మల్ని ఓడించి, మీకు బుద్ధి చెప్తారు అని ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

# మణుగూరు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ దహనం

## కాంగ్రెస్ అరాచకత్వానికి చరమగీతం పాడుదాం: కెటిఆర్ ఫైర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 2:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పార్టీ కార్యాలయం దహనం చేసిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేశారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గూండాల రాజ్యం, రౌడీయిజం పెరిగిపోయిందన్నారు. ఈ సంఘటన తెలుసుకున్న వెంటనే కేటీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావుతో ఫోన్‌లో మాట్లాడారు. 60 లక్షల భారత రాష్ట్ర సమితి కుటుంబమంతా మణుగూరు పార్టీ శ్రేణులకు తోడుగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలన్నారు. త్వరలోనే మణుగూరును సందర్శించి, అదే ప్రాంతంలో పార్టీ కార్యాలయానికి శంకుస్థాపన చేసి నిర్మాణం చేసుకుందామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రౌడీ మూకలకు, వారి అరాచకత్వానికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం నలుమూలలా, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర రాజధాని దాకా ప్రతిచోటా రౌడీల రాజ్యం నడుస్తోందని, అరాచకత్వం కొనసాగుతోందని, దీనికి చరమగీతం పాడే రోజు దగ్గర్లో ఉందని ఫైర్ అయ్యారు. ఆదివారం ఉదయం మణుగూరు బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడ్డారు. కార్యాలయంలోని ఫర్నీచర్‌ను ధ్వంసం చేసి పెట్రోల్ పోసి తగులబెట్టారు. అనంతరం బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడికి దిగారు. దీంతో మణుగూరులో ఒక్కసారిగా టెన్షన్ వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలి వద్ద భారీగా మోహరించి పరిస్థితిని అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు. తమ పార్టీ కార్యాలయాన్ని ఆక్రమించి బీఆర్ఎస్ కార్యాలయంగా.. చేసుకున్నారని కాంగ్రెస్ శ్రేణులు ఆరోపిస్తున్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పెరిగిన పిజి సీట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 2:** రాష్ట్రానికి నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) గుడ్ న్యూస్ చెప్పింది. 2025-26 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో మరో 75 పీజీ సీట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సౌకర్యాలు మెరుగుపడడంతో 7 కాలేజీల్లో పీజీ సీట్లకు ఎన్ఎంసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్త మెడికల్ కాలేజీల్లోనూ పీజీ సీట్ల పెంపుతో వైద్య విద్యార్థులకు మరిన్ని అవకాశాలు లభించనున్నాయి. ఈ ఏడాది నుంచే అడ్మిషన్లు ప్రారంభిస్తున్నట్లుగా ఎన్ఎంసీ స్పష్టం చేసింది. నల్గొండ 19, రామగుండం 16, సూర్యాపేట 16, సిద్ధిపేట 8, మహబూబ్ నగర్ 4, నిజామాబాద్ 4, ఉస్మానియా మెడికల్ కాలేజీ 4 సీట్లు (మొత్తం 75 సీట్లు) కేటాయిస్తూ ఎన్ఎంసీ అదేశాలిచ్చిందని డీఎంఈ కార్యాలయ వర్గాలు తెలిపాయి.
పీజీ సీట్ల పెంపుతో రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ సీట్ల సంఖ్య గణనీయంగా పెరగనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ సీట్లు 1191 ఉంటే పెరిగిన సీట్లతో కలిపి 1266 కానుంది. కాగా ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో పీజీ సీట్ల సంఖ్య 1789. మొత్తంగా 3055 పీజీ మెడికల్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ప్రస్తుతం పెంచిన 75 సీట్లతో పీజీ వైద్య విద్య మరింత బలోపేతం అవుతుంది. స్పెషాలిటీ వైద్యుల రెండో స్థాయి నగరాలు, పట్టణాలు, జిల్లా కేంద్రాలకు సైతం విస్తరిస్తుంది.

# వెయ్యేళ్ల నాటి పాదాలు.. శివలింగాలను కాపాడుకోవాలి

## పురావస్తు పరిశోధకుడు డా.ఈమని శివనాగిరెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 2, ప్రభాతవార్త:** అచ్చంపేట మండలం కొండనాగుల గ్రామ శివారులో ఉన్న శివాలయం ముందున్న బండపై చెక్కిన పాదాలు, శివలింగాలను కాపాడుకోవాలని పురావస్తు పరిశోధకులు ప్లీచ్ ఇండియా ఫౌండేషన్, సీఈవో డా.ఈమని శివనాగిరెడ్డి అన్నారు. స్థానిక గంగాగౌరీ రామలింగేశ్వరాలయ కమిటీ అధ్యక్షులు అంబటి లింగమయ్య ఇచ్చిన సమాచారం మేరకు ఆదివారం ఆయన శివాలయం ముందు బండపై పాదాలు, 6 చిన్న శివలింగాలు చెక్కి ఉన్నాయన్నారు. 53 సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రక నేపథ్యం ఉన్న పాదముద్రలు, శివలింగాలు కళ్యాణీ చాళుక్యుల (సా.శ. 11వ శతాబ్దం) కాలం నాటివి అన్నారు. చారిత్రక నేపథ్యానికి సంబంధించిన జ్ఞానం, చరిత్రపై అవగాహన లేని క్వారీ పని వాళ్ల వల్ల ఆ చారిత్రక గుర్తులకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్థానిక నాయకత్వం ఎన్నో దశాబ్దాల చారిత్రక ప్రాధాన్యత గల ఈ శిల్పాలను కాపాడి భావి తరాలకు అందించాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. ఆయనతో పాటు కాట్రాజు తిరుపతయ్య, అంబటి నరసింహా, నిమ్మల రాజు, తెలుగు ఎల్లయ్య, శిల్పి వెంకటరెడ్డి పాల్గొన్నారు.



పాద ముద్రలను పరిశీలిస్తున్న దృశ్యం

# మహిళల వన్డే ప్రపంచకప్ భారత్ కైవసం


## బ్యాటింగ్, బౌలింగ్‌లో చెలరేగిన ఉమన్ ఇండియా

## 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఓటమి

**నవీముంబయి, నవంబరు 2:** తొలి ప్రపంచకప్ వేటలో భారత్ విజయం సాధించింది. 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై విజయదుందుభి మోగించి దశాబ్దం కలను నెరవేర్చింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన భారత్ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 298 పరుగులుచేసి దక్షిణాఫ్రికాకు 299 పరుగుల లక్ష్యం విధించింది. ఓపెనర్ షఫాలీ వర్మ(87), దీప్తి శర్మ(58)లు అర్ధ శతకాలతో కదం తొక్కగా ఫైనల్ చరిత్రలోనే రికార్డు పరుగులు చేసింది టీమిండియా. ఓపెనర్లు సెంచరీ భాగస్వామ్యంతో శుభారంభం ఇచ్చినా మిడిలార్డర్ వైఫల్యంతో 300 మార్క్ అందుకోలేకపోయింది. చివరి పది ఓవర్లో 69 రన్స్ మాత్రమే రావడంతో హర్మన్‌ప్రీత్ సేన 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేయగలిగింది. సొంత గడ్డపై వరల్డ్ కప్ ఫైనల్ ఆడుతున్న భారత జట్టు రికార్డు స్కోర్ చేసింది. దక్షిణాఫ్రికా బౌలర్లను ఉతికేస్తూ ఓపెనర్లు షఫాలీ వర్మ(87), స్మృతి మంధాన(45) శతక భాగస్వామ్యంతో బలమైన పునాది వేయగా మిడిలార్డర్‌లో దీప్తి శర్మ (58), రీచా ఘోష్(34)లు మెరుపు ఇన్నింగ్స్ ఆడారు. డెత్ ఓవర్లలో స్లో బాల్స్‌తో సఫారీలు కట్టడి చేయాలనుకున్నా వరల్డ్ కప్ ఫైనల్ చరిత్రలో రెండో అత్యధిక స్కోర్ నమోదు చేసింది టీమిండియా. ఈ జాబితాలో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉంది. వర్షం అంతరాయంతో టాస్ గంటకుపైగా ఆలస్యమైన మ్యాచ్‌లో భారత జట్టుకు శుభారంభం లభించింది. దక్షిణాఫ్రికా బౌలర్లను ఉతికేస్తూ బౌండరీలతో రెచ్చిపోయారు షఫాలీ వర్మ(87), స్మృతి మంధాన(45). సఫారీ ప్రధాన పేసర్ మరిజానే కాప్ తొలి ఓవర్‌లో ఒక్క పరుగు రాకున్నా రెండో ఓవర్లోనే ఖాకాకు షఫాలీ బౌండరీతో స్వాగతం పలికింది. ఇక నాలుగో ఓవర్లో కాప్‌ను బెంబేలెత్తిస్తూ వరుసగా రెండు ఫోర్లు కొట్టింది లేడీ సెహ్వాగ్. ఖాక వేసిన ఆరో ఓవర్లో మంధాన రెండు వరుస బౌండరీలతో స్కోర్ 40 దాటించింది. 21 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద మిథాలీ రాజ్ రికార్డును బ్రేక్ చేసింది మంధాన. 2017 వరల్డ్ కప్‌లో 409 పరుగులతో మాజీ కెప్టెన్ నెలకొల్పిన రికార్డును దాటేసింది. పవర్ ప్లేలో 64 రన్స్‌తో గట్టి పునాది వేసిన ఈ జోడీ సెంచరీ భాగస్వామ్యంతో సఫారీలను విసిగించింది. ప్రధాన పేసర్లు విఫలమైన వేళ బంతి అందుకున్న ట్రయాన్ మంధానను ఔట్ చేసి తొలి బ్రేకిచ్చింది. ఆ తర్వాత ఖాక వరుస ఓవర్లలో షఫాలీ, జెమీమా రోడ్రిగ్స్(24)ను ఔట్ చేసి ఒత్తిడి పెంచింది. 57 పరుగుల వద్ద షఫాలీకి సునే లుస్ క్యాచ్ వదిలేయడంతో లైఫ్ లభించింది. కానీ, 5 పరుగుల తేడాతో రెండు కీలక వికెట్లు పడిన వేళ దీప్తి శర్మ(58) తో కలిసి హర్మన్‌ప్రీత్ కౌర్(20) కీలక ఇన్నింగ్స్ ఆడాలనుకుంది. కానీ ఎలంబా ఓవర్లో తను అనూహ్యంగా క్లీన్‌బౌల్డ్ అయింది. కాసేపటికే డీక్లెర్క్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది అమన్‌జోత్. అనంతరం క్రీజులోకి వచ్చిన రీచా ఘోష్ (34) సిక్సర్‌తో స్కోర్ 250 మార్క్ దాటింది. డెత్ ఓవర్లలో సఫారీలు మెరుగ్గా బౌలింగ్ చేసినా రీచా, దీప్తిలు బౌండరీలతో స్కోర్ వేగం పెంచారు. అయితే ఖాకా ఓవర్లో సిక్సర్‌కు యత్నించిన రీచా బౌండరీ వద్ద డెర్క్‌సెన్ చేతికి చిక్కింది. ఆఖరి ఓవర్లో ఆరు పరుగులే రావడంతో భారత జట్టు నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 298 పరుగులుచేసింది. తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన దక్షిణాఫ్రికా జట్టు 45.3 ఓవర్లలోనే 246 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో 53 పరుగుల తేడాతో భారత మహిళా జట్టు ప్రపంచకప్ కైవసం చేసుకుంది.

# తెర

## అందాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్న నర్గీస్ ఫక్రీ



ఈమె బాలీవుడ్ లో తన అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా నటనతో అంతకుమించి పెర్ఫార్మెన్స్ కనబరుస్తూ అభిమానుల హృదయాలను దోచుకుంటోంది. సెలబ్రిటీలు అంటే ఎప్పుడు గ్లామర్ లుక్ లోనే కాకుండా.. అప్పుడప్పుడు సాంప్రదాయంగా కూడా కనిపిస్తూ అందరిని ఆశ్చర్యపరుస్తూ ఉంటారు. అందులో భాగంగానే కొంతమంది చీర కట్టుకుంటే.. మరికొంతమంది లెహంగా ధరించి తమ అందాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే తాజాగా తన అందాలతో మరొకసారి ప్రేక్షకులను అలరించే ప్రయత్నం చేసింది ప్రముఖ బ్యూటీ. ఈమె బాలీవుడ్ లో తన అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా నటనతో అంతకుమించి పెర్ఫార్మెన్స్ కనబరుస్తూ అభిమానుల హృదయాలను దోచుకుంటోంది. తాజాగా పీచ్ కలర్ లెహంగా ధరించి తన అందాలతో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన ఈ లెహంగా అటు అబ్బాయిలనే కాదు అమ్మాయిలను, ఫ్యాషన్ ప్రియులను కూడా ఆకట్టుకుంటుంది అని చెప్పవచ్చు. ఇంతకీ ఆమె ఎవరనుకుంటున్నారా ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ నర్గీస్ ఫక్రీ. చాలా హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన ఈ లెహంగా ఈమె అందాన్ని మరింత రెట్టింపు చేసింది అనడంలో సందేహం లేదు. ఏదేమైనా నర్గీస్ ఫక్రీ తాజాగా షేర్ చేసిన ఈ గ్లామర్ ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.

## నేను చేసిన క్యారెక్టర్ అందరికీ నచ్చుతుంది

### ఈవెంట్‌లో సుధీర్ బాబు

నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించే ఈ పాన్ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరు ణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హల్, నిఖిల్ నందా నిర్మించారు. ఈ చిత్రంలో శిల్పా శిరోధ్కర్ కీలక పాత్ర పోషించారు. జటాధర నవంబర్ 7న హిందీ,తెలుగు భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రీరిలీజ్ ఈవెంట్ లో నవ దళపతి సుధీర్ బాబు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మాకు బ్లెస్ చేయడానికి వచ్చినగెస్ట్‌లందరికీపేరుపేరునాథాంక్యూ సోమచ్. అభిమానులందరికీ థాంక్యూసోమచ్. ఈరోజుకొన్నినిజాలుషేర్‌చేసుకోవాలను కుంటున్నాను. సుధీర్ బాబు అంటే ఎవరు? ఈ ప్రశ్న నన్ను నేను చాలాసార్లు అడిగాను. కృష్ణఅల్లుడు, మహేష్ బాబు బావ. ఇది నేను గర్వంగా ప్రేమగాఒప్పుకుంటున్నాను. నేను యాక్టర్ అవ్వాలనుకున్న మూమెంట్ తలచుకుంటే భయమేస్తుంది. యాక్టర్ అవ్వాలని కోరుకునే పర్మినెంట్గా చంపేయాలనుకున్నాను. ఎందుకంటే కోరిక ఎంత బలంగా ఉందో రెస్పాన్సిబిలిటీకూడాఅంతేఉంది. యాక్టర్‌గాసక్సెస్అవుతానా? ప్రేక్షకులు నన్ను యాక్సెప్ట్ చేస్తారా? ఇలా చాలా భయాలు ఉండేవి. కాకపోతే నేను మొండి వాడిని. ఒకస్పోర్ట్స్ పర్సన్‌ని. మా ఇంట్లో అమ్మానాన్న ప్రయత్నించడమే నేర్పించారు. ఆగిపోవడంఎప్పుడూ నేర్పించలేదు. కృష్ణఅల్లుడు, మహేష్ బావగానే ప్రయత్నాలు మొదలు పెట్టాను. ఎంతోమందినిర్మాతలను కలిసాను. అడిషన్స్ ఇచ్చాను. యాక్షన్ వీడియోలు పట్టుకునిప్రతిఆఫీస్‌కితిరిగాను. నాకుదొరికింది ఒక ఎక్స్ట్రా గాఒకకాఫీ మాత్రమే. అంతకుమించి నేను ఏది కూడాఅడ్వాంటేజ్ తీసుకోలేదు. కృష్ణానగర్ కష్టాలు తెలియకకోవచ్చు కానీ ఫిలింనగర్ బాధలు తెలుసు. తిండి లేకపోతే ఆ బాధ ఎలా ఉంటుందో నాకు తెలియదుగానీ, కళ్ళ ఎదురుగా తిండి వుండి నిరాశతో ముద్ద దిగిన ఆ బాధ ఎలా ఉంటుందో నాకు తెలుసు. బస్సులో నేను ట్రావెల్ చేయకపోవచ్చు. కానీ కారులో కూర్చుని ఏడవడం తెలుసు. ఇవన్నీ నేను సింపతి కోసం చెప్పట్లేదు. అలా అయితే నా మొదటి సినిమా అప్పుడే చెప్పేవాడిని. ఇప్పుడు నాకు సింపతీ అవసరం లేదు. ప్రేమగౌరవం చాలు. మీరంద రూమహేష్‌బాబుపై ప్రేమతోనే వచ్చారు. అందరికీ థాంక్యూ సో మచ్. కానీ ఇందులో ఎవరో ఒకరు ఏదో మూలన నాకోసం వచ్చి ఉంటారు. నా కోసంచప్పట్లు కొట్టి ఉంటారు. నాస ్మనసుకు తెలుస్తుంది. ఎవరో ఒకరు నా కోసమైతే వచ్చారు. మీ కష్టపడతాను. కానీఆఒక్కడి కోసం ప్రాణం పెట్టేస్తాను. గెలిచే వరకు కూడా పోరాడాలి. లేదా చచ్చే వరకు పోరాడాలి. జటాధరలో డైలాగ్ ఇది. నా రియల్ లైఫ్ లో కూడా యూజ్ అవుతుంది. ఒక్క సినిమా చాలు అనుకున్న వాడిని 20 సినిమాలు చేశాను. అందులో హిట్లు ఉన్నాయిఫ్లాపులుఉన్నాయి. కృష్ణఅల్లుడు, మహేష్ బావ.. సుధీర్‌బాబు. చాలామంది నెపోకిడ్ అని అంటున్నారు. నిజానికి అలాంటిదిఏమీ లేదు. ఇవన్నీ మనస్ఫూర్తిగా మీతో చెప్పాలనిపించింది. జటాధరనే నుచేసిన20సినిమాల్లో దిబెస్ట్‌స్క్రిప్ట్. సినిమా చూస్తున్నప్పుడుమీకే అర్థ మవుతుంది. ఇప్పటివరకు తెలుగు సినిమా ఇండస్ట్రీలోఇలాంటిక్యారెక్టర్ ఏ హీరో చేయలేదు .ఘోస్ట్‌హంటర్‌క్యారెక్టర్‌లో కనిపిస్తాను. కాకపోతే దెయ్యాలపై తనకి నమ్మకం ఉండదు. సినిమా చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. ధనపిశాచి బ్యాక్గ్రౌండ్ తీసుకుని డైరెక్టర్ వెంకట్ చాలా అద్భుతంగా ఈ సినిమాను తీశారు. ఈ సినిమా దెయ్యాలుదేవుడు ఉన్నాయని నమ్మేవారికి, లేవని నమ్మేవారికి ఇద్దరికీ సమానంగా నచ్చుతుంది. ప్రతి దానికి ఒకసైంటిఫిక్ రీజన్ తో చెప్పడం జరిగింది. నవంబర్7నఅందరు సినిమా చూడాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. నిర్మాత ప్రేరణ నా దగ్గరికి వచ్చి ఈ కథ చెప్పినప్పుడు తను నా అభిమానం అని చెప్పింది. నాతో నువ్వు నానితో సినిమా చేయాలని చెప్పింది. తన చాలా సక్సెస్ఫుల్ సినిమాలు చేసింది. తను తెలుగులో సినిమా చేయడం తెలుగు సినిమాకి ఒక మంచి అడ్వాంటేజ్. ఇందులో విజువల్ ఎఫెక్ట్స్ అద్భుతంగా ఉంటాయి. డైరెక్టర్ వెంకట్ అభిషేక్ ఈ స్క్రిప్ట్ ని చాలా అద్భుతంగా తీశారు. సమీర్ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. రాజీవ్‌ఈ సినిమాకి ఇచ్చిన మ్యూజిక్ అద్భుతంగా ఉంటుంది.




అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నవంబర్ 7న అందరూ రెడీ అయిపోండి. ఫ్యామిలీ డ్రామా, శివతాండవం.. ఇలా చాలా ఎలిమెంట్స్ ఉంటాయి. కార్తికేయలో కృష్ణుని గురించి చెప్పే ఒక ఎపిసోడ్ ఉంటుంది. అలానే ఈ సినిమాలో కూడా శివుని గురించి చాలా మంచి ఎపిసోడ్స్ ఉంటాయి. డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ... సుదీర్ గారి కొత్త సినిమా ట్రైలర్ టీజర్ ఏది రిలీజ్ అయిన అందులోఆయన హార్డ్ వర్క్ కనిపిస్తుంది. ఆయన సినిమా ఎప్పుడు రిలీజ్ అయిన ఖచ్చితంగా హిట్ అవ్వాలని పాజిటివ్ ఫీలింగ్ వస్తుంది. జటాధర టైటిల్ చాలా పవర్ ఫుల్ గా ఉంది. ఈ సినిమా అద్భుతంగా ఆడాలని ఆ పరమశివుని వేడుకుంటున్నాను. ప్రేరణ శివిన్ కి ఆల్ ది వెరీ బెస్ట్. ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. ట్రైలర్ చాలా అద్భుతంగా ఉంది. లాస్ట్‌షాట్ అదిరిపోయింది. టెక్నికల్గా బ్రిలియంట్ అనిపిస్తుంది, ట్రైలర్ చూస్తుంటే థియేటర్స్ లో చూడాల్సిన సినిమా అనిపిస్తుంది. నవంబర్ 7నరిలీజ్ అవుతుంది. తప్పకుండాఅందరూ వెళ్లిథియేటర్స్‌లో చూడాలని కోరుకుంటున్నాను శిల్పా శిరోద్కర్ మాట్లాడుతూ...సుధీర్‌బాబు మాకు ఫ్యామిలీ. మాఫ్యామిలీకి జనరేషన్స్‌గా మీరు సపోర్ట్‌ని అందిస్తున్నారు. నవంబర్ 7న కూడా మీ అందరి సపోర్టు ఉండాలని కోరుకుంటున్నాను. చాలా ప్రేమతో చేసాం. సుధీర్ బాబు అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. ట్రైలర్ లో చివరి షాట్ మెస్మరైజింగ్ గా ఉంది. మీ అందరూ కూడా చాలా పెద్ద హిట్ చేయాలని కోరుకుంటున్నాను. మేమందరం మహేష్ బాబు సినిమా కోసం ఎదురు చూస్తున్నాం. అంతకంటే ముందుఈ సినిమాని మీరందరూ కూడాచూడాలని కోరుకుంటున్నాను.

## 'వసుదేవ సుతం దేవం'నుంచి టైటిల్ సాంగ్ రిలీజ్



మాస్టర్ మహేంద్రన్ హీరోగా బేబీ చైత్ర శ్రీ బాదర్ల, మాస్టర్ యువ్వాంశ్ కృష్ణ బాదర్ల సమర్పణలో ధనలక్ష్మి బాదర్ల నిర్మాతగా వైకుంఠ్ బోను తెరకెక్కించిన చిత్రం'వసుదేవసుతం రెయిన్‌బో సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ మూవీకి సంబంధించిన పోస్టర్లు, మోషన్ పోస్టర్, గ్లింప్స్, టీజర్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇక తాజాగా ఈ చిత్రం నుంచి టైటిల్ సాంగ్‌ను హీరో ఆకాష్ జగన్నాథ్ రిలీజ్ చేశారు. 'వసుదేవసుతం దేవం 'అంటూ సాగే ఈ పాటను ఆకాష్ జగన్నాథ్ విడుదల చేశారు. చైతన్య ప్రసాద్ అందించిన సాహిత్యం, పవన్ శృతిక సముద్రాల గాత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఇక మెలోడీ బ్రహ్మ మణిశర్మ మరో చార్ట్ బస్టర్ సాంగ్ ఇచ్చినట్టుగా కనిపిస్తోంది. ఈ లిరికల్ వీడియోలో హీరో హీరోయిన్ జంట చూడముచ్చటగా ఉంది.

## శర వేగంగా 'ది బ్రెయిన్'



సస్పెన్స్, క్రైమ్ కథలకు ఎప్పుడూ ఆదరణ లభిస్తూనే ఉంటుంది. ఆడియెన్స్ ఇలాంటి జోనర్ లో వచ్చే చిత్రాలను ఎప్పుడూ సపోర్ట్ చేస్తూనే ఉంటారు. ఈ క్రమంలో ఎండ్లూరి ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై ఎండ్లూరి కళావతి నిర్మిస్తున్న సస్పెన్స్, క్రైమ్ చిత్రం 'ది బ్రెయిన్'. ఈ చిత్రానికి దర్శకుడు అశ్విన్ కామరాజ్ కొప్పాల. ఈ చిత్రంలో అజయ్, తన్విక, బేబీ దాన్విత, అజయ్ ఘోష్, శరత్ లోహిత్, జయ చంద్ర నాయుడు, రవి కాలే, జ్యోతి నటిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ చిత్తూరు జిల్లా పరిసర ప్రాంతాలలో శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు అశ్విన్ కామరాజ్ కొప్పాల మాట్లాడుతూ, ది బ్రెయిన్ చిత్రాన్ని క్రైమ్ అండ్ సస్పెన్స్ జానర్‌లో తెరకెక్కిస్తున్నాం. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెటు ్టకుని ఈ మూవీని తీస్తున్నాం. ఈ చిత్రానికి మాటలు పోతు గడ్డం ఉమా శంకర్ అందించారు. యూఎస్ విజయ్ కెమెరామెన్‌గా, ఎంఎల్ రాజా మ్యూజిక్ డైరెక్టర్‌గా మంచి అవుట్ పుట్ అందిస్తున్నారుఅని అన్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన అన్ని కార్యక్రమాల్ని పూర్తి చేసుకుని విడుదల తేదీని ప్రకటించనున్నారు.

## '45 ది మూవీ 'నుంచి సాంగ్ రిలీజ్



కరుణాడ చక్రవర్తి శివ రాజ్ కుమార్, రియల్ స్టార్ ఉపేంద్ర, రాజ్ బి శెట్టి వంటి అగ్ర నటులతో అర్జున్ జన్య తెరకెక్కిస్తున్న చిత్రం ‘45 ది మూవీ. ఈ మూవీని సూరజ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద శ్రీమతి ఉమా రమేష్ రెడ్డి, ఎం రమేష్ రెడ్డి భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఇప్పటి వరకు‘45 ది మూవీ నుంచి వచ్చిన పోస్టర్, గ్లింప్స్ అన్నీ కూడా ఆడియెన్స్‌లో భారీ హైప్‌ను పెంచేశాయి. ఈ చిత్రాన్ని డిసెంబర్ 25న విడుదల చేయబోతోన్నట్టుగా మేకర్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇక తాజాగా ఈ చిత్రం ఓ క్రేజీ సాంగ్‌ను చిత్రయూనిట్ రిలీజ్ చేసింది. గెలుపు తలుపు దొరికే వరకు దిగులుపడకుర్రా అంటూ సాగే ఈ క్రేజీ సాంగ్‌కు రోల్ రైడా తెలుగులో సాహిత్యాన్ని అందించారు. రోల్ రైడా, వినాయక్ కలిసి ఆలపించిన ఈ పాటకు జానీ మాస్టర్ క్రేజీ స్టెప్పుల్ని కంపోజ్ చేశారు. ఈ వీడియో సాంగ్‌లోని వాతావరణం, చుట్టూ కనిపిస్తున్న ఆ ఆఫ్రికన్స్ వారితో జానీ మాస్టర్ వేయించిన స్టెప్పులు అదిరిపోయాయి. ఇక ఈ పాటలో శివ రాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టి క్రేజీగా కనిపిస్తున్నారు. అర్జున్ జన్య ఇచ్చిన బాణీ కూడా చాలా డిఫరెంట్‌గా ఉంది. ప్రస్తుతం ఈ పాట యూత్‌ను అయితే తెగ ఆకట్టుకునేలా కనిపిస్తోంది. ఈ సినిమాకు డాక్టర్ కె రవి వర్మ, జాలీ బాస్టియన్, డిఫరెంట్ డానీ చేతన్ డిసౌజా వంటి వారు పోరాట సన్నివేశాల్ని కంపోజ్ చేయగా, అనిల్ కుమార్ మాటల్ని అందించారు. ఇక ఈ మూవీకి సత్య హెగ్డే కెమెరామెన్‌గా, కె.ఎం. ప్రకాష్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. త్వరలోనే అన్ని కార్యక్రమాల్ని పూర్తి చేసుకుని డిసెంబర్ 25న చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు. నటీనటులు : శివ రాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టి తదితరులు. సాంకేతిక బృందం.. నిర్మాణ సంస్థ: సూరజ్ ప్రొడక్షన్‌నిర్మాత:ఉమా రమేష్ రెడ్డి, ఎం రమేష్ రెడ్డికథ, సంగీతం, దర్శకత్వం: అర్జున్‌జన్యసినిమాటోగ్రాఫర్ : సత్య హెగ్డేఎడిటర్ : కె. ఎం ప్రకాష్‌గాయకులు : రోల్ రిడా, వినాయక్ సాహిత్యం: రోల్ రిడా.

## నాగార్జున కోసం రంగంలోకి దిగిన సందీప్ రెడ్డి వంగా..



అక్కినేని నాగార్జున కెరీర్ లో కల్ట్ క్లాసిక్‌మూవీ ..శివ..మళ్ళీ థియేటం ్లోకివస్తోంది. 4కే, డాల్బీ అట్మాస్‌తో ఈ నెలలోరీరిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో అల్లుఅర్జున్, శేఖర్‌కమ్ముల వంటి పలువురుసినీప్రముఖులు ఈసినిమాపై తమ అభిప్రాయాలు చేస్తున్నారు. లేటెస్టుగా సందీప్ రెడ్డి వంగా శివ సినిమా తనపై చూపినప్రభావంగురించి ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నాగార్జున సినిమాకి సందీప్ రెడ్డి వంగా ప్రచారం.. కింగ్‌అక్కినేనినాగార్జున కెరీర్‌లో ఎప్పటికీ నిలిచిపోయిన కల్ట్ క్లాసిక్ చిత్రాలలో ..శివ..ఒకటి. సెన్సేషనల్ డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ ఇండస్ట్రీకి పరిచయమైంది ఈ సినిమాతోనే. 1989లో వచ్చిన ఈచిత్రంఇండియన్‌సినిమా స్థితిగతులనే మార్చేసింది. ట్రెండ్‌సెట్టర్‌గా నిలిచింది. మూడున్నర దశాబ్దాలుగడిచినాఇప్పటికీ ఆసినిమా గురించి మాట్లాడుదుంటున్నామంటే, ఎలాంటి ఇంపాక్ట్ క్రియేట్ చేసిందనేది అర్థం చేసుకోవచ్చు. అయితే ఈజనరేషన్ ఆడియన్స్ కోసం ఈ చిత్రాన్నిమరోసారి థియేటర్లలోకి తీసుకొస్తున్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న నారా రోహిత్, శిరీష కొత్త దంపతులు

కొత్త దంపతులు నారా రోహిత్, శిరీష ఆదివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆదివారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి నారా రోహిత్ దంపతులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. గత నెల 30న నారా రోహిత్, శిరీషల వివాహం జరిగిన విషయం తెలిసిందే.

ఈ క్రమంలోనే కొత్త దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం తిరుమల వెంకన్న దర్శనానికి వచ్చారు. టీటీడీ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి వారి దర్శనం తర్వాత రంగనాయకుల మండపంలో నారా రోహిత్ దంపతులకు ఆలయ పండితులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.



## నాకెరీర్‌లో టర్నింగ్ పాయింట్ ట్రైలర్‌లాంచ్ ఈవెంట్‌లో స్టార్ శర్వా



చార్మింగ్ స్టార్‌శర్వా, అభిలాష్ రెడ్డి కంకర, యువి క్రియేషన్స్ 'బైకర్' స్టన్నింగ్ ఫస్ట్ ల్యాప్ గ్లింప్స్ లాంచ్ సినిమా డిసెంబర్ 6న థియేటర్లలో రిలీజ్‌చార్మింగ్ స్టార్ శర్వా స్పోర్ట్స్, ఫ్యామిలీ డ్రామా బైకర్ షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని యువి క్రియేషన్స్ నిర్మించింది. ఇటీవలే శర్వా స్పోర్ట్స్ గేర్‌తో బైకర్ అవతార్‌లో ఉన్నట్లు చూపించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. శర్వా జిమ్ స్టిల్స్ కూడా వైరల్ అయ్యాయి. ఈరోజు, మేకర్స్ సినిమా ఫస్ట్ ల్యాప్ గ్లింప్స్‌ను లాంచ్ చేశారు. ఇక్కడ ప్రతి బైకర్ కి ఒక కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ. చావుకి ఎదురెళ్ళే కథ. ఏం జరిగినా పట్టువదలని మొండివాళ్ళ కథ అనే పవర్ ఫుల్ వాయిస్‌ఓవర్‌తో గ్లింప్స్ ప్రారంభమవుతుంది. ఈ లైన్స్ బైకర్ లైఫ్ స్టయిల్, ప్రమాదాలు, పోరాటాలని అద్భుతంగా ప్రజెంట్ చేశాయి. గ్లింప్స్ అద్భుతమైన స్టంట్‌లతో ఆకట్టుకుంటుంది. 'ఇక్కడ గెలవడం గొప్పకాదు. చివరిదాక పోరాటం గొప్ప' అనే లైన్ ఈ సినిమా స్పిరిట్‌ను పర్ఫెక్ట్‌గా చూపించింది. దర్శకుడు అభిలాష్ రెడ్డి కంకర'బైకర్' ఎసెన్స్ ఈ గ్లింప్స్‌లోనే అద్భుతంగా చూపించారు. డైలాగ్‌లు స్ట్రాంగ్‌గా, విజువల్స్ గ్రిప్పింగ్‌గా ప్రేక్షకులను సీట్ల ఎడ్జ్‌లో ఉంచాయి. శర్వానంద్ ఈ పాత్ర కోసం కంప్లీట్ గా ట్రాన్స్‌ఫార్మ్ అయ్యారు. లీన్, అథ్లెటిక్‌లుక్‌తో ఆ పాత్రకు అవసరమైన డిటర్మిన్డ్ పర్సనాలిటీని అద్భుతంగా చూపించారు. మాళవిక నాయర్ హీరోయిన్‌గా, అతుల్ కులకర్ణి, బ్రహ్మాజీ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. హై స్పీడ్ బైక్ రేసింగ్ సన్నివేశాలను జె. యువరాజ్ అద్భుతంగా క్యాప్చర్ చేశారు. విజువల్స్ లైవ్ రేస్ చూస్తున్న ఫీలింగ్ ఇచ్చాయి. జిబ్రాన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ రష్‌ను మరింతగా పెంచగా, యూవీ క్రియేషన్స్ ప్రొడక్షన్ వాల్యూస్ ప్రతీ ఫ్రేమ్‌లో కనిపించాయి. అనిల్ కుమార్ పి ఎడిటింగ్, రాజీవన్ ప్రొడక్షన్ డిజైన్, ఎన్. సుందీప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడక్షన్, ఎ. పన్నీర్ సెల్వం ఆర్ట్ సూపర్విజన్.. మొత్తం టీమ్ టెక్నికల్‌గా అద్భుతమైన వర్క్ ఇచ్చారు. రేసింగ్‌పై ఫోకస్ చేసిన ఈ ఫస్ట్ ల్యాప్ గ్లింప్స్ సినిమాపై అంచనాలను పెంచేసింది. ‘బైకర్’ డిసెంబర్ 6న చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో చార్మింగ్ స్టార్ శర్వా మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా చేసినందుకు రాజశేఖర్‌కి థాంక్యూ. ఆయనతో పనిచేయడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. సినిమాలో ఆయన యాక్టింగ్ చూస్తున్నప్పుడు నిజంగానే గూజ్ బంప్స్ వచ్చాయి. బైకర్.. ఫస్ట్ మోటోక్రాస్ రేసింగ్ ఫిల్మ్ ఇన్ ఇండియన్ సినిమా అని గర్వంగా చెప్పగలం. ఈ సినిమా చేయడం అంత ఈజీ కాదు. చాలా పెద్ద ఛాలెంజ్. ఇందులో కనిపించినది ఏది కూడా సీజీ షాట్ కాదు. ఒరిజినల్ బైకర్స్ తో తీసిన ఒరిజినల్ స్టంట్స్. ఇండోనేషియా వెళ్లి బైకర్స్ తో అక్కడ షూట్ చేసి వచ్చాం. చాలా రిస్కులు, ఛాలెంజులు తీసుకున్నాం. ఒక గొప్ప సినిమా చేశామని గర్వంగా చెప్పుకోగలం.

## రాజేష్ ధ్రువ నటించిన సస్పెన్స్, థ్రిల్లర్ 'పీటర్' టీజర్ విడుదల..



సస్పెన్స్, థ్రిల్లర్ అనేది ఎప్పుడూ ఎవర్ గ్రీన్ జానర్. వృద్ధి స్టూడియోస్ పతాకంపై రవి హిరేమత్, రాకేష్ హెగ్గడే నిర్మాతలుగా సుకేష్ శెట్టి రచించి దర్శకత్వం వహించిన చిత్రం ‘పీటర్’. ఇందులో రాజేష్ ధ్రువ ప్రధాన పాత్రలో నటించగా, జాన్వి రాయల, రవిక్ష శెట్టి ముఖ్యమైన పాత్రల్లో నటించారు. గురువారం నాడు మేకర్స్ ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. జెస్సీ మళ్లీ వచ్చింది.. డెవిడ్‌ను ఇక్కడకు తీసుకురా.. చెండే వాయిద్యం అంటే మాకు దైవంతో సమానం.. ఎవరైనా అవమానిస్తే ఊరుకోను అంటూ సాగిన టీజర్ ఉత్కంఠను రేకెత్తించేలా సాగింది. 'పీటర్' టీజర్‌ను గమనిస్తే కేరళ సంప్రదాయం, కేరళ అందాల్ని అద్భుతంగా చూపించినట్టు కనిపిస్తోంది. టీజర్ కట్ చేసిన విధానం చూస్తుంటే.. సస్పెన్స్, థ్రిల్లర్ జానర్‌లో మరో అద్భుతమైన చిత్రం రానున్నట్టుగా అనిపిస్తోంది. ఈ టీజర్‌లో చూపించిన విజువల్స్, భయపెట్టేలా చూపించిన కెమెరా యాంగిల్స్, వెంటాడే నేపథ్య సంగీతం అన్నీ కూడా హైలెట్ అయ్యేలా కనిపిస్తోంది. పీటర్ కథ ఏంటి? జెస్సీ ఎవరు? అనే ఆసక్తికరమైన అంశాలకు త్వరలోనే సమాధానం రానుంది.

రాజేష్ ధ్రువ సినిమాలో ఇంటెన్స్ పర్ఫామెన్స్‌తో, అన్ని రకాల ఎమోషన్స్‌ను పలికించబోతోన్నాడని అర్థం అవుతోంది. సినిమాటోగ్రాఫర్ గురుప్రసాద్ నార్నాడ్ విజువల్స్ ఎంతో సహజంగా కనిపిస్తుండగా.. రిత్విక్ మురళీధర్ సంగీతం భయాన్ని, భావోద్వేగాన్ని పెంచేలా ఉంది. ఎడిటర్ నవీన్ శెట్టి కట్స్ మరింత ఇంట్రెస్టింగ్‌గా అనిపిస్తోంది. 'పీటర్'త్వరలోనే రిలీజ్ కానుంది. అన్ని కార్యక్రమాల్ని పూర్తి చేసుకుని ఇతర అప్డేట్‌లను మేకర్లను త్వరలోనే ప్రకటించనున్నారు. తారాగణం : రాజేష్ ధ్రువ, జాన్వీ రాయల, రవిక్షా శెట్టి, రామ్ నాదగౌడ్, వరుణ్ పటేల్, ప్రతిమా నాయక్, రఘు పాండేశ్వర్, రాధాకృష్ణ కుంబ్లే, దీనా పూజారి, సిద్దు, భరత్, మను కాసరగోడ్, రక్షిత్ దొడ్డెర తదితరులు

## 'దేవర2'లో మరో స్టార్ హీరోయిన్?



ఎన్టీఆర్ హీరోగా నటించిన ‘దేవర’ సినిమాకు భారీ కలెక్షన్స్ వచ్చాయి. అటు ఓటీటీలో కూడా అద్భుతంగా అదరగొట్టింది. ఈ నేపథ్యంలో సీక్వెల్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. పైగా దేవర పార్ట్2డిసెంబర్ లో షూట్ స్టార్ట్ కాబోతున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ సినిమా పై రోజుకొక రూమర్ వినిపిస్తోంది. ఈ క్రమంలోనే ఈ సినిమాలో మరో స్టార్ హీరోయిన్ నటించబోతుందని టాక్ నడుస్తోంది. ఆ హీరోయిన్ ప్రియాంక చోప్రా అని రూమర్. మరి ఈ రూమర్ లో ఎంత వాస్తవం ఉందో చూడాలి. కొరటాల శివ మాత్రం దేవర పార్ట్2 కథలో చాలా మార్పులు చేశారట. ఇందులో భాగంగానే ప్రియాంక చోప్రా పాత్రను క్రియేట్ చేశారని టాక్. కాగా ఈ మూవీ పార్ట్ 1 లో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించారు. సైఫ్ అలీఖాన్ విలన్ పాత్ర పోషించారు. అనిరుధ్ మ్యూజిక్ అందించారు.

అలాగే, ఈ చిత్రంలో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, అజయ్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. మొత్తానికి ఈ సీక్వెల్ పై భారీ అంచనాలు ఉన్నాయి. మరి ఆ అంచనాలను ఈ సీక్వెల్ ఏ రేంజ్ లో ఆకట్టుకుంటుందో చూడాలి.

## వెంకటేశ్ - చిరంజీవిల స్పెషల్ సాంగ్..

మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో మన శంకర వరప్రసాద్‌గారు" అనే ఫుల్ కామెడీ ఎంటర్ టైనర్ రాబోతుంది. ఈసినిమాలో మరో హీరో వెంకటేష్ కనిపించబోతున్న సంగతి తెలిసిందే. ఐతే, తాజాగా ఈ సినిమా గురించి వినిపిస్తున్న అప్ డేట్ ప్రకారం ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ను డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సాంగ్ కోసం ఓ స్టార్ హీరోయిన్ని ఎంపిక చేయాలని అనిల్ రావిపూడి ప్లాన్ చేస్తున్నాడట. కమర్షియల్ ఎలిమెంట్స్ ను దృష్టిలో పెట్టుకుని అనిల్ రావిపూడి ఈ సాంగ్ పై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. మరి ఈ సాంగ్ లో ఏ హీరోయిన్ నటిస్తోందో చూడాలి. కాగా ఈ సినిమా గురించి మెగాస్టార్ ఆ మధ్య మాట్లాడుతూ.. ‘ఈ సినిమా పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని.. ఈ మూవీ కథ తనకు నచ్చిందని చిరు ఆల్ రెడీ చెప్పారు. అన్నట్టు, అనిల్ రావిపూడి చెప్పే సీన్స్ గురించి కూడా మెగాస్టార్ చెబుతూ‘సినిమాలో ఆయా సన్నివేశాల గురించి అనిల్ రావిపూడి నాకు చెబుతుంటే కడుపుబ్బా నవ్వుతున్నాను. ఈ సినిమా కచ్చితంగా అభిమానులకు నచ్చుతుందిఅని మెగాస్టార్ చిరంజీవి తెలిపారు. ఇక సాహు గారపాటి,సుస్మిత (చిరంజీవి కుమార్తె) సంయుక్తంగా ఈ సినిమాని నిర్మిస్తారని చిరు తెలిపారు.



# ఆరోగ్యకరమైన బిడ్డగా..



తల్లి కాబోతున్నానని తెలిసినప్పట్నుంచీ.. బిడ్డ గురించి అమ్మకి ఎన్నెన్ని కలలో! ఎప్పుడెప్పుడు బిడ్డని చూస్తానా.. తనివితీరా ఎత్తుకుండామా అనిప్రతి తల్లీ ఆరాటపడుతుంది. బిడ్డ క్షేమం కోసం తీసుకునే జాగ్రత్తలకైతే కాదనే ఉండదు. మరి ఆరోగ్యకరమైన బిడ్డగా ఎదగాలంటే అంతే జాగ్రత్తగా చూసుకోవాలి. పాపాయి రాకకోసం అంతలా ఎదురుచూస్తామా.. చిన్న ముఖం, చిట్టి చిట్టి చేతులు, పాదాలతో అరచేతుల్లో పట్టే చిన్నారిని చూస్తే కాస్త సందేహం! ముట్టుకుంటే ఎక్కడ కందిపోతారో.. మరీ గట్టిగా ఎక్కడ పట్టేసుకుంటామో అన్న భయం మరి.కానీ అధ్యయనాలేం చెబుతున్నాయో తెలుసా.. పసివాళ్లని కనీసం 2 గంటలైనా ఎత్తుకోవాలని. అప్పుడే భయం లేకుండా పెరుగుతారు.కాకపోతే మెడ కండరాలు ఇంకా గట్టిపడవు కాబట్టి, ఎత్తుకునేటప్పుడు మెడ కింద చేయి ఉంచి జాగ్రత్తగా ఎత్తుకోవాలి. ఈ విషయంలో నిపుణుల సలహా తీసుకుంటే సరిపోతుంది.

**శుభ్రత ముఖ్యం...** పసివాళ్లకి రోగనిరోధకత చాలా తక్కువ. దీంతో ఇన్ఫెక్షన్లు సోకే అవకాశాలు ఎక్కువ. కాబట్టి, పాపాయికి సంబంధించి ఏ పనులు చేస్తున్నా నీళ్లతోకానీ, శానిటైజర్ తోకానీ చేతులు శుభ్రం చేసుకోవడం తప్పనిసరి. చిన్నారి రాక ఎవరికైనా ఆనందమే. అభినందనలతో స్నేహితులు, బంధువులు రావడమూ సహజమే. బయటి నుంచి వచ్చేవారు కాళ్లూచేతులూ కడుక్కునేలా చూడండి. తొమ్మిది నెలల ఎదురుచూపులు... పాపాయితో ఆడుకోవాలని చాలామందికి ఉంటుంది అలాగని వాళ్లని పట్టి ఊపడం, నవ్వించాలనే ప్రయత్నంలో ఎగరేయడం లాంటివి వద్దు.... ప్రమాదం. నిద్ర లేపాలంటే పాదాలను మృదువుగా రుద్దండి... చాలు.

అసలే... చలికాలం: పసివాళ్లకి వెచ్చదనం చాలా అవసరం. అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ప్రకారం మనతో ప్రస్తుత పిల్లలకు మందమైన దుస్తులు వేయాలి. అందంగా కనిపించాలని బిగుతుగా ఉన్నవీ, చర్మానికి రాసుకుపోయేవీ వేయొద్దు. మృదువుగా, గాలి తగిలే లాంటివే ఏంచాలి. అసలే చలికాలం.... అలాగని మరీ మందమైన దుస్తులు వేసినా అతి వేడితో ఇబ్బంది పడతారు. గది వెచ్చగా, తక్కువ వెలుతురుతో ఉండేలా చూసుకుంటే హాయిగా నిద్రపోతారు. హ్యూమిడిపయర్ పెడితే చర్మం పొడిబారకుండా ఉంటుంది. జలుబు సమస్య ఉండదు. తల్లిపాలు పిల్లలను అనే అనారోగ్యాల నుంచి కాపాడతాయి. కాబట్టి, తల్లీ ఆరోగ్యంగా, వారి రోగనిరోధకత పెంచేవి తింటే ఈ విషయంలో పథ్యం అంటూ కూర్చోక వైద్యుల సలహా మేలు.

ఇవి చూసుకోవాలిచర్మసంరక్షణ కోసమనీ... తాజాగా అనిపించాలనీ క్రీములూ పెర్ఫ్యూమ్లూ వాడుతుంటాం. కానీ వాటిల్లోని పరిమళాలు చిన్నారికి వాటిని కలిగిస్తాయి. అలర్జీలకు కారణం. కాబట్టి పిల్లలు చిన్నగా ఉన్నప్పుడు వారివే కాదు మీరు ఉత్పత్తులూ పరిమళాలు, రసాయనాలు ఆయుండాలి. ఆస్తమామా వసాలు మార్చలేక ఇప్పుడు డైపర్లు వాడుతునవారే ఎక్కువ అయితే వాటిని ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలి. ఈ కాలం అవీ త్వరగా పీల్చలేవు. అసలే లేత శరీరం.. ఇన్‌ఫెక్షన్లు వస్తాయి., ర్యాష్‌క్రీమ్ దగ్గరుంచుకోవాలి. పాపాయి ఆరోగ్యమే మన అంతిమ లక్ష్యం. అది నెరవేరాలంటే వ్యాక్సిన్లనూ సకాలంలో వేయించాలి. □

# పిల్లల్ని ఉన్నత స్థానాల్లో నిలబెట్టారు..

ఆ తల్లులంతా నిరక్షరాస్యులే... కానీ తమ పిల్లలు అలా కాకూడదనుకున్నారు. ఆరోగ్యాన్ని పణంగా పెట్టి కష్టపడ్డారు. ఇప్పటికీ ఆ శ్రమను కొనసాగిస్తున్నారు. అనుకున్నట్లుగానే పిల్లల్ని ఉన్నత స్థానాల్లో నిలబెట్టారు. వీళ్ల నిస్వార్థమైన కష్టానికి ఆ ఊరు ఓ పెద్ద బహుమతిని ఇచ్చింది. అసలది ఏ ఊరు? ఆ తల్లుల చేసిన త్యాగం ఏంటి? అందుకు ఊరు ఇచ్చిన కానుక ఏంటో తెలియాలంటే....



తమిళనాడులోని తిరునెల్వేలి, తెన్కాశీ జిల్లాల్లో... వ్యవసాయమే జీవనాధారం. తర్వాత బీడీలు చుట్టే వృత్తినే అనేకమంది ఉంటారు. ముఖ్యంగా మహిళలకు ఇదే జీవనోపాధి. ఒడిశా, మధ్యప్రదేశ్, బిహార్, చత్తీస్ గఢ్ లాంటి రాష్ట్రాల నుంచి ఆకుల్ని తీసుకొచ్చి... బీడీలు చుస్తుంటారు. కంపెనీలకు ఇస్తుంటారు. దీనివల్ల దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారే ఎక్కువ అయినా సరే... పిల్లల భవిష్యత్తు కోసం కష్టాన్ని పంటిబిగువున దాచుకున్నారు. అయితే, దీన్ని వృత్తిగా ఎంపిక చేసుకోవడం వెనక ఒకప్పటి కరవే కారణమట. 1950 నుంచి 1955 వరకు ఈ జిల్లాల్లో కరవు విలయ తాండవం చేసిందట. దాంతో కుటుంబ పోషణ భారమైంది. తినడానికి



తిండి లేదు. అనారోగ్యాలు ఎక్కువయ్యాయి. ఈ పరిస్థితుల నుంచి బయటపడాలని మహిళలు నడుం బిగించారు. చుట్టుపక్కల ప్రాంతాలనూ సరైన ఉపాధి దొరక్క బీడీలు చుట్టే పని చేయడం మొదలు పెట్టారు. అది మొదలు 70 ఏళ్లుగా దాన్నే కొనసాగిస్తున్నారు.

**బహుమతి ఏమిటంటే...**

ఇంటి ఖర్చులు, పెద్దల వైద్యం, పిల్లల్ని చదివించడం వంటి కారణాలతో ఈ వృత్తి మీద ఆధారపడిన మహిళలు చాలామందే. 'నాకు 25ఏళ్ల ఉన్నప్పటి నుంచే బీడీ చుట్టే పనిచేస్తున్నాను. కుటుంబ పోషణ గురించి దీన్ని ఎంచుకోవచ్చు. దీనిద్వారా నా పిల్లల్ని చదివించుకోగలిగారు అని గుర్తుచేసు కుంటారు వృద్ధురాలు చెల్లాయి. ఆ రెండు జిల్లాల్లో ఎవరిని కదిపినా ఇలాంటి కథనాలే వెలుగు చూస్తాయి. అయితే పదేళ్ల క్రితం వరకు ఈ వృత్తి మీద ఆధారపడిన వారి సంఖ్య 7 లక్షలకు పైమాటే కానీ ఇప్పుడు అది 3.5 లక్షలకు తగ్గిపోయింది. ఉన్నత స్థానాల్లో స్థిరపడిన పిల్లలు... తల్లుల్ని దీన్నుంచి బయటకు తీసుకురావడం ఓ కారణమైతే... బాధ్యతలు తీరి, సాంత్వన కోసం దారి మళ్లడం మరో కారణం. ఇన్నాళ్ల కష్టానికి ఓ గుర్తింపు ఉండాలి అనుకున్నారు ఆలంగులం గ్రామస్థులు. అక్కడ పునర్నిర్మిస్తున్న ఆలయ గోడలపై బీడీలు చుడుతున్న మహిళల శిలల్ని నిర్మించారు. అంతేకాదు. ఆకుల్ని ఆరబెట్టడం, చుట్టడం... వంటి పనుల్ని ఆలయ గోడలపై తీర్చిదిద్దారు. 'పిల్లల భవిష్యత్తు గురించి ఈ మహిళలు పడిన కష్టం రాబోయే తరాలకు తెలియాలి. నా తల్లి కూడా బీడీలు చుట్టే నన్ను ఈ స్థాయిలో నిలబెట్టారు. మా తల్లుల శ్రమ చిరస్థాయిగా, చిరస్మరణీయంగా నిలిచిపోవాలంటే ఇలా చేశామ'ని చెబుతున్నారు. ఆలయ నిర్వాహకుడు కుమార్. నగరంతంజావూరు, మహాబలిపురం, కారైక్కుడి తదితర జిల్లాల నుంచి శిల్పులను తీసుకొచ్చారట. చేత చేసిన మేలుని మరచిపోకుండా... ఆ తల్లులకు చెరగని బహుమానం ఇచ్చిన గ్రామస్థుల ఆలోచనను మెచ్చుకోవాల్సిందే! □

# మూంగ్‌దాల్ చిల్లా



కావలసిన పదార్థాలు :
పెసరపప్పు: ఒక కప్పు, అల్లం: రెండంగుళాల ముక్క, పచ్చిమిర్చి: ఐదు, ఉప్పు: తగినంత, కొత్తిమీర: కొద్దిగా, నూనె: కొద్దిగా.

పెసరపప్పును బాగా కడిగి నాలుగు గంటలపాటు నానబెట్టుకోవాలి. తరిగిన అల్లం, పచ్చిమిర్చి, నానిన పెసరపప్పు మిక్సీ జార్‌లో వేసి కొద్దికొద్దిగా నీళ్లపోస్తూ మెత్తగా రుబ్బుకోవాలి. మిశ్రమాన్ని ఒక గిన్నెలోకి తీసుకుని తగినంత ఉప్పు, కొత్తిమీర తురుము వేసి కలుపుకోవాలి. స్టవ్‌మీద పెనంపెట్టి, బాగా వేడయ్యాక పప్పు మిశ్రమాన్ని దోశలా వేసుకుని చుట్టూ నూనె వేస్తూ కాల్చుకుంటే మూంగ్‌దాల్ చిల్లా రెడీ. □

# స్వీట్లతో దీపాలు





దీపంలో ఉన్న కళ, కాంతి ఇంకెందులోనైనా ఉంటుందా? ఇంటాబయటా దివ్వెల వరుసలతో వెలుగులు చిందించే కార్తిక దీపాలను వర్ణించడానికి మాటలు సరిపోతాయా? దీపాలంటే ఇష్టం కొద్దీ స్వీట్లను కూడా అలా తయారుచేస్తున్నారు. ముచ్చటేస్తున్నాయి కదూ! మనమూ చేద్దామా మరి!








# ప్రశాంతత కోసం ..



ప్రశాంతంగా జీవించాలి. ఎవరి గురించీ నెగెటివ్‌గా ఆలోచించకూడదు. వినకూడదు అనుకుంటూ లేస్తాం. కానీ కాసేపటికి అదంతా మర్చిపోతాం. ఎప్పటిలానే పక్కింటివాళ్లో ఆఫీసులోనో ఎవరో ఒకరిమీద ఏవో కంప్లయింట్స్, గాసిప్స్ చెబుతూనే ఉంటారు. అవన్నీ వినగానే మళ్లీ మనసులో ఏదో తెలియని ఆందోళన మొదలవుతుంది. లేదా మనకు నచ్చనిదేదో జరుగుతుంది. అంతే... దిగులు మొదలు. వీటన్నింటి ఫలితం... ఆరోగ్యంమీద పడుతుంది. అలాంటప్పుడే మైండ్ ఫుల్నెస్ సాధన చేయమంటున్నారు మానసిక నిపుణులు. కానీ అది ఓ పట్టాన సాధ్యం కాదే. అందుకే ఇలా చేసి చూడండి. ఇంట్లో మీకిష్టమైన ప్రదేశంలో కూర్చోండి. కళ్ళు మూసుకుని మీలోని రాగద్వేషాలన్నీ చూసిపింజల్లా మనసులోంచి బయటకు వెళ్లిపోతున్నట్లు ఊహించుకోండి. ఇలా ఐదు నుంచి పది నిమిషాలు చేస్తే చాలు. జీవితంలో ఎదురయ్యే దుస్సంఘటనల్ని ఎటూ ఆపలేం. కాబట్టి వాటిని పట్టించుకోకపోవడం అలవాటవుతుంది. వ్యతిరేక భావనలు మనసులోకి రాగానే గుండెల నిండుగా ఊపిరి తీసుకోండి ఎంత దీర్ఘ శ్వాస తీసుకోగలిగితే అంతగా తీసుకుని, మెల్లగా వదలండి. ఇలా ఐదుసార్లు చేసి చూడండి. తేడా తెలుస్తుంది. అప్పటికీ స్థిరంగా అనిపించకపోతే... మీకిష్టమైన షాపింగ్‌మాల్కి నచ్చిన పార్కుకో వెళ్లి కాసేపు సరదాగా తిరిగి రండి. కచ్చితంగా మూడ్ మారి, ప్రశాంతత నెలకొంటుంది. □

## చెలి చిట్కా

* చింత గింజలను తేనెతో గంధము తీసి పచ్చకూర్పరమును చేర్చి కంటిలో వేసుకొనిన కన్నులు నిర్మలముగా వుండును.
* ఎలుక కాటుకు పత్తిఆకును పరగడుపున కోసి నూరి ఇవ్వవలయును.

ఉప్పుతో కాచిన కాళ్ళతీతలు పోవును మజ్జిగలో సుద్ధ (సున్నము) కలిపి రాసిన కాలినపుండ్లు మానును. □

# శివకేశవులను ద్వేషిస్తే నరకమే..

శివ, కేశవులు రూపంలో వేరైనా, నిజానికి అభిన్న స్వరూపులు. వారి మధ్య భేదాన్ని ఎంచకూడదన్నది ఈ శ్లోకభావం,

**మద్భక్తో శివ విద్వేషీ మద్వేషీ శంకర ప్రియః**
**తావుభౌ వరకం యాతి యావచ్చంద్ర దివాకరః**

నా భక్తుడు శివుణ్ణి ద్వేషించినా.. శివభక్తుడు నన్ను ద్వేషించినా.. వారికి నరక ప్రవేశం తప్పదు. సూర్య చంద్రాదులు ఉన్నంతవరకు వారక్కడే ఉంటారన్నది విష్ణుమూర్తి వచనం. పార్వతీదేవి విష్ణువుకు సోదరి. నారాయణుడే శివ పార్వతుల వివాహం జరిపించాడు. మధురై నగరంలో మీనాక్షి సుందరేశ్వరుల కల్యాణాన్ని ఆ దేవదేవుడే నిర్వహించినట్లు ఆలయ శిల్పాలు ఉన్నాయి. శివపూజ దురంధరుడైన నారాయణుడు ప్రదోష సమయంలో కైలాసానికి వెళ్లి శివ తాండవం చూసి ఆనందిస్తాడట. ఇక మహాశివుడి గురించి చెప్పాలంటే. అతడు పరమోత్కృష్ట వైష్ణవోత్తముడు. ఆ ఇద్దరూ ఒకరినొకరు ధ్యానిస్తుంటారని పురాణకథనాలున్నాయి. ప్రముఖ శైవ క్షేత్రాలైన అరుణాచలం, కాంచీ పురం, చిదంబరం, తిరుచెందూరు తదితర దేవాలయాల్లో విష్ణుమూర్తి విగ్రహాలను కూడా దర్శించవచ్చు. ఇక కాంచీపురం, కుంభకోణం, తిరుచ్చిరాపల్లి, రామేశ్వరం లాంటి పుణ్యస్థలాలు శివకేశవ క్షేత్రాలుగా అలరారుతున్నాయి. □



ఆధ్యాత్మికం

# కాఫీతో చర్మం మృదువుగా..

**చర్మం ముడతలు పడకుండా యాంటీ ఏజింగ్ క్రీంలను ఉపయోగించడం సహజం. ఏజింగ్ ఏజెంట్‌గా పని చేస్తే మంచి కాఫీ చేస్తుంది. దీనికోసం రెండు కప్పుల కాఫీ గింజలకు ఒక కప్పు నీటిని, కొన్ని చుక్కలు టీట్రీ నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని బ్లెండర్‌తో బాగా కలిపి బ్రష్‌తో ముఖానికి రాసుకోవాలి. కాసేపటి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి.**

ఈ మిశ్రమ చర్మాన్ని బిగుతుగా మార్చడంతో పాటు చర్మం

కొంచెం కాఫీ తాగితే ఎంత హాయిగా ఉంటుందో..! కాఫీ ప్రియులు తరచుగా చెప్పే మాట ఇది. మూడ్ని ఉల్లాసంగా మార్చే కాఫీ సౌందర్య పోషణలోనూ ఉపకరిస్తుందంటున్నారు. నిపుణులు. కాఫీ పొడి/ గింజల వల్ల ఎన్నో సౌందర్యపరమైన ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు.

కాఫీపొడి చర్మానికి మంచి స్క్రాబ్‌గా పని చేస్తుంది. ఇది చర్మంపై ఉన్న మృతకణాలను సులభంగా తొలగిస్తుంది. ఫలితంగా నిగనిగలాడే మేని మెరుపు సొంతమవుతుంది. స్నానం చేసే సమయంలో కాఫీపొడిని నేరుగా చర్మంపై రుద్దుకుంటే సరిపోతుంది. స్క్రాబింగ్ కోసం కాఫీ గింజలను సైతం వాడచ్చు. మీద పేరుకున్న మృతకణాలను కూడా తొలగిస్తుంది.



**కళ్ల విషయం లో..** నిద్ర తక్కువ కావడం, ఒత్తిడికి లోనవడం వల్ల కళ్ల కింద నల్లటి వలయాలు వస్తూ ఉం టాయి. సహజమైన ఉత్పత్తులతో పాటుగా మార్కెట్లో దొరికే వాటిని కూడా వాడుతూ ఉంటాం అంటే ఒకసారి కాఫీపొడిని కూడా ప్రయత్నించి చూడచ్చు. కాఫీలో ఔషధ గుణాలు ఒత్తిడిని తగ్గించడంతో పాటు, నిద్ర లేకపోవడం వల్ల అలసటకు గురైన కళ్లను తిరిగి సాధారణ స్థితికి తెస్తుంది. అలాగే కళ్ల కింద వచ్చే నల్లటి వలయాలను తగ్గించుకోవడానికి మనం ఉప యోగించే క్రీంలో మెత్తగా ఉంటే క్యాసా రాసుకోవాలి. అయితే ఎప్పుడూ కాఫీ పొడిని నేరుగా మాత్రం కళ్ల కింద రాసుకోకూడదు.

**కురుల ఆరోగ్యాన్ని పెంచేలా..**

జుట్టును సంరక్షించుకోవడానికి మనం అనేక రకాల ఉత్పత్తులను ఉపయోగిస్తాం. మరి కాఫీ వల్ల జుట్టుకి కలిగే ప్రయోజనమేంటి అనుకుంటున్నారా? ఇది మంచి కండిషనర్గా పనిచేసి జుట్టును మృదువుగా అయ్యేలా చేస్తుంది. □

# దాల్చినతో లాభాలెన్నో!

దాల్చిన చెక్కలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు, వాపును నివారించే గుణాలు. బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది. ఆకలిని తగ్గించే సహజమైన లక్షణం దీనికి ఉంది. అంతేకాదు, జీవక్రియను వేగవంతం చేస్తుంది. దీన్ని ఎలా ఉపయోగించవచ్చంటే... దాల్చిన



చెక్కను పొడిచేసి ఉదయాన్నే టీ, కాఫీలూ, స్మూథీల్లో పైన చల్లుకోవచ్చు. ఓట్మీల్, యోగర్ట్లోనూ పైన వేసుకొని తీసుకోవచ్చు. బిస్కెట్లు, కేకులు, మఫిన్స్ వంటి బేకరీ ఉత్పత్తుల్లో కలపొచ్చు. జాజికాయ, అల్లం, లవంగలతో కలిపి పొడిచేసి వంటకాల్లో వాడొచ్చు. ఆపిల్, అరటి, బెర్రీస్ పైన చల్లుకుని తినొచ్చు. సలాడ్లలోనూ వేసుకుని తీసుకోవచ్చు. □

# హైలో ఓపెన్ సెమీ ఫైనల్లో ఓడిన ఉన్నతి



**న్యూఢిల్లీ:** హైలో ఓపెన్-2025, సెమీఫైనల్లో ఉన్నతి హుడా అద్భుత ప్రచారం ఓటమితో ముగిసింది. ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో భారతదేశానికి చెందిన 17 ఏళ్ల ఉన్నతి హుడా హైలో ఓపెన్‌లో ఇండోనేషియాకు చెందిన పుత్రి కుసుమా వార్దానీ చేతిలో 7-21, 13-21 తేడాతో ఓడిపోయింది. వరుస గేమ్‌లలో ఓటమి పాలైనప్పటికీ, ఈ యువ భారత క్రీడాకారిణి ఉన్నత ర్యాంక్‌లో ఉన్న ప్రత్యర్థులపై అద్భుతమైన పరిణతి మరియు నైపుణ్యాన్ని ప్రదర్శించింది. అంతకు ముందు 47 నిమిషాల క్వార్టర్ ఫైనల్ పోరులో చైనీస్ తైపీకి చెందిన నాల్గవ సీడ్ హ్సు యాంగ్ టి లిన్‌ను 22-20, 21-13 తేడాతో ఓడించడం ద్వారా ఉన్నతి తన యువ కెరీర్‌లో అత్యుత్తమ విజయాలలో ఒకటిగా నిలిచింది. ప్రపంచ 34వ ర్యాంక్‌లో ఉన్నతి, పదునైన నెట్ ప్లే, స్మార్ట్ ప్లేస్‌మెంట్ మరియు ఒత్తిడిలో బిడబ్ల్యుఎఫ్ ర్యాంకింగ్స్‌లో తన కంటే పది స్థానాలు పైన ఉన్న టి లిన్‌ను అధిగమించింది. ఈ విజయం ఈ సంవత్సరం ప్రారంభంలో మలేషియా మాస్టర్స్‌లో టి లిన్ చేతిలో జరిగిన ఓటమికి ప్రతీకారం తీర్చుకున్నట్లయింది. ఆమె మొదటిసారి సూపర్ 500 సెమీఫైనల్‌కు చేరుకుంది. ఇక పురుషుల సింగిల్స్ డ్రా లో తీవ్రంగా పోరాడిన క్వార్టర్ ఫైనల్ ఓటములతో లక్ష్య సేన్, ఆయుష్ శెట్టి మరియు కిరణ్ జార్జ్ అందరూ నిష్క్రమించారు.



### సూపర్ వెల్టర్‌వెయిట్ బౌట్‌లో..

# నిశాంత్ అద్భుత ఆరంభం

**న్యూఢిల్లీ:** జువాన్ కార్లోస్ కాంపోస్ మెడినాపై ఆధిపత్య విజయంతో భారత్ బాక్సింగ్ స్టార్ నిశాంత్ దేవ్ తన ప్రయాణాన్ని ప్రారంభించాడు. ఫ్లోరిడాలోని ఓర్లాండోలో జరిగిన 10 రౌండ్ల సూపర్ వెల్టర్‌వెయిట్ బౌట్‌లో 23 ఏళ్ల భారత బాక్సర్ ఏకగ్రీవ నిర్ణయం ద్వారా మెక్సికోకు చెందిన జువాన్ కార్లోస్ కాంపోస్ మెడినాను ఓడించాడు. తద్వారా ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో తన అద్భుతమైన ఆరంభాన్ని అందించాడు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్న అతను, వారి సూపర్ వెల్టర్‌వెయిట్ పోటీలో 10 రౌండ్లలోనూ ఆధిపత్యం చెలాయించిన తర్వాత తన ప్రొఫెషనల్ రికార్డును 4-0 (2 కెఒలు)కి మెరుగుపరచుకున్నాడు. ఈ పోరాటం అనంతరం వీరిద్దరూ 60-54తో స్కోర్ చేశారు. దేవ్ పదునైన ఫుట్‌వర్క్, స్ఫుటమైన జాబ్‌లు మరియు వ్యూహాత్మక ఖచ్చితత్వాన్ని ప్రదర్శించాడు, మెక్సికన్ ప్రత్యర్థిని రక్షణాత్మకంగా ఉంచాడు. మెడినా సామర్థ్యంతో ఉన్నప్పటికీ, నిశాంత్ అతనిని విస్తృత తేడాతో ఓడించాడు, 200 కంటే ఎక్కువ పంచ్‌లతో సత్తా చూపించాడు. ఎటువంటి నాక్‌డౌన్‌లు లేకుండా ప్రారంభం నుండి ముగింపు వరకు ఇదే టెంపోను కొనసాగించాడు. న్యూయార్క్ మరియు ఫిలడెల్ఫియాలో విజయవంతమైన విజయాల తర్వాత, 2025 ప్రారంభంలో ప్రొఫెషనల్‌గా మారిన తర్వాత ఈ పోరాటం అతని నాలుగో విజయాన్ని కొనసాగించింది.

### ఇండోనేసియా వ్యక్తిగత ఈవెంట్లలో

# నవీన్, నిత్య, మనీషా, నితేష్‌లకు టైటిళ్లు

**న్యూఢిల్లీ:** ఇండోనేషియా పారా బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్-2025లో వివిధ వ్యక్తిగత విభాగాల్లో భారత్‌కు చెందిన నలుగురు ప్లేయర్లు టైటిళ్లను కైవసం చేసకున్నారు. వీరిలో నవీన్ శివకుమార్, నిత్య శ్రీ శివన్, మనీషా రామదాస్, నితేష్‌లు వ్యక్తిగత స్వర్ణాలు సాధించారు. ఇక 2 సార్లు పారాలింపిక్ ఛాంపియన్‌ను ఓడించి భారత్ షట్లర్ నవీన్ శివకుమార్



స్వర్ణ పతకాన్ని సాధించాడు. ఆదివారం జరిగిన ఇండోనేషియా పారా బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్‌లో పారా షట్లర్ నవీన్ శివకుమార్ రెండుసార్లు పారాలింపిక్ ఛాంపియన్ లూకాస్ మజూర్‌ను ఓడించి టైటిల్‌ను గెలుచుకున్నాడు. అతను తన ఐదవ మ్యాచ్‌లో ఫ్రెంచ్‌పై తొలిసారి విజయం సాధించి 17-21, 23-21, 21-12 తేడాతో మూడు గేమ్‌ల పోరాట విజయంతో ఎమ్ఎస్ ఎస్ఎల్4 టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. ఇక నిత్య శ్రీ శివన్ (ఎస్‌హెచ్6), మనీషా రామదాస్ (ఎస్‌యు5), నితేష్ కుమార్ (ఎస్ఎల్3) కూడా వ్యక్తిగత టైటిళ్లను గెలుచుకోవడంతో భారత్ ఇతర విభాగాలలో తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఫైనల్లో నిత్య 21-14, 21-13 తేడాతో పెరువాన్ గియులియానా పోవెడ్ పై విజయం సాధించింది.

అలాగే పారాలింపిక్ ఛాంపియన్ నితేష్ కుమార్ ఫైనల్లో డేనియల్ బెథెల్ పై వాకోవర్ అందుకున్నాడు. మరోవైపు మనీషా రామదాస్ ఫైనల్‌లో తన తోటిదేశస్థురాలైన తులసిమతి మురుగేషన్‌ను ఓడించి (12-21, 22-20, 21-14) ఈ సంవత్సరంలో తన నాలుగో టైటిల్‌ను గెలుచుకుంది.



# రాబోయే ఐపిఎల్‌లో కొత్త కెప్టెన్స్

### భారీ మార్పుల్లో ఫ్రాంచైజీలు

**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2026 సీజన్ సమీపిస్తున్న కొద్దీ, అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్, చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్ల కెప్టెన్సీ మార్పులపై సంబంధిత ఫ్రాంచైజీల యాజమాన్యాలకు సందేహాలు ఉన్న క్రమంలో ఆసక్తి సంతరించుకుంది. కోల్‌కతా నైట్ రైడర్స్‌లో అజింక్య రహానే కెప్టెన్సీ భవిష్యత్తు అనిశ్చితంగా కనిపిస్తోంది. ప్రస్తుతం జట్టు యాజమాన్యం వెంకటేష్ అయ్యర్ వంటి యువ కెప్టెన్సీ ఎంపికలను అన్వేషిస్తున్నట్లు సమాచారం.

మెగా వేలం వస్తున్నందున, కెప్టెన్సీలో మార్పు వచ్చే అవకాశం ఉంది. ఢిల్లీ క్యాపిటల్ ఇటీవల ఐపీఎల్‌లో చాలా బలంగా కనిపించినా అక్షర్ పటేల్‌పై నాయకత్వంలో జట్టు అ ప్రకారం ఆడలేదు. అదేవిధంగా, రిషబ్ పంత్ జట్టును విడిచిపెట్టిన తర్వాత అక్షర్ ను కెప్టెన్‌గా నియమించారు. అయితే అతని నాయకత్వ లక్షణాలపై నమ్మకాలు సన్నగిల్లడంతో వచ్చే ఐపీఎల్‌కు కెప్టెన్సీలో మార్పు ఉంటుందని అంచనా. రిషబ్ పంత్ ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఆటగాడు. కానీ అతని ప్రదర్శన లక్నో సూపర్ జెయింట్స్ అవసరాలకు తగ్గట్టుగా లేదు. దీని కారణంగా యాజమాన్యం మరొక నాయకత్వ ఎంపిక కోసం వెతకవచ్చు. ఇక ఐపీఎల్ 2026కి ముందు రాజస్థాన్ రాయల్స్‌లో సంజు సామ్సన్ భవిష్యత్తుపై చర్చనీయాంశంగా మారింది. జట్టు మేనేజ్‌మెంట్‌తో విభేదాల తర్వాత అతన్ని విడుదల చేయాలని లేదా ట్రేడ్ చేయాలని కోరింది. దీని కారణంగా రాబోయే ఐపీఎల్ సిరీస్‌లో రాజస్థాన్ జట్టు కెప్టెన్సీలో మార్పు ఉంటుందని భావిస్తున్నారు.

చెన్నై సూపర్ కింగ్స్‌కు రుతురాజ్ గైక్వాడ్ తరువాతి తరం నాయకుడిగా స్థిరపడ్డాడు. విధానం, వ్యూహాత్మక పరిణతి, స్థిరమైన ప్రదర్శన అతనికి ఎమ్ఎస్ ధోని పూర్తి మద్దతును సంపాదించిపెట్టాయి. ఏదైనా గాయం లేదా వాణిజ్య ఆశ్చర్యాలను మినహాయించి, రుతురాజ్ వచ్చే ఐపీఎల్ వరకు కెప్టెన్‌గా కొనసాగడం ఖాయం.

# గెలిచిన టీమిండియా

### మూడో టి20లో 5 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఓటమి

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో మూడో మ్యాచ్‌లో భారత జట్టు 9 బంతులు మిగిలి ఉండగానే 5 వికెట్లు తేడాతో అద్భుతమైన విజయం సాధించింది. ఆస్ట్రేలియా నిర్దేశించిన 187 పరుగుల భారీ లక్ష్యాన్ని టీమిండియా 9 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా హోబర్ట్‌లో ఆదివారం జరిగిన మూడో మ్యాచ్‌లో టాస్ ఓడిపోయి ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు



187 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ (3 వికెట్లు), వరుణ్ చక్రవర్తి (2 వికెట్లు) అద్భుతంగా రాణించారు. అర్ష్‌దీప్ మొదటి ఓవర్‌లోనే ట్రావిస్ హెడ్ (6) వికెట్‌ను తీసి, ఆ తర్వాత జోష్ ఇంగ్లిస్ (1) ను అవుట్ చేశాడు. వరుణ్ చక్రవర్తి కెప్టెన్ మిచెల్ మార్ష్ (11), మిచ్ ఓవన్‌లను అవుట్ చేశాడు. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్లలో టిమ్ డేవిడ్ కేవలం 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీతో చెలరేగి 74 పరుగుల (13వ ఓవర్ చివరి బంతికి ఔట్) తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత మార్కస్ స్టోయినిస్ కూడా మెరుపు హాఫ్ సెంచరీతో 64 పరుగులు చేసి ఆస్ట్రేలియాకు 186 పరుగుల స్కోరు అందించాడు. 187 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత టాప్ ఆర్డర్ తడబడినప్పటికీ, మిడిల్ ఆర్డర్ పోరాటం వలన విజయం సాధ్యమైంది. భారత్ 33 పరుగుల వద్ద అభిషేక్ శర్మ (25) వికెట్‌ను, ఆ తర్వాత శుభ్‌మన్ గిల్ (15) వికెట్‌ను కోల్పోయింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (24), తిలక్ వర్మ (29) కూడా క్రీజులో ఎక్కువసేపు నిలబడలేకపోయారు. కీలక సమయంలో క్రీజులోకి వచ్చిన ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ 23 బంతులు ఎదుర్కొని, 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 49 పరుగులు (నాటౌట్) చేసి మ్యాచ్‌ను విజయతీరాలకు చేర్చాడు. ఈ ఫలితంతో 5 మ్యాచ్‌ల సిరీస్‌లో టీమిండియా నిలబడింది.

# ఎఐ ప్రతిభ ఉన్నవారికే మైక్రోసాఫ్ట్‌లో ప్రాధాన్యం!



**న్యూయార్కు, నవంబరు 2:** వేలాది ఉద్యోగాల్లో గత ఏడాది కోతలు వేసిన టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్, ఇప్పుడు మళ్లీ నియామకాలను చేపడుతోంది. అయితే ఈసారి నియామక ప్రక్రియలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) నైపుణ్యాలు ఉన్నవారికే పెద్దపీట వేయనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. ఇన్వెస్టర్ బ్రాడ్ గెర్స్నర్‌తో జరిగిన పాడ్‌కాస్ట్‌లో మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల ఈ విషయాలు వెల్లడించారు. భవిష్యత్తులో తమ ఉద్యోగుల సంఖ్యను పెంచుతామని అన్నారు. అయితే, ఈ నియామకాలు స్మార్టర్, మోర్ లివరేజ్డ్ పద్ధతిలో ఉంటాయని, ఎఐ సాంకేతికతే దీనికి చోదకశక్తిగా నిలుస్తుందని తెలిపారు. 2025 జూన్ చివరి నాటికి మైక్రోసాఫ్ట్‌లో సుమారు 2.28 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. గతంలో దాదాపు 15 వేల మందికి పైగా ఉద్యోగులను తొలగించినప్పటికీ, ఉద్యోగుల సంఖ్య దాదాపు స్థిరంగా ఉంది. దీనికి భిన్నంగా, ఎఐ బూమ్ రాకముందు 2022లో కంపెనీ తన ఉద్యోగుల సంఖ్యను 22 శాతం పెంచుకుంది. మైక్రోసాఫ్ట్ తన దృష్టిని ఎఐ మౌలిక సదుపాయాలు, భాగస్వామ్యాలు, మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్, గిట్‌హబ్ కోపైలట్ వంటి టూల్స్‌పై పెట్టుబడులు పెట్టడం వల్లే నియామకాల వేగం తగ్గింది. ఇకపై భారీగా నియామకాలు చేపట్టే దశ ముగిసిందని, టార్గెటెడ్ స్కేలింగ్ దశ ప్రారంభమైందని నాదెళ్ల వివరించారు. ఎఐ సహాయంతో చిన్న బృందాలు కూడా అద్భుతమైన ఫలితాలు సాధించగలవని ఆయన అభిప్రాయపడ్డారు. ఉద్యోగులు చేసే ప్రతీ పనిలో ఎఐ వినియోగం తప్పనిసరి అని, ఇది ఒక అన్‌లెర్నింగ్, లెర్నింగ్ ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు. డిమాండ్‌కు తగినట్లు నియామకాలు చేపట్టలేని పరిస్థితుల్లో, తమ కంపెనీ ఫైబర్ నెట్‌వర్క్ కార్యకలాపాలను నిర్వహించడానికి ఎగ్జిక్యూటివ్ ఎఐ ఏజెంట్లను ఎలా ఉపయోగించారో ఆయన ఉదాహరణగా చెప్పారు. ఇదిలా ఉండగా, ఈ ఏడాది కూడా మైక్రోసాఫ్ట్ తన ఉద్యోగులలో 4 శాతం, అంటే సుమారు 9వేల మందిని తొలగించిందని పలు నివేదికలు వచ్చాయి. ఈ కోతలు ముఖ్యంగా మైక్రోసాఫ్ట్ గేమింగ్ (ఎక్స్‌బాక్స్) విభాగంపై తీవ్ర ప్రభావం చూపాయి. వ్యూహాత్మక వృద్ధి రంగాలపై దృష్టి సారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎక్స్‌బాక్స్ హెడ్ ఫిల్ స్పెన్సర్ తెలిపారు.

# రూ.5.73 లక్షల కోట్లకు చేరిన ఆర్థికలోటు!

**న్యూఢిల్లీ, నవంబరు 2:** కేంద్ర ఆర్థికలోటు మొదటి ఆరునెలల కాలంలో 5.73 లక్షల కోట్లకు పెరిగింది. బడ్జెట్ అంచనాల్లో 36.5శాతంగా ఉన్నట్లు కాగ్ నివేదిక విడుదలచేసింది. గత ఏడాది ఇదే కాలంలో ఆర్థికలోటు బడ్జెట్ అంచనాల్లో 29శాతంగా ఉంది. ప్రభుత్వం మొత్తం వ్యయం, మొత్తం రాబడులు మినహాయించగా వచ్చే మొత్తాన్ని లోటుగా పరిగణిస్తారు. కాగ్ గణాంకాలప్రకారం కేంద్రం మొత్తం రాబడులు సెప్టెంబరు నాటికి 17,30,216 కోట్లుగా ఉన్నాయి. 2026 ఆర్థికసంవత్సరం బడ్జెట్ అంచనాల్లో 49.5శాతంగా ఉన్నాయి. ఈమొత్తంలోనే పన్నురాబడులు రూ.12,29,370 కోట్లుకూడా ఉన్నాయి. పన్నేతర రాబడులు రూ.4,66,076కోట్లుగా ఉన్నాయి. ఇక నాన్ డెట్ మూలధన రాబడులు 34,770 కోట్లరూపాయలు వసూలు అయ్యాయి.




ఇక వ్యయాలపరంగాచూస్తే వడ్డీరూపంలోను, సబ్సిడీలపరంగా ఎక్కువ మొత్తం వ్యయం అయింది. మొత్తం ఏప్రిల్ సెప్టెంబరు మద్యకాలంలో వ్యయం 23,03,339 కోట్లుగా ఉంది. అంటే బడ్జెట్ అంచనాల్లో 45.5శాతం అని తెలుస్తోంది. ఈమొత్తంలోనే రెవెన్యూ ఖాతాకింద 17,22,593 కోట్లు వ్యయంచేయగా 5,80,746 కోట్లు మూలధన ఖాతా కింద వ్యయం పద్దులోనమోదయింది. రెవెన్యూ ఖాతాకింద వడ్డీచెల్లింపులే రూ.5,78,182 కోట్లవరకూ ఉన్నాయి. ఇక మేజర్ సబ్సిడీల రూపంలో రూ.2,02,367 కోట్లు ఉన్నట్లు కాగ్ వివరించింది. ఇక రాష్ట్రాలకు రాబడుల బదిలీల పరంగాచస్తే కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల్లో వాటా కింద రూ.6,31,751కోట్లు బదలీచేసింది. గత ఏడాది ఇదే కాలంలో 86,948 కోట్లు బదిలీచేసినట్లు కాగ్ నివేదికల్లో వెల్లడి అయింది.

### ఒక్క యేడాదిలో రూ.1480 కోట్ల

# తేనె ఎగుమతులు!

**న్యూఢిల్లీ,నవంబరు 2:** తేనె ఎగుమతుల్లో భారత్ సరికొత్త రికార్డు సాధించింది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద తేనె ఎగుమతి దేశంగా అవతరించి తన సత్తా చాటింది. 2020లో 9వ స్థానంలో ఉన్న భారత్ అనూహ్యమైన వృద్ధిని సాధించి ఈ ఘనతను అందుకుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశం నుంచి 1.07 లక్షల మెట్రిక్ టన్నుల సహజసిద్ధమైన తేనె ఎగుమతి కాగా, దీని విలువ 177.55 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 1,480కోట్లు) అని కేంద్రం ఆదివారం వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'తీపి విప్లవం' ఈ విజయంలో కీలక పాత్రపోషించింది. దేశంలో తేనెటీగల పెంపకాన్ని శాస్త్రీయంగా ప్రోత్సహించడం, నాణ్యమైన తేనె ఉత్పత్తిని పెంచడమే లక్ష్యంగా నేషనల్ బీకీపింగ్ అండ్ హనీ మిషన్‌ను ప్రభుత్వం అమలు చేస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమంలో భాగంగా 2020-21 నుంచి 2022-23 వరకు రూ. 500 కోట్ల బడ్జెట్‌తో ఈ పథకాన్ని ప్రారంభించారు. దీనికి లభించిన ఆదరణతో, మిగిలిన రూ. 370 కోట్ల బడ్జెట్‌తోమరోమూడేళ్లపాటు (2025-26 వరకు) పొడిగించారు. తేనెటీగల పెంపకం కేవలం తేనె ఉత్పత్తికే పరిమితం కాదు. ఇది వ్యవసాయ ఆధారిత గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలుస్తోంది. పంట పొలాల్లో పరాగ సంపర్కానికి తేనెటీగలు ఎంతగానో దోహదపడతాయి. తద్వారా పంటల దిగుబడి పెరిగి రైతుల ఆదాయం రెట్టింపు అవుతుంది. తేనె మాత్రమే కాకుండా, మైనం, బీ పోలెన్, రాయల్‌జెల్లీ వంటి ఇతర విలువైన ఉత్పత్తులు కూడా గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు, భూమిలేని నిరుపేదలకు అదనపు ఆదాయ వనరుగా మారాయి. ఈ మిషన్‌ను మూడు ఉపమిషన్లుగా విభజించి అమలు చేస్తున్నారు. మొదటిది, శాస్త్రీయ పెంపకంద్వారా పంటల ఉత్పాదకతను పెంచడం. రెండోది, తేనె సేకరణ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం. మూడోది, వివిధ ప్రాంతాలకు అనువైన పరిశోధనలు, సాంకేతికతను అభివృద్ధిచేయడం. తేనె నాణ్యతను, అది ఎక్కడ తయారైందో తెలుసుకునేందుకు 'మధుక్రాంతి' అనే ఆన్‌లైన్‌పోర్టల్‌ను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. దేశంలోని విభిన్న వాతావరణ పరిస్థితులు తేనెటీగల పెంపకానికి విస్తృత అవకాశాలు కల్పిస్తుండటంతో, భవిష్యత్తులో భారత్ ఈ రంగంలో మరింత ఉన్నతస్థాయికి చేరగలదని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# పండగ సీజన్‌లో బుల్లెట్ బంపర్ సేల్స్




**ముంబయి, నవంబరు 2:** ప్రముఖ ద్విచక్రవాహన తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ అక్టోబర్ నెలలోఅమ్మకాల్లోసత్తా చాటింది. పండగ సీజన్ డిమాండ్‌తో విక్రయాల్లో 13 శాతం వృద్ధిని సాధించింది. ఈ యేడాది అక్టోబర్‌లో 1,24,951 యూనిట్లను విక్రయించగా, గతేడాది ఇదే సమయంలో ఈ సంఖ్య 1,10,574 యూనిట్లుగా ఉంది. కంపెనీ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, దేశీయ అమ్మకాలు 15 శాతం పెరిగి 1,01,886 యూనిట్ల నుంచి 1,16,844 యూనిట్లకు చేరాయి. అయితే, ఎగుమతులు మాత్రం నిరాశపరిచాయి. గతేడాది 8,688 యూనిట్లుగా ఉన్న ఎగుమతులు, ఈసారి 7 శాతం తగ్గి 8,107 యూనిట్లకు పరిమితమయ్యాయి. పండగ సీజన్ ఉత్సాహం దేశవ్యాప్తంగా అమ్మకాలకు ఊతమిచ్చిందని ఐషర్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్, రాయల్ ఎన్‌ఫీల్డ్ సిఇఒ బి. గోవిందరాజన్ తెలిపారు. సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో 2.49 లక్షల మోటార్ సైకిళ్లను విక్రయించి రికార్డు సృష్టించాం. మా కంపెనీ చరిత్రలో పండగ సీజన్‌లో ఇదే అత్యుత్తమ ప్రదర్శన. మా బ్రాండ్‌పై రైడర్లకు ఉన్న అచంచలమైన అభిమానానికి ఇది నిదర్శనంఅని ఆయన వివరించారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాల వృద్ధి, దేశంలోని టూవీలర్ పరిశ్రమ మొత్తం పుంజుకుంటున్న తరుణంలో జరగడం గమనార్హం. జీఎస్టీ సంస్కరణలు, పండగ డిమాండ్‌తో టివిఎస్ మోటార్, సుజుకి మోటార్‌సైకిల్ వంటి ఇతర ప్రముఖ కంపెనీలు కూడా అక్టోబర్‌లో 8 నుంచి 11 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన సెంటిమెంట్, కొత్త మోడళ్ల విడుదల వంటి అంశాలు దీపావళికి ముందు టూవీలర్ అమ్మకాలకు మరింత ఊపునిచ్చాయని విశ్లేషకులు భావిస్తున్నారు. క్లాసిక్ 350, బుల్లెట్, హంటర్ 350, హిమాలయన్ వంటి మోడళ్లతో మిడ్‌సైజ్ మోటార్‌సైకిల్ సెగ్మెంట్‌లో రాయల్ ఎన్‌ఫీల్డ్ తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటోంది.

# అమెజాన్ లేఆఫ్స్ షురూ!

### కార్పొరేట్ సెక్టార్‌లో 14వేల మందికి ఉద్వాసన

**వాషింగ్టన్, నవంబరు 2:** దిగ్గజ టెక్ కంపెనీల్లో ఒకటైన అమెజాన్ పెద్ద మొత్తంలో లేఆఫ్స్ ప్రకటించింది. కార్పొరేట్‌సెక్టార్‌లో 14వేల మందిని తొలగిస్తున్నట్లు తెలిపింది. ఉద్యోగులకు టెక్స్ట్‌మెసేజెస్‌పంపించి తొలగింపులు చేపట్టింది. ఇప్పుడు అమెజాన్ హోమ్ స్టేట్ అయిన వాషింగ్టన్‌లో 2,303 కార్పొరేట్ ఉద్యోగాలు తొలగించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు వాషింగ్టన్ ఎంప్లాయ్‌మెంట్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ చేసిన ఫైలింగ్‌లో పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా చేపట్టిన తొలగింపుల్లో భాగంగానే వాషింగ్టన్‌లో కూడా లేఆఫ్స్ చేపట్టినట్లు వెల్లడించింది. వాషింగ్టన్ రాష్ట్రంలో చేపట్టిన తొలగింపుల ప్రభావం ఎక్కువగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లపై పడింది. తొలగిస్తున్న 2,303 కార్పొరేట్ ఉద్యోగాల్లో 600పైగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు ఉన్నారు. అమెజాన్ వాషింగ్టన్‌లో తొలగిస్తున్న మొత్తంలో పావువంతు కంటేఎక్కువ. ఇదికేవలం వాషింగ్టన్ రాష్ట్రంలో మాత్రమే అమెరికాలో, ప్రపంచవ్యాప్తంగా ఇంకెన్ని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల ఉద్యోగాలకు అమెజాన్ కోత పెడుతుందో వేచి చూడాలి. ఈ ఏడాది ప్రారంభంలో మైక్రోసాఫ్ట్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగాల్లో కోతలు పెట్టింది. ఇప్పుడు అమెజాన్ కూడా అదే ఫాలో అవుతున్నట్లు అనిపిస్తోంది. ఇక ఈ ఏడాది జూలైలో అమెజాన్ తన స్వంత ఎఐ టూల్ కిరోను ప్రారంభించింది. దీన్ని తన సిబ్బంది ఎఐ కోడ్ అసిస్టెంట్‌గా ఉపయోగించడానికి సిద్ధమవుతోంది. ఇంతకుముందు కోర్ సాఫ్ట్‌వేర్ కోడ్ కోసం ఇంజినీర్లు అవసరం అయ్యేవారు. కానీ ఇప్పుడు ఆ పని కూడా ఎఐయే చేస్తుండటం గమనార్హం.




వాషింగ్టన్‌లోని సియాటిల్, బెల్లేవ్ నగరాల్లోని కార్యాలయాల్లో ఎక్కువగా కోతలు ఉండనున్నట్లు ఫైలింగ్‌లో అమెజాన్ పేర్కొంది. కేవలం సాఫ్ట్ ఇంజినీర్లే కాకుండా రిక్రూటింగ్, హెచ్ఆర్, మార్కెటింగ్, అడ్వర్‌టైజింగ్, లీగల్ వంటి విభాగాల్లోనూ తొలగింపులు చేస్తోంది. 500 కంటే ఎక్కువ మేనేజర్లను కూడా తొలగిస్తోంది. మరోవైపు, 14 వేల మందిని ఉద్యోగాల్లోంచి తొలగిస్తుండటంపై అమెజాన్ చీఫ్ హెచ్ఆర్ బెత్ గాలెట్టి ఇటీవల స్పందించారు. సంస్థకు, కస్టమర్లకు.. ప్రస్తుత, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఎఐ వినియోగాన్ని పెంచడంలో భాగంగానేఇలా ఉద్యోగ కోతలు చేపట్టినట్లు తెలిపారు.

# రద్దయిన రెండువేల రూపాయల నోట్లు ఇంకా చెలామణిలోనే!

**ముంబయి, నవంబరు 2:** దేశంలో రద్దుచేసిన రూ.5,817 కోట్ల విలువైన రూ.2,000 కరెన్సీ నోట్లు ఇప్పటికీ చెలామణిలో ఉన్నాయి. 2023 మే 19న ఆర్బీఐ చెలామణి నుండి రూ.2,000 డినామినేషన్ నోట్లను ఉపసంహారించుకుంటున్నట్లు ప్రకటించింది. కానీ, ఇంకా 2,000 రూపాయల నోట్లు చట్టబద్ధంగా చెలామణిలో కొనసాగుతున్నాయి. 2023మే 19న కరెన్సీ నోటు ఉపసంహరణ ప్రకటించే నాటికి రూ.3.56 లక్షల కోట్ల విలువైన రూ.2 వేల నోట్లు చెలామణిలో ఉన్నాయి. 2025 అక్టోబర్ 31 వ్యాపారం ముగిసే సమయానికి రూ.5,817 కోట్లకు తగ్గిందని ఆర్బీఐ తెలిపింది. ఉపసంహరణ కారణంగా చెలామణిలో ఉన్న రూ.2,000 నోట్లలో 98.37 శాతం తిరిగి వచ్చాయి అని ఆర్బీఐ వెల్లడించింది. 2,000 రూపాయల నోట్లను మార్చుకునే సౌకర్యం మే 19, 2023 నుండి 19 ఆర్బీఐ కార్యాలయాలలో అందుబాటులో ఉంది. 2023 అక్టోబర్ 9 నుండి ఆర్బీఐ కార్యాలయాలు వ్యక్తులు/సంస్థల నుండి వారి బ్యాంకు ఖాతాలలో డిపాజిట్ చేయడానికి రూ.2,000 నోట్లను కూడా అంగీకరిస్తున్నాయి. ఇంకా ప్రజలు దేశంలోని ఏ పోస్టాఫీసు నుండి అయినా ఇండియా పోస్ట్ ద్వారా రూ.2,000 నోట్లను వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడానికి ఆర్బీఐ జారీ కార్యాలయాలలో దేనికైనా పంపవచ్చు. ఈ కార్యాలయాలు అహ్మదాబాద్ , బెంగళూరు , బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్, చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ , పాట్నా, తిరువనంతపురంల్లో ఉన్నాయి. రూ. 2,000 నోట్ల ఉపసంహరణ స్థితిని ఆర్బీఐ కాలానుగుణంగా సమీక్షిస్తోంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.